ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

: fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-3-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 44 పేజీలు: 8+16 వెల: 6.50



సునీతా విలియమ్స్ 19న భూమి పైకి రాక!

నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం.. 50 మంది సజీవదహనం

5


# మహిళలకు ప్రతి నెలా రూ.2,500!



## కొత్త బడ్జెట్‌లో కొత్త పథకం!

## రూ.3 లక్షల కోట్లు దాటనున్న పద్దు

## గతం కంటే రూ.20 వేల కోట్లు అధికం

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ ఈసారి భారీ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. ఈ నెల 19న అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 3.20 లక్షల కోట్లతో బడ్జెట్ అంచనాలు రూపొందించినట్లు తెలుస్తోంది. ఈసారి తెలంగాణ బడ్జెట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఓవైపు పెరుగుతున్న ఖర్చులకు తగినట్లుగా ఆదాయం పెంపు, మరోవైపు సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా కేటాయింపులు ఉంటాయని ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమమే ప్రధాన అంశాలుగా అంచనాలు సిద్ధం అవుతున్నాయి. గతేడాది 2024-25లో రూ.2.91 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా, ఈసారి మరో రూ.30 వేల కోట్లు పెంచుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే అమలవుతున్న కొన్ని పథకాలకు నిధులు పెంచాల్సి ఉంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వం పీఆర్సీని ప్రకటించనుంది. దీంతో పాటు కొత్త ఉద్యోగుల >>2

# దోచినోళ్లు జాతిపితలా?

## అటువంటి అర్హత కెసిఆర్‌కెక్కడిది?

## దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు రావాలి..

## పదేళ్లలో రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసిన బిఆర్ఎస్

## అసెంబ్లీ ముగిసేలోగా పూర్తి చిట్టా విప్పుతా

## స్టేషన్ ఘన్‌పూర్ ప్రజాపాలన బహిరంగసభలో సిఎం రేవంత్



ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న సిఎం రేవంత్. సభకు హాజరైన ప్రజలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్ నియోకజవర్గంలో ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా ఆయన రూ.800కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ ప్రాంతం గొప్ప చైతన్యంతో కూడినదని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లావాసులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధికి రూ.6,500 కోట్ల నిధులను కేటాయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఔటర్ రింగ్ రోడ్, అండర్ >>2



# త్రిభాషా సిద్ధాంతం బ్రిటిష్ కాలానిదే

## ప్రధాని మోడీ కొత్తగా ప్రవేశపెట్టలేదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** త్రిభాషా సిద్ధాంతం బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైందని, ప్రధాని నరేంద్రమోడీ కొత్తగా ప్రవేశపెట్టలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు త్రిభాషా సిద్ధాంతం సి. రాజగోపాలాచారి ఆలోచనలతోనే వచ్చిందని అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలలుగా డిఎంకె పార్టీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వితండవాదం చేస్తున్నారని అన్నారు. దక్షిణ భారతదేశానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందని, దాన్ని ఎదుర్కొంటామనే విధంగా కేంద్ర ప్రభుత్వంపై అనేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దక్షిణ భారతదేశంలోని ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామంటూ ప్రకటించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్య. ఇది రాజకీయ దురుద్దేశంతో కూడిన చర్య అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో పాటు, పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించిన డీలిమిటేషన్ అంశాలపై డిఎంకె, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి దివాళాకోరుతనంతో కూడిందన్నారు. వచ్చే ఆరు నెలల్లో తమిళనాడులో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డిఎంకె ఓడిపోనుంది. డిఎంకె పాలన, స్టాలిన్ కుటుంబ >>2



# ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై నేడు అసెంబ్లీలో చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 16:** సోమవారంనాడు అసెంబ్లీ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. మొదట ప్రశ్నోత్తరాలు ఉండనున్నాయి. >>2

# కెసిఆర్‌ను మళ్లీ సిఎం చేసే దాకా వదలం



## మీడియాతో మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ భాష వల్ల తెలంగాణ పరువుపోతున్నదని, తిట్ల పోటీ పెడితే రేవంత్ రెడ్డికే మొదటి బహుమతి వస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషిలా సభలో మాట్లాడారని మండిపడ్డారని చెప్పారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఆదివారంతెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో రేవంత్ వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు. సీఎం రేవంత్‌కు అసలు సంస్కారం ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను మార్చురీకి పంపాలన్నారని, కేసీఆర్ చావును కోరుకుని అనుచిత వ్యాఖ్యలు చేసి.. మళ్లీ మాట మార్చి బీఆర్ఎస్ పార్టీని అన్నట్టుగా చెప్పారన్నారు. వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పెద్ద మనసుతో క్షమిస్తారన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని పదేండ్లు నంబర్ వన్‌గా నిలిపారన్నారు. దేశానికి >>2




# వచ్చే నెల 30న సిఎస్ పదవీ విరమణ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ శాంతికుమారి త్వరలో పదవీ విరమణ చేయనున్నారు. ఏప్రిల్ నెల 30వ తేదీన రిటైర్‌మెంట్ చేయాల్సి ఉంది.ద ఈంతో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎంపికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే తన కసరత్తు ప్రారంభించినట్టు తెలియవచ్చింది. దీనిపై ఇప్పటికే ఒకరిద్దరి మంత్రులతో పలు దఫాలు సమాలోచనలు జరిపారు. వచ్చే మూడున్నరేళ్లు కీలకంగా భావిస్తున్న సీఎం తనతో పోటీ పడి పనిచేసేవారినే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి సీనియర్ ఐఏఎస్‌లు రామకృష్ణారావు, అరవింద్ కుమార్, శశాంక్ గోయల్, జయేష్ రంజన్, వికాస్‌రాజ్ తదితరుల పేర్లను పరిశీలిస్తున్నట్లు వెల్లడవుతోంది.

# పాల డెయిరీలపై నిఘా

## నాణ్యతపై రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** పాల ఉత్పత్తులను భర్తీ చేయడానికి ఉపయోగించే పాలేతర ప్రత్యామ్నాయాలు నాణ్యతపై ఆందోళనల నేపథ్యంలోవాటి వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున, ఆహార నియంత్రణ సంస్థలు అటువంటి ఉత్పత్తులపై నిఘాను ముమ్మరం చేస్తున్నాయి. ప్రధానంగా పండుగల సమయంలో పాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున, ఆహార కల్తీ మరియు తప్పుడు లేబులింగ్‌ను నివారించడానికి పర్యవేక్షణను పెంచాలని అన్ని రాష్ట్రాలలోని నియంత్రణ అధికారులకు కేంద్రం తాజాగా ఆదేశాలు ఇవ్వడంతో అప్రమత్తమయ్యారు. ఈ నెల అంతా డెయిరీల్లో సోయా పాలు, బాదం పాలు, అనలాగ్ పనీర్, సోయా, బాదం మరియు కొబ్బరితో తయారు చేసిన వేగన్ పెరుగు ప్రత్యామ్నాయాలు, వేగన్ చీజ్ మరియు కొబ్బరి పాలపై నిఘా పెంచాలని అన్ని రాష్ట్రాలలోని నియంత్రణ అధికారులను ఆదేశించారు. పండుగల సమయంలో ఆహార కల్తీ మరియు తప్పుడు లేబులింగ్‌ను నిరోధించడమే దీని లక్ష్యమని స్పష్టం చేసింది. "పండుగ సీజన్‌లో పెరిగిన పాల ఉత్పత్తుల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని, కొనసాగుతున్న నిఘా ఈ నెలలో డైరీ అనలాగ్‌పై దృష్టి సారిస్తుంది" అని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తన ఆదేశాలలో పేర్కొంది. ఇటీవలి కాలంలో పాల ఉత్పత్తులకు సంబంధించి ముఖ్యంగా అనలాగ్ పనీర్ ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదాల గురించి చాలా విమర్శలకు గురైంది.

# బోగస్ విత్తన కంపెనీలపై కఠిన చర్యలు

## సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** తెలంగాణలో బోగస్ విత్తనోత్పత్తి కంపెనీలున్నాయని, వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణగాలో నకిలీ విత్తనాలు రాజ్యమేలుతోందన్నారు. ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నట్టేట ముంచాయని వివరించారు తాజాగా ఆయా ప్రాంతాల్లో పర్యటించిన నేపథ్యంలో ఈ నకిలీ కంపెనీలు బయటపడ్డాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల అమాయకత్వం ఆసరాగా చేసుకొని సీడ్ కంపెనీలు, ఏజెంట్లు మోసం చేస్తున్నారని చెప్పారు. సింజెంట, హైటెక్, బియర్ అనే మూడు మల్టీ నేషనల్ కంపెనీలు చేస్తున్న మోసాలు అన్ని ఇన్ని కావన్నారు. విత్తనోత్పతితో కోసం మల్టి నేషనల్ కంపెనీలు ఆర్గనైజర్స్‌కు ఏ ధర ఇస్తున్నాయో రైతులకు తెలియదని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చే ధర కూడా కంపెనీలకు తెలియదన్నారు. ఆర్గనైజర్స్ రైతులకు కావాల్సిన ఇతర పురుగు మందులు ఇచ్చి రైతులకు నుంచి రూ.5 వడ్డీ వసూల్ చేస్తున్నారని, ఇలాంటి దందా ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా ఉందని వెల్లడించారు. మండిపడ్డారు. ఈ మూడు మండలాల్లో సింజెంట, హైటెక్ కంపెనీల వల్ల 2,700 ఎకరాల్లో నకిలి విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని అంచనా వేశామన్నారు.

# మహిళలకు ప్రతి నెలా రూ.2,500!

>> రిక్రూట్‌మెంట్ వల్ల శాలరీ బడ్జెట్ పెరగనుంది. దీనికి ఒకట్రెండు పెండింగ్ డీఏలు తోడైతే ఆ మేరకు అదనపు నిధులు కావాలి. పైగా గత ఏడాదితో పోలిస్తే అప్పుల కిస్తీలు, వడ్డీల మొత్తం కూడా పెరగనుంది. అలాగే ఈ సారి బడ్జెట్‌లో ఎస్సీలకు 18 శాతం నిధులు కేటాయింపులు చేస్తున్నట్లు సమాచారం. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం వచ్చే బడ్జెట్‌లో ఎస్సీలకు 18 శాతం నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగానే బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.54 వేల కోట్లు కేటాయించే అవకాశముందని ఆర్థిక శాఖ వర్గాలు చెప్తున్నాయి. అలాగే ఈ కొత్త బడ్జెట్‌లో వ్యవసాయానికి సుమారు రూ.40 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తంలో రైతు భరోసాకు సుమారు రూ.18 వేల కోట్లు, రైతు బీమాకు రూ.1,500 కోట్లు పోను మిగిలిన వాటిలో ఎక్కువ భాగం వేతనాలు చెల్లింపులకు కేటాయించనుంది. అలాగే సంక్షేమ, అభివృద్ధికి నిధులు భారీగా కేటాయిస్తోంది. ప్రధానంగా హైదరాబాదు కేంద్రంగా ఫ్యూచర్ సిటీ, మూసీ నది పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ అంశాలతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై ప్రభుత్వం, మహిళలకు సంబంధించిన పథకాలపై కొత్త బడ్జెట్‌లో ప్రధానంగా ఫోకస్ పెట్టింది. రైతు భరోసా, కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్వింటాల్ వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ తో పాటు సంక్షేమ పథకాలపై నిధుల కేటాయింపుపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. అలాగే ఆరు గ్యారంటీల్లో చేయూత పెన్షన్, మహాలక్షి ్మలో స్కీంలో భాగమైన మహిళలకు నెలకు రూ.2,500 పథకాలు అమలు చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తోంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ ప్రాజెక్టులకు కేంద్రం నుంచి వచ్చే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాల్సి ఉంది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని పనులు రాష్ట్ర ప్రభుత్వమే చేయాల్సి ఉంది. ఇందుకోసం 3 వేల కోట్ల మేర అంచనాలు రూపొందించినట్టు తెలుస్తోంది. ప్రాజెక్టుల నిర్వహణతో పాటు ప్రాధాన్యంగా భావిస్తున్న సాగునీటి ప్రాజెక్టులకూ ఈసారి భారీగా నిధులు కేటాయించనున్నట్టు సమాచారం. అందులో పాలమూరు-రంగారెడ్డితో పాటు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, డిండిప్రాజెక్టులకు అంచనాలు రెడీ చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలు, కాలేజీల్లోనూ మిడ్ డే మీల్స్ కల్పించేలా నిధులు ప్రతిపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆర్థిక శాఖ ఈసారి భారీ బడ్జెట్‌కు అంచనాలు సిద్ధం చేసింది.

# బిసి రిజర్వేషన్లపై నేడు అసెంబ్లీలో చర్చ

>> తర్వాత ఐదు బిల్లులను వరుసగా సభలో ప్రవేశపెట్టనున్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. విద్యా,ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్లపై బిల్లును, స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ పెంపునకు సంబంధించిన బిల్లును బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టనున్నారు.తర్వాత తెలంగాణ చారిటబుల్ హిందూ రిలిజియస్ ఇనిస్టిట్యూషన్ అండ్ ఎండోమెంట్స్ సవరణ బిల్లును దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రవేశపెట్టనున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మారుస్తూ సిఎం రేవంత్‌రెడ్డి సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారు.

# ఇష్టమైన కోర్సుచదువుకోవాలన్న ఖుష్బూకు కేంద్రమంత్రి భరోసా

**న్యూఢిల్లీ, మార్చి 16:** కేవలం ఒకే ఒక్కమార్కు తగ్గిందని తన తల్లితండ్రులు తనకు ఇష్టమైన సైన్స్‌కోర్సు కాకుండా ఆర్ట్స్‌కోర్సుల్లో చేర్పించారని కన్నీటి పర్యంతమైన ఒక విద్యార్థినికి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ భరోసా ఇచ్చారు. బీహార్‌కు చెందిన ఒక విద్యార్థిని ఖుష్బూకు మంత్రి తాను సైన్స్‌కోర్సులో చేర్పిస్తానని భరోసా ఇచ్చారు. పదోతరగతిపరీక్షల్లో 500కి 400 మార్కులు తెచ్చుకోవాలని తల్లితండ్రులు చెప్పారని, అయితే 399 మార్కులు వచ్చాయని,దీనితో తనను సైన్స్‌కోర్సులో చేరనీయకుండా ఆర్ట్స్‌కోర్సులో చేర్చారని ఆమె వాపోయింది. తన సోదరులకు సైన్స్‌చదివే అవకాశం ఇచ్చారని, తనను మాత్రం ఇష్టమైన కోర్సులో చేర్పించలేదని ఆమె చేసిన వ్యాఖ్యలు నెట్‌లో వైరల్ అయ్యాయి.

# అట్టహాసంగా శంకుస్థాపనలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన.. ప్రగతి బాట బహిరంగ సభలో రూ.630.27 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనుల శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేశారు.ఈసందర్భంగా ఘనపూర్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం 630.27కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా విద్యాశాఖకు సంబంధించి జాఫర్గడ్ మండలం, కోనాయచలం గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయానికి, అలాగే నియోజకవర్గ కేంద్రంలో రూ.5.5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, ఆరోగ్య శాఖకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో రూ.45.5 కోట్లతో 100పడక లఆస్పత్రి భవనానికి, ఆర్‌బీ శాఖకు సంబంధించి నియోజకవర్గ కేంద్రంలో రూ.26 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయాల సముదాయానికి, నీటి పారుదల శాఖకు సంబంధించి రూ.148.76 కోట్లతో జేసీఆర్డీ ఎల్ఐఎస్ ఫేస్- 2 కింద ఆర్ఎస్ ఘనపూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణ పనులకు, నియోజకవర్గంలోని ప్రజాపాలన గ్రామసభ మోడల్ గ్రామాల్లో రూ. 25.6 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, పీఆర్ శాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల కోసం రూ. 38.5 కోట్లు, విద్యుత్ శాఖకు సంబంధించి రూ.కోటితో నియోజకవర్గ పరిధిలో టీజీఎస్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయానికి, అలాగే రూ.2.26 కోట్లతో రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.2.29 కోట్లతో జాఫర్గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉపకేంద్రం, రూ.2.5 కోట్లతో చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.48 కోట్లతో రఘునాథపల్లి మండలం, ఫతేషాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.1.48 కోట్లతో ధర్మసాగర్ లో రాయగూడెం ఉపకేంద్రం ప్రారంభోత్సవం, గిరిజన సంక్షేమ శాఖ కు సంబంధించి రూ. 23.89 కోట్లతో బంజారా భవన్, బీటీ రోడ్ల నిర్మాణం, కుడా కింద రూ.1.76 కోట్లతో పెద్దపెండియాల్ గ్రామంలో రోడ్ల విస్తరణ పనులు, అదే విధంగా రూ.2.10 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బస్సులు, ఉద్యాన వన శాఖ కు సంబంధించి ఆయిల్ సీడ్ కలెక్షన్ సెంటర్ కోసం రూ.0.65 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి మంత్రులు,ఎం.పిలు, శాసన సభ్యులతో కలసి వర్చువల్ ద్వారా శంకుస్థాపనలు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 17-03-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.7.34
చిత్త మ.2.46
వర్జ్యం రా.9.05-10.54
దు.ము.12.49-1.37,
2) మ.3.14-4.01
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఆర్థిక లాభాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** పనులలో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనాలు శ్రేయస్కరం.

**కర్కాటకం :** కుటుంబంలో చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. రుణబాధలు తప్పవు.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా ఎదురుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కన్య :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. నూతన మిత్రుల పరిచయాలు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆకస్మిక ప్రయాణాలు.

**మకరం:** సోదరుల నుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. రుణవత్తిడులు తొలగుతాయి.

**మీనం :** కుటుంబసమస్యల నుండి బయటపడతారు. పాతమిత్రుల నుండి శుభవార్తలు.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దోచినోళ్లు జాతిపితలా?

>> గ్రౌండ్ డ్రైనేజీ వంటి మెగా ప్రాజెక్టుల ద్వారా వరంగల్‌ను హైదరాబాద్‌కు సమానంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపిన సీఎం, రాష్ట్రంపై భారీగా పెరిగిన అప్పులను ప్రస్తావించారు. రూ.8.29లక్షల కోట్ల బకాయిలను బీజేపీ, బీఆర్ఎస్ పాలన నుంచి వారసత్వంగా అందుకున్నామని, ఈ మొత్తంలో కేవలం రూ.1.53లక్షల కోట్లు మాత్రమే చెల్లించారని వివరించారు. సర్కారు అమలు చేస్తున్న సంక్షేమపథకాల గురించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 1.50కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందారని, 50లక్షల కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. రైతులకు రుణమాఫీ కింద రూ. 20,610 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఈ ప్రాంతం గొప్ప చైతన్యంతో కూడినదని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లావాసులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో ఇప్పటి వరకు చెప్పింది ఇంటర్వెల్ మాత్రమేనని, మిగతా సినిమా తర్వాత చూపిస్తా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మామునూరు ఎయిర్పోర్ట్ తీసుకొచ్చామన్నారు. సీఎం రేవంత్. వరంగల్ అభివృద్ధి కోసం రూ.6వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రకటించారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారని సీఎం విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పులు చేశారని, వారు చేసిన అప్పులలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష 53వేల కోట్లు చెల్లించిందని వివరించారు.

**దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు రండి..**

తెలంగాణలో కాంగ్రెస్ సాగునీటి ప్రాజెక్టులు కట్టలేదన్న హరీష్‌రావుకు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. కేసీఆర్ లక్షకోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని, అది కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ రోజా ఇంట్లో రొయ్యల పులుసుతిని, ఏపీ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్కు రూ.58లక్షల జీతం, పోలీసుల పహారా ఎందుకని సీఎం ప్రశ్నించారు. ఏనాడైన గత ప్రభుత్వం మహిళలను ఆదుకుందా.. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చిందా.. అసలు పట్టించుకుందా అని ప్రశ్నించారు. మా అప్పులు ఎలా పెరిగాయి.. మీకు లక్షకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కొందరు దోపిడీ దొంగలకు నా మీద కోపం ఉండవచ్చు.. కేసీఆర్ అన్నింటికి బకాయిలు పెట్టి వెళ్లాడన్నారు. మా ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు




ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన బహిరంగ సభావేదికపై అర్హులకు చెక్కులను అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, సీతక్క, ఎమ్మెల్యే కడియం తదితరులు

ఎయిర్ పోర్ట్ వచ్చిందని, వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు కూడా మా ప్రభుత్వం వచ్చాకే వచ్చిందన్నారు. అంతే కాదు మా ప్రభుత్వం వచ్చాకే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. రైతురుణమాఫీ చేసినందుకు నాపై కోపం ఉంటుందా..? లక్ష కోట్లు సంపాదించే నైపుణ్యం ఏంటో మా యువతకు నేర్పాలన్నారు.

**తాగుబోతోడు జాతిపిత అయితడా..!?**

తెలంగాణకు జాతిపిత తాగుబోతోడు అయితడా.. త్యాగాలు చేసినోళ్లు అయితరా అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జాతిపిత అంటే స్వాతంత్రం కోసం సర్వం త్యాగంచేసి, ఆశ్రమాల్లో ఉన్న వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన నిరాడంబరంగా ఉన్నారని, ఈయన ఉంటారా అని ప్రశ్నించారు. ఆ జాతిపిత ఎక్కడ.. ఈ జాతిపిత ఎక్కడ.. అని దుయ్యబట్టారు. కేసీఆర్ జాతిపిత అంటే పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్లుగా ఉంటుందన్నారు. సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ గార్లు జాతిపితలు అవుతారు.. కానీ.. తెలంగాణను దోచుకున్న వ్యక్తి జాతిపిత ఎలా అవుతాడని మండిపడ్డారు.జాతిపిత అంటే కొండా లక్షణ్ బాపూజీనో లేక ప్రొ. జయశంకర్ సారో జాతిపిత అవుతారు గానీ.. అబద్ధాలు చెప్పేటోడు.. టీవీలు, పేపర్లు పెట్టుకొని.. లక్షల కోట్లు దోచినోళ్లు జాతిపిత ఎలా అవుతారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**కెసిఆర్ ఎప్పుడొస్తే అప్పుడు చర్చకు సిద్ధం.**

తెలంగాణ అప్పులు, అభివృద్ధిపై, రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై పిల్లకాకులతో కాకుండా డైరెక్ట్‌గా కేసీఆర్‌తోనే మాట్లాడతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా మాజీమంత్రి హరీశ్ రావుపై తీవ్రం గావిరుచుకుపడ్డారు.కేటీఆర్, హరీశ్‌రావు పిల్ల కాకుల లాగ ఎగసిపడుతున్నారని, వారితో మాట్లాడాల్సిన పనిలేదన్నారు. కేసీఆర్ ఎప్పుడు వచ్చినా మాట్లాడేందుకు, ఏ విషయంపై అయినా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు."మీ అల్లడు, కొడుకు పిల్ల కాకులు... వాళ్లేదో అరుస్తుంటరు... కాంగ్రెస్ దెబ్బ ఏంటో మీకు తెలుసు.. 2023 డిసెంబర్‌లో చూశారు కదా.. అందుకే మీరు రండి కేసీఆర్. మీరెప్పుడొస్తే అప్పుడు చర్చకు నేను సిద్ధం.." అని కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.కాంగ్రెస్ రాష్ట్రానికి ఏం చేయలేదని హరీశ్‌రావు అంటున్నారని, శ్రీరాంసాగర్ మీతాత గట్టిండా, శ్రీశైలంలో నీటి నిల్వ మీ ముత్తతా చేసిండా" అని ఘాటుగా ప్రశ్నించారు. తెలంగాణలో శ్రీశైలం, నాగార్జునసాగర్, నెట్టెంపాడు, జూరాల ఇలా చెప్పుకుంటూ పోతే ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ కట్టినవేనని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద ఆదివారం కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్ దృశ్యం

# మళ్లీ సిఎం చేసే దాకా వదలం

>> ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు.ఫార్మా సిటీ భూముల విషయంలో తాము అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మరో 15 వేల ఎకరాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్మా సిటీ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించండి.అసెంబ్లీలో మాట్లాడిన తీరునుబట్టి కాంగ్రెస్ ముసుగువేసుకున్న బీజేపీ వ్యక్తి రేవంత్ అని నిన్న బయటపడిందని చెప్పారు. శనివారం నాటి రేవంత్ ప్రసంగం అంతా మోదీని ప్రసన్నం కోసమేనన్నారు. మోదీ మంచోడు.. కిషన్ రెడ్డి చెడ్డోడని రేవంత్ అంటారని, అటు రాహుల్ గాంధీ మాత్రం మోదీ చెడ్డ వ్యక్తి అని అంటారని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు రేవంత్ సర్కార్‌ను బండకేసి కొట్టారని, 15 నెలలకే రాష్ట్రానికి ఈ ప్రభుత్వం భారమైందని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమీ మీ పనితనానికి నిదర్శనమన్నారు.రుణమాఫీపై కూడా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ రెండు విడుతల్లో కలిపి రూ.28 వేల కోట్లు మాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది రూ.18 వేల కోట్లు మాత్రమేనన్నారు. సంపూర్ణ రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని, లేదంటే మీరు ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు. మధిరకు పోదామా.., కొడంగల్ పోదామా, సిద్దిపేట పోదామా.. ఏ ఊరుకు పోదామో చెప్పాలన్నారు. ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి ఏకపక్షంగా సస్పెండ్ చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేదాకా నేను, కేటీఆర్ పోటీ పడి పని చేస్తామని తేల్చిచెప్పారు. మా మధ్య ఎలాంటి కుమ్ములాటలు లేవు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ప్రతిపక్ష పదవి కోసం నేను కేటీఆర్ కొట్లాడుతున్నామట. మేం ఉద్యమకారులం. కేసీఆర్ ఆదేశాలతోని మంత్రి పదవికి రాజీనామా చేశాను. రెండు సార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం మేమిద్దరం. నీకు అలవాటు.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక్కొక్కరిని తొక్కుకుంటూ, సీనియర్ల మీద సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి.. రూ.50 కోట్లకు పదవి కొనుక్కున్నవ్. ఈ విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిందే అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం నీకు అలవాటు... మాకు అలవాటు లేదు అని దుయ్యబట్టారు. నిన్ను దించడానికి పోటీ పడుతాం. పదవుల కోసం పోటీ పడం. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసం, న్యాయం చేయడం కోసం, నీవు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతాం అన్నారు.నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 ఇప్పించేందుకు నీ వెంట పడుతం. రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నీ వెంట పడుతాం. రైతుబంధు వేసే దాకా పోటీ పడి నీ వెంట పడుతాం అని పేర్కొన్నారు. వి ఆల్ ఆర్ వన్.. బీఆర్ఎస్ నాయకులది, కార్యకర్తలది ఒకే మాట, ఒకే బాట.. మా మాట కేసీఆర్ మాట.. మా బాట కేసీఆర్ బాట. మా అందరి ఆశయం తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. స్టేట్ ఫ్యూచర్ గురించి ఆలోచించేవాడివి ఇలాంటి పనులు చేయవు. ఇలాంటి వెకిలి మాటలు మాట్లాడవు అని సిఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైజింగ్ విజన్‌కు 4 పునాది స్తంభాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి16:** ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ గురించి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రైజింగ్ విజన్‌కు నాలుగు పునాది స్తంభాలు... రైతులు,మహిళలు,యువత,చారిత్రాత్మకంగా అణగారిన బలహీన వర్గాలు అని అన్నారు. అలాగే సాహసోపేతమైన లక్ష్యాలను సాధించడానికి తాము ప్రతి సమూహాన్ని సానుకూల కార్యక్రమాలు, వరుస పథకాలతో మారుస్తున్నామని తెలియజేశారు. అంతేగాక కోటీ మహిళలు కోటీశ్వరులుగా చేయడం అనేది మహిళలలో గుప్తమైన వ్యవస్థాపక స్ఫూర్తిని ఉపయోగించడం ద్వారా వారిని మల్టీ-మిలియనీర్లుగా మార్చడానికి ఒక సాహసోపేతమైన కల అని చెప్పారు.

# బ్రిటిష్ కాలానిదే

>> అవినీతి, దోపిడీ, నియంతృత్వ ధోరణిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. దాని నుంచి తప్పించుకోవడానికి రాజకీయ నాటకాలు ఆడేందుకు సిద్ధమయ్యారన్నారు. తమిళనాడులో తీవ్రమైన అవినీతి, రాష్ట్ర ప్రభుత్వం విధించిన అధిక పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపు, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచిందన్నారు. మోడీని, కేంద్ర ప్రభుత్వాన్ని, హిందీ భాషను, పార్లమెంటు నియోజకవర్గాలను బూచీగా చూపించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో అనేక మంది డిఎంకే నాయకుల ప్రమేయం ఉందని, కోట్ల రూపాయల ప్రజాధన దోపిడీపై ప్రజల దృష్టి మరల్చేందుకు ఈ రాజకీయం చేస్తున్నారు. జాతీయ నూతన విద్యావిధానం ఇప్పుడే కొత్తగా ప్రవేశపెట్టలేదు. 1986లో కాంగ్రెస్ హయాంలోనే డిఎంకే మిత్ర ప్రభుత్వం దీనిని ప్రవేశపెట్టింది. అప్పుడు వ్యతిరేకించలేదని అన్నారు. హిందీయేతర రాష్ట్రాలకు మరింతగా స్థానిక భాషలను ప్రోత్సహించే విధానాన్ని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది. మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఏ రాష్ట్రంపైన హిందీ భాషను బలవంతంగా రుద్దలేదు.

ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు కాంగ్రెస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తాయన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ అంశంపై రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. డిఎంకె ఎమ్మెల్యే కుమారుడు ఉదయ్ కుమార్ రూపొందించిన రూపాయి డిజైన్ లోగోను డిఎంకె ప్రభుత్వం మార్చింది. కాంగ్రెస్, వారి మిత్రపక్షాలు ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయో దీనితో అర్థమవుతుంది. 15 సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు రూపాయి లోగో రూపొందించారు. ఇప్పుడు దాన్ని మార్చారు. రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ వైఖరి ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. తమిళనాడులో రిజర్వ్‌బ్యాంక్ రూపొందించిన కరెన్సీ చెల్లుబాటు అవుతుందా? కాదా? రాహుల్‌గాంధీ చెప్పాలి. ఎవరికి నచ్చిన భాషను వారు మాట్లాడుకోవచ్చు, చదువుకోవచ్చు. హిందీ భాషను ఎవరికైనా బలవంతంగా రుద్దలేదన్నారు. డిఎంకె పార్టీకి కష్టం వచ్చినప్పుడు, కాంగ్రెస్ ఓడిపోయినప్పుడే అనవసరమైన చర్చలను తెరపైకి తీసుకొస్తారన్నారు. రేవంత్ రెడ్డి, స్టాలిన్, రాహుల్‌గాంధీ మాట్లాడినా వాస్తవ విషయాలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. తమిళ భాష, సంస్కృతిని ప్రోత్సహించేందుకు తిరువల్లువర్ కల్చరల్ సెంటర్లను కేంద్ర ప్రభుత్వం అనేక దేశాల్లో ఏర్పాటు చేసిందని, న్యాయస్థాన తీర్పులు మాతృభాషలో ఉండాలని 2023లో కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించిన తర్వాత స్థానిక భాషలు కశ్మీరీ, డోగ్రీలను 75 ఏళ్ల తర్వాత అధికారికంగా గుర్తించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే నూతన విద్యావిధానం కీలకపాత్ర పోషించనుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలను దెబ్బతీస్తుందని, రాజ్యాంగబద్ధమైన రిజర్వ్‌బ్యాంక్‌ను దెబ్బతీస్తుందన్నారు. చివరకు దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి, దేశాన్ని రక్షిస్తున్న ఆర్మీని అవమానపరుస్తోందన్నారు. రాజకీయ స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధమైన సంస్థలను దెబ్బతీయాలనుకోవడం మంచిది కాదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసేందుకు యాక్షన్ ప్లాన్ లేకుండా, ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో లక్షా 52 వేల కోట్ల అప్పు చేసింది. అప్పుల్లో, అవినీతిలో అన్నింటిలో గత కేసీఆర్ ప్రభుత్వంతో పోటీ పడేలా వ్యవహరిస్తుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంపై గందరగోళం

# మళ్లీ సర్వే చేసి వివరాలు ఇవ్వాలన్న కేంద్రం

**హైదరాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మరో సమస్య రావడంతో ఇటు లబ్దిదారుల్లో అటు అధికారుల్లో ఆందోళన నెలకొంది.తాము రూపొందించిన యాప్తో సర్వే చేస్తేనే వివరాలు తీసుకుంటామని స్పష్టం చేసింది. మళ్లీ సర్వే చేసి వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. కేంద్ర నిబంధనల మేరకే సర్వే చేశామని.. ఆమోదించాలని మన ప్రభుత్వం కోరింది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి మరో కొత్త విషయం తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ఇళ్ల కోసం సుమారు 30 లక్షల దరఖాస్తులు రాగా వీటిపై సర్వే చేసిన రాష్ట్రప్రభుత్వం సర్వే చేసి 23 లక్షల మంది దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించింది ఆ జాబితాను చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది.అయితే తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సర్వేను తాము పరిగణనలోకి తీసుకోబోమని కేంద్రం మెలిక పెట్టింది. తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా మళ్లీ సర్వే చేసి వివరాలు ఇవ్వాలని, కేంద్రం స్పష్టం చేసింది.దీంతో రాష్ట్ర ప్రభుత్వం డైలమాలో పడింది.మళ్లీ అన్ని లక్షల దరఖాస్తులను సంబంధించి కేంద్ర యాప్తో సర్వే చేయటం ఇప్పటికిప్పుడు అయ్యే పనికాక పోవడంతో అధికారులు తలపట్టుకుంటున్నారు. ఏం చేయాలన్న దానిపై చర్చలు జరుపుతున్నారు.ఇదిలా ఉండగా ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు అందితే.లబ్దిదారులకు మొదటి విడతసొమ్ము అందజేసేందుకు సిద్దమైంది. ఈ సమయంలో కేంద్రం పెట్టిన మెలికతో పెట్టడంతో గందరగోళం నెలకొంది. వచ్చే నాలుగేళ్లలో దాదాపు 20 లక్షల ఇళ్లను నిర్మించాలని రేవంత్ ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. వీటికి సంబంధించి వీలైనన్ని నిధులను కేంద్రం నుంచి రాబట్టాలని ప్రయత్నాలు చేస్తోంది.పీఎం ఆవాస్ యోజన పథకం కింద 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరింది.అయితే.. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తున్నామనే దానిపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదు. అటు ఒక్క ఇల్లు కూడా అనర్హులకు అందకూడదని, కేంద్రం ఖరారు చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసింది. అనర్హులకు ఇళ్లు మంజూరు చేసినట్లు తేలితే.. నిధులు ఇవ్వబోమని కండీషన్లు పెట్టింది. షరతులకు అంగీకరించిన ప్రభుత్వం అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించింది. ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులపై సర్వే చేశారు. కాని.. అందులో బ్యాంకు ఖాతా, ద్విచక్ర వాహనాలు, పన్ను చెల్లింపు వంటి వివరాలేవీ లేవని, అవి లేకుండా జాబితా తీసుకోబోమని కేంద్రం స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఇవి పెద్దగా తేడా చూపే అంశాలు కాదని.. ఇళ్లను మంజూరు చేసేనాటికి ఆ వివరాలను కూడా అప్లోడ్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం మళ్లీ కోరినట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. కానీ ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు.ఆశలపై నీళ్లు..గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకు సంబంధించి యూనిట్ కాస్ట్ రూ.73 వేలు ఉంది.ఈ నిధులన్నా పొందవచ్చనుకుంటే కేంద్రం పెట్టిన మెలిక తెలంగాణ ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం. చేయాలని నిర్ణయించింది. కేంద్రం నుంచి సాయం అందని నేపథ్యంలో. మొత్తం నిధులను రాష్ట్రమే భరించాల్సి వస్తుందని ఇది మరింత భారంగా మారుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి ఎంపి అరుణ ఇంట్లో ఆగంతకుడు చొరబాటు

### కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

### ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన బిజెపి నేత




**హైదరాబాద్ (పంజాగుట్ట) మార్చి 16 ప్రభాతవార్త:** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంటిలో దొంగలు పడిన సంఘటన జూబ్లీహిల్స్లో కలకలం రేపింది. గుర్తు తెలియని ఆగంతకుడు ఇంటిలో చొరబడి దాదాపు గంటన్నర ఉండి ఏమీ తీసుకోకుండా వెళ్లిపోవడంతో పలు అనుమానాలు తావిస్తోంది. ఈ విషయమై ఎంపీ ఆదివారం ఘటనపై పోలీసులు విచారణ జరిపించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.ఘటనపై ఇప్పటికే డీకే అరుణ కుటుంబీకులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**అసలేం జరిగిందంటే...?:** 2రోజులుగా ఎంపీ డీకే అరుణమహబూబ్ నగర్లోనే ఉన్నారు.. శనివారం అర్ధ రాత్రి 3 గంటలకు కిచెన్ కిటికీ తీసి ఇంట్లోకి వచ్చారు ఇల్లంతా ఒక గంటన్నర పాటు ఇంట్లో కలియ తిరిగాడు . ఆదివారం ఉదయం 6గంటలకు విషయం తెలిసింది. ఆగంతకుడు కిచెన్లో కెమెరా కట్ చేశాడు, కిచెన్ గ్లాస్ తీసి ఇంట్లోకి వచ్చాడు. ముఖానికి మాస్క్, గ్లౌస్, బ్యాగ్ , మా ధరించాడు. ఫస్ట్ ఫ్లోర్ లోకి వెనుక భాగం నుంచి కిచెన్ కిటికీలోంచి లోనికి ఎంటర్ అయ్యాడు. నక్కి నక్కి తిరుగుతూ రెక్కీ చేసిన తీరు అనుమానాలకు తావిస్తోంది. కిచెన్లో కెమెరా కట్ చేశాడు ,డైనింగ్ హాల్ లో కెమెరా తిప్పేసాడు. డ్రాలు తెరిచాడు, అన్ని చిందర వందర పడేశాడు. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని అన్నిరూములు తిరిగాడు. తెల్లవారు జామున 4:30నిమిషాలకు ఇంట్లోంచి వెళ్లిపోయాడు. గంటన్నర పాటు నా ఇంట్లో ఏం రెక్కీ చేశాడో అర్థం కావటం లేదు. ఈ ఘటన ఊహించుకుంటేనే భయం వేస్తోందని ఎంపీ ఆదివారం వ్యాఖ్యానించారు. వాడు వచ్చి నప్పుడు ఇంట్లోవాళ్లు ఎవరైనా చూసి ఉంటే చంపేసేవాడేమో ఏం జరిగేదో ఊహించుకుంటేనే భయం వేస్తోంది. నా ఇంట్లోంచి చిన్నకర్చీఫ్ కూడా పోలేదు. నా ఇంట్లో దొంగతనానికే వచ్చి ఉంటే ఏదోటి తీసుకెళ్లాలి కదా. ముఖ్యమంత్రి ఉండే లేన్ లోనే నేను ఉంటాను,అయినా ఇలాదుండగులు చొరబడటంభయాందోళనకు గురి చేస్తోంది. ఈవిషయంపై ముఖ్యమంత్రిసీరియస్గా దృష్టి సారించాలి. నా ఇంట్లోకి దుండగుడు చొరబడిన విషయమై ఇప్పటికే పోలీసులకు కంప్లైంట్ ఫైల్ చేశానని, నాకు సెక్యూరిటీపై సీఎంస్పందించాలి, ఇంటెలిజెన్స్ ఐజీతో కూడా మాట్లాడానని, జరిగిన విషయం చెప్పి హైసెక్యూరిటీ భద్రత కల్పించాలని కోరానన్నారు.

## బెంగళూరులో భారీగా సింథటిక్ డ్రగ్స్ పట్టివేత

# నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళల అరెస్టు



బెంగళూరులో డ్రగ్స్తో పట్టుబడ్డ నైజీరియన్లు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** సిలికాన్ సిటీ బెంగళూరులో మరోసారి భారీగా మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. భారత్లో అక్రమంగా వుంటూ విదేశాల నుంచి డ్రగ్స్ తెప్పించి ఇక్కడి నగరాలలో స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు నైజీరియన్లను మంగళూరు విమానాశ్రయంలో ఆదివారం నాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 74 కోట్ల రూపాయల విలువచేసే ఎండిఎంఎ డ్రగ్స్ను జప్తు చేశారు. నైజీరియాకు చెందిన బాంబా ఫాంటా (31) 2020లో భారత్కు బిజినెస్ వీసాపై వచ్చి ఇక్కడే అ క్రమంగా వుంటూ డ్రగ్స్ దందాలు సాగిస్తోంది. ఈమెకు నైజీరియాకే చెందిన మరో మహిళ అబిగైల్ అడోరిస్ (30) తోడుగా వుంటోంది. ఈమె కూడా భారత్లో 2016లో విజిట్ వీసాపై వచ్చి గడువు ముగిసిన తరువాత అక్రమంగా వుంటోంది. వీరిద్దరు గతంలో రెండుసార్లు డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరులో పట్టు బడ్డారు. తాజాగా ఇద్దరు ఢిల్లీ నుంచి విమానాంలో 37 కిలోల ఎండిఎంఎ డ్రగ్స్ను ప్యాకెట్లలో నింపి మంగళూరు విమానాశ్రయానికి తెచ్చారు.

విమానశ్రయంలో వీరి ద్దరు దిగ గానే అనుమానం వచ్చిన పోలీసులకు తనిఖీ చేయగా సింథటిక్ డ్రగ్స్ ఎండిఎంఎ పౌడర్ రూపంలో పట్టుబడింది. దీని విలువ 74 కోట్ల రూపాయలుగా తే లిందని మంగళూరు పోలీసు కమిషనర్ అనుపం అగర్వాల్ మీడియాకు తెలిపారు. నిందితుల వద్ద 18 వేల రూపాయల నగదుతో పాటు నాలుగు సెల్ఫోన్లను, గడువు ముగిసిన పాస్పోర్టులను జప్తు చేశారు. బెంగళూరలో డ్రగ్స్ దందాలు సాగించే మరో నైజీరియన్ నేరగాడు పీటర్ను ఇటీవలే అరెస్టు చేయగా అతను ఇచ్చిన సమాచార ం ఆధారంగా ఇద్దరు మహిళలు పట్టుబడ్డారు.

గత ఏడాది వీరిద్దరు ఢిల్లీ బెంగళూరు నగరాల మధ్య 22 సార్లు, ఢిల్లీ ముంబాయి మధ్య 37 సార్లు విమాన ప్రయా ణాలు సాగించారని పోలీసు కమిషనర్ తెలిపారు. వీటిపై విచారణ చేస్తున్నామని, వీరితో లింకులున్న స్మగ్లర్ల వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.

## ఒయులో ఆంక్షలపై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు

### ఉపసంహరించుకోవాలని డిమాండ్

### వర్సిటీ ప్రతిష్టను నిలబెట్టడానికేనంటూ.. ఉత్తర్వులపై వివరణ ఇచ్చిన యూనివర్సిటీ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఉద్యమాలకు పుట్టినిల్లుగా ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ధర్నాలు, ఆందోళనలపై ఆంక్షలు విధించడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. వెంటనే ఆంక్షల ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా ఉన్నదని.. విశ్వవిద్యాలయంలో విద్యార్థి హక్కులు కోసం కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని సంఘాల నేతలు తెలిపారు. వందేమాతరం ఉద్యమం మొదలు.. తెలంగాణ ఉద్యమం వరకు పోరాటాలకు కేంద్రంగా యూనివర్సిటీ నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ మా ఏడవ గ్యారంటీ అని ప్రకటించి నేడు క్యాంపస్లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండకూడదు అని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ను జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆంక్షల సర్క్యులర్ అప్రజాస్వామ్యం, అనైతికమని.. తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ధర్నాలతోపాటు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని ఉపకులపతి, రిజిస్ట్రార్ విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. వంద సంవత్సరాలకిపైగా చరిత్ర కలిగిన, చారిత్రాత్మక విశ్వవిద్యాలయం ఎన్నో పోరాటాలు, త్యాగాలకు చిహ్నమని సంఘం నాయకులు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ.. ఎంతో మంది వీరులను సమాజానికి పరిచయం చేసిన నేల. అటువంటి నేలపై నియంతృత్వ వైఖరితో, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా విశ్వవిద్యాలయంలో ఎటువంటి నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించకూడదంటూ విశ్వవిద్యాలయ ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆదేశాలు జారీ చేయడం వారి నియంత పోకడకు నిదర్శనమని.. వెంటనే ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

**వర్సిటీ ప్రతిష్టను నిలబెట్టడం కోసమే:** ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను నిలబెట్టాల్సిన అవసరం ఉందని.. 107 ఏళ్ల చారిత్రక, విద్యా వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సి ఉందని.. ఓయూ క్యాంపస్లో ప్రశాంతమైన, విద్యావాతావణాన్ని కాపాడాలన్నదే అధికార యంత్రాంగం ప్రధాన ఉద్దేశమని.. వర్సిటీలో ధర్నాలు, ఆందోళనలకు సంబంధించిన ఆంక్షలపై జారీ చేసిన ఉత్తర్వులపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆదివారం వివరణ ఇచ్చారు. పరిపాలనా భవనం, అధికారుల ఛాంబర్లలోకి వెళ్లి పాలనకు ఇబ్బందులు సృష్టించే ధర్నాలు, ఆందోళనలు సరికాదన్నదే..ఈ నెల 13న విడుదల చేసిన సర్క్యులర్ ఉద్దేశమని పేర్కొన్నారు. ఇదేం కొత్తగా తీసుకున్న నిర్ణయమేమీ కాదని.. 2022లోనే ఓయూ పాలక వర్గం తీసుకున్న నిర్ణయం ఆధారంగా ఎప్పటికప్పుడు పాలనా యంత్రాంగం అవసరమైన నిర్ణయాలు తీసుకుంటూ వస్తోందన్నారు. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు సానుకూల దృక్పథంతో అర్థం చేసుకోవాలని.. ఉస్మానియా విశ్వవిద్యాలయ నిర్ణయాలను రాజకీయాల్లోకి లాగటం సరికాదన్నారు. రాజకీయలకు ఓయూ నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలోనే సర్క్యులర్ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. నిజాం కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్లోకి చొచ్చుకెళ్లటం, రాత్రంతా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ను ముట్టడించటం, అకస్మాత్తుగా రిజిస్ట్రార్, ఉపకులపతి ఛాంబర్లలోకి చొరబడి దిగ్బంధనం చేయటం లాంటి ఘటనలు పాలనకు తీవ్ర అంతరాయాన్ని కలిగించాయని పేర్కొన్నారు. అంతిమంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో అట్టడుగు వర్గాల విద్యార్థులను ప్రపంచం ముందు విజేతలుగా నిలబెట్టడమే అధ్యాపకులు, పాలకవర్గం ఏకైక లక్ష్యమని..అందుకు అందరూ సహకరించాలని రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేశారు.

## డిజిటల్ రంగంలో భారత్ ముున్ముందుకు: బిల్గేట్స్ ప్రశంసలు

**వాషింగ్టన్, మార్చి 16:** ఆరోగ్యసంరక్షణ, వ్యవసాయం, డిజిటల్ పరివర్తన విభాగాల్లో భారత్ ఇపుడు కీలకంగా పనిచేస్తోందని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్గేట్స్ వ్యాఖ్యానించారు. భారత్తో తనకున్న అనుబంధం గుర్తు చేసుకున్న గేట్స్ మూడోసారి భారత్ పర్యటనకు రానున్నారు. కీలకరంగాల్లో సరికొత్త ఆవిష్కరణలతో అద్భుతమైన పురోగతిసాధిస్తోందని ఆయన చెప్పారు. మూడేళ్లలోమూడోసారి భారత పర్యటనకు రానున్నట్లు బిల్గేట్స్ లింక్డిన్లో వెల్లడించారు. భారత్లో అమలవుతున్న ఆరోగ్యపథకాలు, పోలియో నిర్మూలనను ప్రశంసిం చారు. 2011లో భారత్ చివరిపోలియో కేసు నమోదుచేసిందని, హెచ్ఐవి నివారణకు చేపడుతున్న ఆవాహన్ వంటి కార్యక్రమాలను ఆయన కొనియాడారు. నేడు క్షయవ్యాధిపై భారత్ పోరాటం చేస్తోందన్నారు. టీకాల తయారీ రోగనిర్ధారణలో దేశ సామర్థ్యాలను ప్రశంసించారు. భారతీయ కంపెనీలు అభివృద్ధిచేస్తున్న టిబి పరీక్షలు ఆఫ్రికాలో ఆ వ్యాధి నివారణలో కీలకపాత్రపోషించే అవకాశం ఉందన్నారు. బ్యాంకింగ్, ప్రభుత్వసేవలు, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థల్లో భారత్ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.

## నేటి నుంచి 29 వరకు మహిళా శక్తి బజార్లో ఉగాది,రంజాన్ ఉత్సవాలు

**హైదరాబాద్, మార్చి 16 ,ప్రభాతవార్త :** మాదాపూర్ లోని ఇందిరా మహిళా శక్తి బజార్లో నేటి నుంచి ఈ నెల 29 వరకు ఉగాది, రంజాన్ ఉత్సవాలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఈ ఉత్సవాలను పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాల్లో స్వయం సహాయక సంఘాలు,మహిళా వ్యాపారులు తమ ఉత్పత్తుల ప్రదర్శంచనున్నారు. ఈ ప్రదర్శనలో 100కు పైగా స్టాల్స్లను ఏర్పాటు చేయన్నుట్లు వారు పేర్కొన్నారు.

## బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

### సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంక్ ఉద్యోగులు చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఉద్యోగులకు దేశవ్యాప్తంగా 5 రోజులు పని నిర్ణయించాలని, బ్యాంక్ ఉద్యోగులకు పని భారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని కేడర్ల రిక్రూట్మెంట్తో సహా కీలకమైన సమస్యల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్బియు) ఈ నెల 24, 25 తేదీల్లో సమ్మెకు నిర్ణయించింది. దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకులు బలోపేతం కావాలని, దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్య భూమిక పోషిస్తున్న బ్యాంక్ ఉద్యోగుల న్యాయ సమ్మతమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ యుఎఫ్బియు తలపెట్టిన బ్యాంక్ ఉద్యోగుల రెండు రోజుల సమ్మెకు సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం ఆర్థిక సంస్కరణల ప్రక్రియను వేగవంతం చేస్తూ.. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. 2025-26 బడ్జెట్లో కూడా పారిశ్రామిక రంగానికి సుమారు రూ.300 కోట్లు కేటాయింపులు తగ్గించి కార్పొరేట్ సంస్థలకిచ్చే రాయితీలను యదేచ్ఛగా కొనసాగిస్తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్య భూమిక పోషిస్తున్న బ్యాంక్ ఉద్యోగులు తలపెట్టిన రెండు రోజుల సమ్మెకు తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం యావత్తు మద్దతు తెలపాలని కోరారు.

## గురుకుల విద్యార్థుల్లో ఆత్మహత్యల కట్టడికి చర్యలు

# అధ్యాపకులకు 17 నుంచి 20 వరకు శిక్షణ తరగతులు

### సోషల్ వెల్ఫేర్ గురుకుల కార్యదర్శి అలగు వర్షిణి

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థుల్లో ఆత్మహత్యల కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ అలగు వర్షిణి తెలిపారు. విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్య ఆలోచనలపై వారికి అవగాహన కల్పించి వారిలో ఆత్మస్థైర్యం నింపేలా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా గురుకుల అధ్యాపకులకు విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు మోటివేషన్ చేసేలా శిక్షణ ఇవ్వనున్నారు. అధ్యాపకులకు ఈ నెల 17నుంచి 20 వరకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. గురుకులాలలో ఆత్మహత్యల సంఘటనలు జరగకుండా కట్టడి చేయాలనీ ముందస్తు చర్యల్లో భాగంగా గురుకులాల్లో టీచర్లకు ముందుగా గురుకుల విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై, మానసిక పరివర్తనలపై టీచర్లకు శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు. గురుకుల విద్యార్థుల్లో కుంగుబాటును దూరం చేసి మానసిక ఆరోగ్యం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా దేశంలో ప్రతిష్టాత్మకమైన ఎన్ఎల్పి మాస్టర్ ట్రైనర్ రఫీ నేతృత్వంలో (మ్యాజిక్ ఆఫ్ ఛేంజ్ సంస్థతో కలిసి) గురుకుల టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. నేడు (సోమవారం), రేపు(మంగళవారాలు) (17, 18) రెండు రోజులపాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థలో టీచర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 17, 18 తేదీల్లో 120 మందికి రెండో విడతలో 19, 20 తేదీల్లో 118 మందికి శిక్షణ ఇవ్వనునానరు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మరింత అర్థవంతమైన భావోద్వేగ అనుబంధాన్ని నెలకొల్పడం, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, విద్యార్థులు విద్యలో మెరుగైన పనితీరు కనబరచడం లాంటి ముఖ్యమైన లక్ష్యాలతో ఈ శిక్షణను ఇవ్వనున్నారు. మెల్బోర్న్ వర్సిటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ పలు ఇండియన్ మెడికల్ కాలేజీ సంయుక్తంగా(ఎన్ఐఎంహెచ్ ఏఎన్ఎస్) భారదేశంలో నిర్వహించిన సర్వేలో పలు ఆందోళన కల్గించే విషయాలను వెల్లడించింది. పది మంది విద్యార్థుల్లో ఒకరు ఆత్మహత్య ఆలోచనలు కల్గివున్నారని తెలిపింది. పది మందిలోనే ఉంటారు, కానీ ఎప్పుడూ ఒంటరిగానే ఫీలవుతూ బతకడం దండగ అనే భావనలతో ఉంటారని సర్వే పేర్కొంది. దేశంలోని విద్యార్థుల్లో కనిపిస్తున్న ఆందోళనకర పరిస్థితి వుండటంతో ఈ సర్వేను చేపట్టారు. పది మంది విద్యార్థుల్లో ఒకరు ఆత్మహత్య ఆలోచనల చుట్టూ తిరుగుతున్నట్లు గుర్తించారు. 9 రాష్ట్రాల్లోని 30 వర్సిటీలకు చెందిన 8,542 మంది విద్యార్థుల ప్రవర్తనపై స్టడీ చేశారు. 2శాతం మంది స్టూడెంట్లు ఏడాదిలో ఆత్మహత్య ఆలోచనలు చేయగా.. 5శాతం మంది ఆత్మహత్యయత్నాలు కూడా చేసినట్లు ఈ సర్వే వెల్లడించింది.

ఐఐటీ, నిట్, ఐఐఎం స్టూడెంట్లలోనూ సూసైడ్ టెండెన్సీ ఎక్కువగా ఉందని తెలిపింది. పరీక్షల ఒత్తిడి, కుటుంబ సంబంధాలు సరిగా లేకపోవడమే ప్రధాన కారణమని పేర్కొంది. ఈ సర్వే ఆధారంగా మన తెలంగాణలో వివిధ సొసైటీల ఆధ్వ ర్యంలో నడుస్తున్న గురుకులలో ఇలాంటి పరిస్థితులను కట్టడి చేయాలని విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

## నిర్మాణాత్మక విమర్శలను స్వాగతిస్తా

### పోడ్కాస్ట్లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 16:** నిర్మాణాత్మక విమర్శలను తాను ఎల్లవేళలా స్వాగతిస్తానని, నిజానికి ప్రజాస్వామ్య వ్యవస్థకు విమర్శ అనేది ఆత్మవంటిదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధపరిశోధకుడు లెక్స్ఫ్రిడ్మాన్ నిర్వహించిన పాడ్కాస్ట్లో ప్రధానిమోడీ అనేక అంశాలను స్పృశించారు. నాశక్తిపేరులో లేదని, 140 కోట్లమంది భారతీయుల మద్దతు, దేశ సంస్కృతి, వారసత్వంలోనే ఉందని అన్నారు. తాను ప్రపంచనేతలతో చేయికలిపినపుడు అది మోడీచేస్తున్నది కాదని, 140 కోట్లమంది భారతీయులుచేస్తున్నట్లేనని అన్నారు. శాంతిగురించి మేం మాట్లాడితే ప్రపంచం మామాట వింటుందని, ఎందుకంటే గౌతమబుద్ధుడు, మహాత్మాగాంధీ జన్మించిన పవిత్రభూమి భారత్ అని అన్నారు. తన ప్రమాణస్వీకారానికి పాకిస్థాన్ను కూడా ఆహ్వానించానని, కానీ శాంతికోసం ప్రయత్నంచేసినపుడల్లా శతృత్వం, ద్రోహమే ఎదుర యిందన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇస్లామాబాద్ నాయకత్వంపైనే ఆధారపడి ఉంటుందని మోడీ చెప్పారు. తన బాల్యం మొత్తం పేదరికంలోనే గడిచిందని, తన తెల్లబూట్లను మెరిపించేందుకు పాఠశాలలో వాడిపడేసిన సుద్దముక్కలను సేకరించి తెచ్చుకునేవాడినని చెప్పారు. ఓ గొప్పసత్కార్యం కోసం ఉన్నత శక్తి తనను ఇక్కడకు పంపించిందని, తాను ఒంటరిని కాదని, తనను ఇక్కడికి పంపించినవారే నాకు తోడుగా ఎల్లవేళలా ఉంటారన్నారు. తన తండ్రి టీదుకాణానికి వచ్చేవారినిచూసి తానెంతో నేర్చుకు న్నారు. నా ప్రజాజీవితంలోకూడా వాటినే అమలుచేస్తున్నట్లు చెప్పారు.దేశమే ప్రధానమని ఆర్ఎస్ఎస్ బోధిస్తుందని, మానవసేవే మాధవసేవ. ఆ గొప్ప సంస్థనుంచి ఎన్నో విలువలను నేర్చుకున్నట్లు ప్రధానిమోడీ అన్నారు.

# భూలక్ష్మి ఆలయం యాసిడ్దాడి కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

**హైదరాబాద్ (సైదాబాద్), మార్చి 16 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మి దేవాలయంలో అకౌంటెంట్పై యాసిడ్ దాడికి పాల్పడిన నిందితులను సైదాబాద్ పోలీసులు ఆదివారంనఅరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. సైదాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్ దీనికి సబంధించిన వివరాలు వెల్లడించారు. బ్యాంకు కాలనీలో నివాసముంటున్న చింతల నర్సింగ్రావు అలియాస్ గోపి(60) భూలక్ష్మి మాత దేవాలయంలో గత 12 సంవత్సరాలుగా దేవాలయం, గోశాల కమిటీ సభ్యుడిగా ఉం టున్నాడు. ఉదయం ఆరు గంటలకు దేవాలయం తలుపులు తెరిచి తిరిగి రాత్రి 8.30కు తలుపులు మూసేవాడు. ఇదే దేవాలయంలో రిసెప్షనిస్ట్ కమ్ అకౌంటెంట్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నెల 14వ తేదీ రాత్రి 7.30 గంటల సమయంలో నర్సింగ్రావు రిసెప్షన్ టేబుల్ వద్ద కూర్చుని ఉన్న సమయంలో ఎల్లో కలర్ టీ షర్టు, మాస్కు, క్యాపు ధరించిన వ్యక్తి ఒకరు నర్సింగ్రావు వద్దకు వచ్చి తన పేరు నరేష్ అని అన్నదానానికి డొనేషన్ ఇద్దామనుకుంటున్నాను..ప్రాసెస్ ఏంటని అడిగాడు. కొద్దిసేపు మాట్లాడిన తర్వాత తన పేరుపై అన్నదానం రిసీప్ట్ రాయమని అడగ్గా నర్సింగ్రావు రిసీప్ట్ రాసే పనిలో నిమగ్నమయ్యాడు. అయితే ఆ వ్యక్తి ఒక్కసారిగా గుర్తు తెలియని రసాయనిక ద్రవాన్ని నర్సింగ్రావు తలపై పోసి హ్యాపి హోలి అంటూ అక్కడ నుంచి వెళ్లిపోయాడు. యాసిడ్లాంటి ద్రవం పోయడంతో నర్సింగ్రావు తల, ముఖం, కళ్లు, మెడ, వీపు భాగంలో మంటతో విలవిలలాడిపోయాడు. సమాచారం అందుకున్న సైదాబాద్ పోలీసులు నర్సింగ్రావును చికిత్స నిమిత్తం మలక్పేట యశోద ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని పట్టుకోవడానికి సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ఫోర్స్ సహాయంతో ఆరు టీంలను ఏర్పాటు చేశారు. దాదాపు 400 సిసి కెమరాల ఫుటేజ్లను పరిశీలించారు. యాసిడ్ దాడికి పాల్పడిన తర్వాత నిందితుడు ద్విచక్రవాహనంపై పారిపోవడంతో అతను వచ్చి, వెళ్లిన మార్గంలోని ప్రతి సిసి కెమెరా ఫుటేజిని పరిశీలించారు. విచారణలో నిందితుడు గాంధీ భవన్ మెట్రో స్టేషన్ వద్ద క్యాపు కొన్నట్లుగా గుర్తించారు. క్యాపు కొన్నప్పుడు నిందితుడు ఫోన్పే ద్వారా డబ్బులు చెల్లించడంతో దుకాణ దారునుంచి నిందితుడి ఫోన్ నంబరును పోలీసులు సేకరించారు. సిడిఆర్ విశ్లేషణ, సిసిటివి ఫుటేజిల సహాయంతో నిందితుడి షేక్పేటలో నివాసముంటున్నట్లుగా గుర్తించి పోలీసులు అక్కడకు వెళ్లి నిందితుడు స్థానికంగా పూజారి అయిన రాయ్కోడ్ హరిపుత్ర(31)ను అదుపులోకి తీసుకుని విచారించడంతో యాసిడ్ దాడి ఘటనలో మిస్టరీ వీడి పోయింది. భూలక్ష్మి దేవాలయంలోని పూజారి అరిపిరాల రాజశేఖర శర్మ(41) సూచనల మేరకే తాను రసానిక ద్రవం దాడికి పాల్పడ్డట్లు రాయ్కోడ్ హరిపుత్ర అంగీకరించాడు. పూజారి రాజశేఖర శర్మకు, అకౌంటెంట్ నర్సింగ్రావుకు మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నర్సింగ్రావుపై దాడి చేయడానికి రాయ్కోడ్ రాథోడ్ సహకారం కోరి అతనికి అడ్వాన్స్గా వెయ్యి రూపాయలను రాజశేఖర శర్మ పంపించాడు. అంతేగాకుండా పథకంలో భాగంగా రసాయనిక ద్రవాన్ని తీసుకువచ్చి దేవాలయంలో రాయ్కోడ్ రాథోడ్కు అందుబాటులో ఉంచాడు.



ఆదివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్

నిందితులు రాయ్కోడ్ హరిపుత్ర, రాజశేఖర శర్మలను అరెస్టు చేసి మూడు సెల్ఫోన్లు, ద్విచక్ర వాహ నాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించారు. విలేకరుల సమావేశంలో సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డిసిపి టి.స్వామి, సౌత్ జోన్ టాస్క్ఫోర్స్ అడిషనల్ డిసిపి శ్రీనివాసరావు, సైదాబాద్ ఏసిపి వెంకన్న నాయక్, సైదాబాద్ ఎస్హెచ్ఓ రాఘవేందర్, డిఐ ఆనంద్ కుమార్, మాదన్నపేట ఎస్హెచ్ఓ శ్రీనివాస్, డిఐ దాసులు పాల్గొన్నారు.

**పుకార్లు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు : డిసిపి పాటిల్ కాంతిలాల్ సుభాష్:** భూలక్ష్మి దేవాలయంలో దాడి ఘటన అనంతరం కొంత మంది వాస్తవాలు తెలుసుకోకుండా పుకార్లు ప్రచారం చేశారని అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, భవిష్య త్తులో కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ఎలాంటి పుకార్లు వ్యాప్తి చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.


తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్
జిల్లా మేనేజరు కార్యాలయం, నల్లగొండ
రీ-సంక్షిప్త ఇ-టెండరు ప్రకటన
No.PDS/Movt.5(26)/Stage.II Tenders/2023-24 తేది: .03.2025
నల్లగొండ జిల్లాలోని పెద్దవూర MLS Point నుండి నిత్యావసర సరుకులు MLS Point పరిధిలోని చౌక ధరల దుకాణాలకు, మధ్యాహ్న భోజన పథకం (MDM) బియ్యం స్కూళ్లకు మరియు MLS Point నుండి నేరుగా అంగన్వాడీ కేంద్రములకు బియ్యం సరఫరా చేయుటకు, ప్రభుత్వంచే నిర్ణయింపబడిన అన్ని రకాల సరుకులు రెండవ స్థాయిలో రవాణా చేయుటకు, అదే విధంగా PDS గోనె సంచులు చౌక ధరల దుకాణంల నుండి MLS Pointకు రవాణా చేయుటకు 2023-25 సంవత్సరములకు స్టేజ్-II ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల నియామకం కోసం ఈ ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారం (http://tender.telangana.gov.in) ద్వారా ఆన్లైన్లో టెండర్లు కోరబడుచున్నవి. టెండరు వివరములు: బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ ప్రారంభ తేది: 17.03.2025, ఉ.11.30గం.లకు, బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడింగ్ ముగింపు తేది: 22.03.2025, సా.5.00గం.లకు, ఆన్లైన్ బిడ్ దాఖలుకు ఆఖరు తేది మరియు సమయం: 22.03.2025, సా.5.00గం.లకు, టెక్నికల్ బిడ్ హార్డ్ కాపీలు స్వీకరణకు చివరి తేది మరియు సమయం 24.03.2024 మ.2.30గం.లకు, ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది మరియు సమయం : 24.03.2025 మ.3.00గం.లకు ఆసక్తి గలవారు బిడ్ ముగింపు తేదికి ముందు ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్లో రిజిస్టర్ చేసుకొనవలెను. మండల స్థాయి గోదాములవారిగా టెండరు దాఖలు చేసుకొనుటకు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము మరియు కాంట్రాక్టరుగా నియమించబడిన తర్వాత చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ మరియు బ్యాంకు గ్యారెంటీ వివరములు క్రింద ఇవ్వబడినవి. గోదాము పేరు: పెద్దవూర. ధరావత్తు సొమ్ము (రూ.ల్లో): 50000. సెక్యూరిటీ డిపాజిట్ (రూ.ల్లో) : 400000. బ్యాంకు గ్యారెంటీ (రూ.ల్లో): 300000. సి.డి.యస్ & యం.డి.యం కొరకు కావలసిన వాహనములు (కనీసం 10 టన్నులు) : 2 స్వంత & 1 లీజు. అంగన్వాడీ కొరకు కావలసిన వాహనములు (3 టన్నులు/5 టన్నులు/8 టన్నులు) : 2 (స్వంత/లీజు). టెండరు ఫారం నియమ నిబంధనలు మరియు అగ్రిమెంటు నకలు కొరకు రూ. 10,000/- (రూ.పది వేలు మాత్రమే) District Manager, TGSCSC Ltd, Nalgonda గారి పేరు మీద డి.డి. చెల్లించగలరు. ఇతర వివరములకు 7995050740 (జిల్లా మేనేజర్)/ 9505616324 (అసిస్టెంట్ మేనేజర్)ను సంప్రదించగలరు.
సం/- జిల్లా మేనేజరు, తె.రా.పౌ.స.సంస్థ, నల్లగొండ.
సం/-. అడిషనల్ కలెక్టర్ మరియు పదవీరీత్యా కార్యనిర్వహణాధికారి, తె.రా.పౌ.స.సంస్థ, నల్లగొండ.
DIPR.NO.11496-PP/CL/ADVT/1/2024-25 తేది: 15.03.2025


వార్త

దుఃఖం అనేది శిక్ష కాదు. సంతోషం అనేది వరముకాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్‌జి ఇంగర్సాల్


# పుతిన్ విఘాతం!

ఏళ్లతరబడి కొనసాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ఒక కొలిక్కి వస్తున్నదని భావిస్తున్న తరుణంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన హెచ్చరికలు చర్చలను బేఖాతరు చేసినట్లు కనిపిస్తోంది. రష్యా పశ్చిమప్రాంతంలోని కర్స్క్ ప్రాంతంలో సగభాగాన్ని ఉక్రెయిన్ సేనలు ఆక్రమించుకోవడమే పుతిన్‌చేసిన హెచ్చరికలకు కారణమని తెలియంది కాదు. వెంటనే ఆయుధాలతో లొంగిపోవాలని లేకుంటే మీ ప్రాణాలకు నేను గ్యారంటీ ఇవ్వలేనని పుతిన్ బహిరంగంగానే చెప్పారంటే శాంతి చర్చలకు ప్రయత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విజ్ఞప్తులన్నింటినీ బేఖాతరుచేసినట్లే. ఇప్పటికే అమెరికా ఆంక్షలతో సతమతం అవుతున్న రష్యా, ఉక్రెయిన్‌పై ఆమూలాగ్రం దాడులుచేసి స్వాధీనం చేసుకోవాలన్న తపన పుతిన్‌లో కనిపిస్తోంది. ఓ పక్క జెడ్డాలో అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధుల చర్చల్లో 30రోజుల తాత్కాలిక విరమణకు ఉక్రెయిన్‌ను ఒప్పించడం వంటివి జరిగాయి. ఇదే చర్చల సారాంశాన్ని పుతిన్‌కు చేరవేసేందుకు అమెరికా ప్రతినిధులబృందం కూడా ప్రయత్నాలు చేసింది. ఈలోపే లొంగిపోవాలి. లేదంటే ప్రాణాలు దక్కవు అంటూ ఉక్రెయిన్ సేనలకు పుతిన్ హెచ్చరికలు చేయడం చూస్తుంటే చర్చలకు ఏ మాత్రం అంగీకరించనట్లుగానే కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ పాలనాపగ్గాలు చేపట్టిన వెంటనే పుతిన్‌తో సుదీర్ఘ సంభాషణ కొనసాగించారు. యుద్ధాన్ని తానే ముగిస్తానని రెండుదేశాలను ఇందుకు ఒప్పిస్తానని ప్రకటించిన ట్రంప్ ఉక్రెనియన్లలో ఆశలు రేకెత్తించారు. అందుకు తగినట్లుగానే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని శ్వేతసౌధానికి ఆహ్వానించడం ఆపై చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడి ఉక్రెయిన్ అధ్యక్షుడు అర్థాంతరంగానే వైట్‌హౌస్ వీడివెళ్లిపోవడం వంటివి జరిగాయి. ఉక్రెయిన్‌లో ఉన్న అపారమైన ఖనిజవనరులు తవ్వుకునే ఒప్పందంపై సంతకం చేయాలని అమెరికా పట్టుబడితే యుద్ధం ముగిసిన తర్వాత భవిష్యత్తులో రష్యా దాడులకు పాల్పడితే అమెరికా రక్షణసాయం అందించాలని జెలెన్స్కీ చేసిన డిమాండ్‌తో అగ్రరాజ్యం అధ్యక్షుడికి విపరీత ఆగ్రహం రప్పించింది. యుద్ధానికి కారణం నువ్వేనని, ఉక్రెయిన్ పౌరుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ జెలెన్స్కీపై మండిపడినప్పటికీ ఆ చర్చల్లో తన దేశ ఆత్మగౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని చాటిచెప్పే విధంగా జెలెన్స్కీ వ్యవహరించారని యూరోప్ దేశాలు ప్రశంసించాయి. ఇవన్నీ పక్కనపెడితే తాజాగా పుతిన్‌చేసిన హెచ్చరికలు ఇప్పుడు అమెరికాను సైతం ఆలోచనలో పడేసే విధంగాఉన్నాయి. చర్చలకు ఎంతమాత్రం సుముఖంగా రష్యాలేదన్నదిస్పష్టం అయింది. యుద్ధం కొనసాగించాలన్న లక్ష్యంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడుగా వచ్చిన తర్వాత ఈపరిస్థితులన్నీ తారుమారయ్యాయి. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, తనకు మంచి మిత్రుడని సన్నాయి నొక్కులు నొక్కుతూ చర్చలకు ఉపక్రమించినా పుతిన్‌వైఖరి చూస్తుంటే ఎంతమాత్రం అంగీకరించనట్లుగానే ఉంది. 30రోజులపాటు తాత్కాలికంగా కాల్పుల విరమణ పాటించాలి. భూఉపరితలం, వైమానికదాడులు, జలవనరుల మీదుగా దాడులు అన్నిరకాల ప్రయోగాలను ఈ30రోజుల్లోను నిలిపివేయాలి. ఆ తర్వాత శాశ్వతప్రాతిపదికన శాంతిస్థాపనకోసం అమెరికా మధ్యవర్తిత్వంతో మళ్లీ చర్చల పునరుద్ధరణ జరుగుతుంది. అన్నీ సజావుగా సాగుతున్నాయని భావిస్తున్న తరుణంలోనే ఉక్రెయిన్ సేనలు వైదొలగకుంటే ప్రాణాలతో ఉండరంటూ చేసిన హెచ్చరికలు అటు అమెరికాతోపాటు ఇటు యూరోపియన్ దేశాలను కూడా సందిగ్ధంలో పడేసాయి. మరో పక్క అమెరికా అధ్యక్షుడు ఇచ్చిన శాంతిచర్చల పిలుపును స్వాగతిస్తున్నామని చెపుతూనే ద్వంద్వ వైఖరిని చూపించారు. యుద్ధంలో ఉక్రెయిన్ పరిస్థితి దారుణంగా ఉందని, క్యీవ్ సేనలను అన్నివైపుల నుంచి రష్యా దళాలు చుట్టుముట్టాయని ట్రంప్ చెప్పారు. అందుకే ఉక్రెయిన్ సైనికులపై కనికరం చూపాలని తాను పుతిన్‌కు సూచించానని, లేనిపక్షంలో రెండోప్రపంచ యుద్ధం తర్వాతజరిగే అతిదారుణమైన ఊచకోతగా మిగిలిపోతుందని ట్రంప్ అంచనా వేసారు. కాల్పుల విరమణకు సంబంధించి రష్యా నుంచి సానుకూల సంకేతాలు వస్తున్నాయని, యుద్ధం త్వరలోనే ముగించగలమన్న ధీమా తనకు ఉందంటూ అమెరికాఅధ్యక్షుడు ప్రకటించిన వెనువెంటనే కర్స్క్ వ్యవహారంతో పరిస్థితి మొత్తం మళ్లీ మొదటికి వచ్చింది. అసలు పుతిన్ అంత బలంగా పట్టుబడుతున్నారనడానికి కారణాలు లేకపోలేదు. యూరోప్‌లో అతిపెద్ద విస్తీర్ణం కలిగిన దేశంగా ఉన్న ఉక్రెయిన్ 1991లో స్వాతంత్ర్యం ప్రకటించుకున్నప్పటి నుంచి ఆత్మనిర్భరంతో మెలుగుతోంది. ఆదేశంలో ఉన్నఅపారమైన ఖనిజవనరులపై అగ్రదేశాల కన్నుపడింది. లక్షలకోట్ల విలువైన ఖనిజవనరులవల్లనే అటు రష్యాఅయినా ఇటు అభివృద్ధిచెందిన దేశాలైనా ఉక్రెయిన్‌పై సానుభూతి చూపిస్తున్నాయి. మానవతాదృక్పథం పోయింది. వాణిజ్యదృక్పథంతోనే ఇప్పుడు యుద్ధాన్ని విరమింపచేస్తే ఉక్రెయిన్‌లోని విలువైన ఖణిజవనరుల అన్వేషణప్రారంభించుకోవచ్చున్నది అగ్రరాజ్యాల వ్యూహం. ఉక్రెయిన్‌కు కూడా యుద్ధం కొనసాగించే ధోరణిలేదు. తమ ప్రజలంతా సుస్థిర శాంతినే కోరుకుంటున్నారని జెలెన్స్కీ చెప్పకనే చెపుతున్నారు. ఈలోపు పుతిన్ ధోరణి చూస్తుంటే అసలు చర్చలకే అడ్డంతిరిగినట్లు కనిపిస్తోంది. అగ్రరాజ్యాలు మేలుకుని విరమణకు అన్ని మార్గాలను అనుసరించి పుతిన్‌ను ఒప్పింకపోతే ఉక్రెయిన్ మరు భూమిగా మిగిలిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు.



సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.

సెనెకా



పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

లాసన్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యమా? సామ్యవాదమా!

రెండు తెలుగు రాష్ట్రాలలో ఎమ్.ఎల్.సి. ఎన్నికలు జరుగగా అధికార పార్టీవారి అభ్యర్థులదే పైచేయి అయింది. లెజిస్లేటివ్ కౌన్సిల్ రాజకీయ పునరావాసం కోసం ఉపయోగపడుతోందేకానీ ఎక్కువగా ప్రజాసమస్యలను ప్రతిబింబించేవిగా మాత్రం లేవనే విషయం లోకవిదితమే. దీనినిఉపయోగంలేని ఆరవవేలిగా అభివర్ణించారు. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ కౌన్సిల్‌వల్ల డబ్బు దండగ, ఎందుకూ కొరగానిదని రద్దు చేసారు. ఆయన తరువాత వచ్చినవారు రాజకీయావసరాల కోసం మరల పునరుద్ధరించారు. ఈ ఎమ్ఎల్.సి.లు ప్రజల్లోతిరగరు. ప్రజలఅవసరాలు తెలుసుకునే అవసరం కూడా లేదు. జీతాలు, ఇతర రాబడులు ఇబ్బడి ముబ్బడిగా వస్తాయి. పెరుగుతాయి మధ్య, క్రిందితరగతుల వారికి సంక్షేమ పథకాలకు డబ్బు ఉండదు. ఇది ప్రజాస్వామ్యమా, సామ్యవాదమా లేక రాచరిక సామ్యమా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఉచిత బస్ పాసులు ఇవ్వండి!

**తెలంగాణ** రాష్ట్రంలోని బస్సులలో మహిళలకు ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగానే వికలాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం వలన చాలా మేలు జరుగుతుంది. వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లయితే మహిళలవలె ఈ సౌకర్యం వికలాంగులకు ప్రయాణపరంగా ఎంతో మేలు కలుగుతుంది. ప్రస్తుతం వికలాంగుల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. పురుష వికలాంగులు వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేయడం సులువు అవుతుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### అంతం కాని అవినీతి

అవినీతిని అంతం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన పార్టీలు అవినీతిని అంతం చేయలేకపోయాయి. పైగా ఆ పార్టీ నాయకులే అవినీతి కూపంలో కూరుకుపోయారు. అవినీతి పరులతో స్నేహం చేస్తూ వారినుంచి డబ్బులు తీసుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ఆ డబ్బులను వినియోగిస్తూగొప్ప విజయాలు సాధిస్తున్నారు.

- పి.రాధాకృష్ణ, ధవళేశ్వరం

### మొబైల్ న్యాయవ్యవస్థ ఏర్పాటు చేయాలి

**ప్రజలకు** ధరణి తీసుకొచ్చి కుటుంబాలలో సమస్యలు సృష్టించి కుటుంబాలలో భూతగాదాలు ఆర్థిక ఆస్తితగాదాలతో అల్లరలతో హత్యలకు దారి తీస్తున్నది. మనం ప్రతిరోజు అనేక పత్రికలలో చదువుతున్నాం, టివిలలో చూస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైన సమస్య లేని భూభారతి భూముల, ఆస్తుల, ఫ్యామిలీ, అల్లార్లు లేకుండా ఫ్యామిలీ సర్టిఫికెట్స్ ఆడకుండా హత్యలకు దారిలేని పరిష్కారం చూపాలి. ఇప్పుడు ప్రతి ప్రజానీకం కుటుంబంలో తాగదాలు లేని కుటుంబం లేదు. ప్రభుత్వం ప్రజలకు కావాల్సినవి కల్పించాలి. ఉచితాలు వద్దు, ఈ అల్లార్లతో గ్రామాలలో ఉచిత సంచార మొబైల్ న్యాయ వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలి.

- సింగు. లక్ష్మీనారాయణ చింతకుంట, కరీంనగర్

### ఉపాధ్యాయులకే దండన

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్నవిద్యార్థినీవిద్యార్థులు ప్రవర్తన సరిగా ఉండడం లేదని, హోంవర్కులు చేయడం లేదని, ఎలాంటిస్కిల్స్ నేర్చుకోలేకపోతున్నారని హెడ్మాస్టర్ బాధ్యతలు ఫుల్ ఎడిషనల్ చార్జిగా నిర్వహిస్తున్న ఒకఇంగ్లీష్ టీచర్, మరో ఇంగ్లీష్‌టీచర్ గుంజీలుతీస్తూ సాష్టాంగ నమస్కారాలు పెడుతూ, బెల్టు ట్రీట్మెంట్లు తీసుకుంటూ తమను తాము బెత్తాలతో కొట్టుకుంటూ సోషల్‌మీడియా వీడియోలలో హల్చల్ చేశారు. విద్యాహక్కుచట్టాన్ని అందులో లోపాలను ఎత్తిచూపించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పూరెస్ట్ ఆఫ్ ద పూర్అని, ఆర్థిక స్థితిగతులు రీత్యా వారిప్రవర్తన అనైతికంగా ఉంటున్నదని చెబుతూ ఉన్నారు. నేటి తరం విద్యార్థినీ విద్యార్థులు ఏదైనా నేర్చుకోగల సమర్థులే. వారిని సరియైన మార్గంలో నడపడానికి ఉపాధ్యాయులకు చిత్తశుద్ధి కావాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### పక్షుల దాహార్తిని తీర్చాలి

ప్రపంచంలో ఉన్న సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమైంది. బయట ఎండలు మండుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోయాయి. అడవిలో ఉన్న పక్షులకి, అడవి జంతువులకి దాహంతీర్చుకోవడానికి అక్కడక్కడ ఉన్న నీటికుంటలు కూడా ఎండిపోయి ఎడారిని తలపిస్తోంది. ఫలితంగా అడవిజంతువులు, పక్షులు దహించుకుపోతున్నాయి. వాటిఉనికికే ప్రమాదంఏర్పడే అవకాశంఉంది. దహనం కాకుండా అటవీశాఖ తగు చర్యలు తీసుకొని అడవిని కాపాడాలి.

-జానగొండ్ల రాజు, ధర్మవరం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సభా గౌరవాన్ని కాపాడాలి

*సభా నాయకుడితో సహా అందరూ అదే భాషను ప్రయోగించటం చట్టసభల ఔనత్యాన్ని హుందాతనాన్ని దెబ్బతీస్తున్నాయి. సభలో చర్చలో పాల్గొంటున్న గౌరవ సభ్యుడు ఇతర సభ్యులను ఉద్దేశించి మూసుకొని కూర్చో అనే పదాలు వాడటం ఎంతవరకు సబబు. మరొక సభ్యుడు గవర్నర్‌ని ఉద్దేశించి పార్టీ కార్యకర్త ప్రసంగంలాగా ఉందనే విమర్శలు ఆహ్వానించదగినవి కావు. సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు ఇతర సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయటం అవహేళనగా మాట్లాడటం మంచిది కాదు. కాబట్టి సభలో ప్రజా సమస్యల పైన ప్రభుత్వ విధాన నిర్ణయాలపైన అర్థవంతమైన చర్చ జరగాలి లేకపోతే కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవటమేకాదు దేశానికి రాష్ట్రానికి మేలు జరగదనే విషయాన్ని పార్టీలు, ప్రభుత్వాలు, సభ్యులు గుర్తిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది. సభలో భవిష్యత్తులో అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిద్దాం.*



డాక్టర్ తిరుణహరి శేషు

చట్టసభల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆయా సభలకు ఎన్నిక అవుతున్న సభ్యులపైనే ఉంటుంది. సభలో సభ్యులు వ్యవహరిస్తున్న తీరు, మాట్లాడుతున్న భాష, చర్చలలో పాల్గొంటున్న విధానంతో చట్టసభల గౌరవ మర్యాదలు కాపాడబడతాయి. గత కొంతకాలంగా కేంద్ర రాష్ట్ర స్థాయిలలో చట్టసభలలోగౌరవ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు వారు మాట్లాడుతున్న భాష చూస్తుంటేసభా మర్యాదలు మంట గలిసిపోతున్నాయనే భావన వ్యక్తవుతుంది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలిలో ప్రజా సమస్యలపైన ప్రభుత్వాల విధాన నిర్ణయాల పైన అర్థవంతమైన చర్చలు జరగకపోవటం వలన చట్టసభల ఔన్నత్యం మసకబారిపోతుంది. చట్టసభలలో ప్రజలకి బాధ్యత వహించాల్సిన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలకి, దూషణలకి దిగటం రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వటం పరిపాటిగా మారిపోయిన వ్యవహారాన్ని చూస్తున్నాం. ప్రజా కేంద్రంగా ప్రజల అజెండాగా సభలో పాలకపక్షం ప్రతిపక్షం వివిధ అంశాలపై చర్చ చేయాలి కానీ ఒకరిపై మరొకరు పైచేయి సాధించడానికి తప్పు ఒప్పులను ఎంచుకోవటానికి సభను వేదికగా మార్చుకుంటున్న వైనం సభా సంప్రదాయాలను మంటగలుపుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగిస్తున్న సందర్భంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకులు సూర్యాపేట శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి స్పీకర్‌నీ ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారాన్ని లేపటమే కాదు సభ్యుడు సస్పెన్షన్‌కి దారితీసింది. స్పీకర్ సభాధ్యక్షులుని ఉద్దేశించి సభ్యుడు చేసిన వ్యాఖ్యలు "ఈ సభ మీ సొంతం కూడా కాదు' ఇలాంటి పదాలను అధికారపక్షం, స్పీకర్ తీవ్రంగా స్పందించటం సభ్యుడిపై చర్యలు చేపట్టాలని అధికారపక్షం ఒక అడుగు ముందుకేసి సభ్యుడి ప్రవర్తనని వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి పంపి సభ్యుడిని అనర్హుడుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కానీ స్పీకర్ సభ్యుడిని బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయటం జరిగింది. సభని నడిపే స్పీకర్‌కి రాజ్యాంగం విశేషాధికారాలను కట్టబెట్టింది. సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి కూడా ప్రభుత్వ విధానాలపై విమర్శలకు పరిమితం అయితే బాగుండేది కానీ చైర్ నీ తన అధికారాలని ప్రశ్నించకుండా ఉంటే వివాదం తలెత్తేదికాదు. సభ్యుడు స్పీకర్‌ని ప్రశ్నించాడే కానీ అసభ్య పదజాలంతో






దూషించలేదు కాబట్టి సభ్యుడు పైన అనర్హత వేటు వేయాలనే డిమాండ్ అధికారపక్షం నుండి వచ్చినా స్పీకర్ సస్పెన్షన్ తోనే సరిపెట్టారు అనే విషయాన్ని గమనించాలి. సభకు సంబంధించి ఏ నిర్ణయమైనా తీసుకునే అధికారం స్పీకర్‌కి ఉంది. కానీ స్పీకర్ సభలో అందరి సభ్యులను పాలక, ప్రతిపక్షాలను సమన్వయం చేసుకుంటూ సభని హుందాగా నడిపించే బాధ్యత కూడా స్పీకర్‌దే. ఈ క్రమంలో స్పీకర్ సభ్యులపై చర్యల కంటే సభ్యుల హక్కులను సభా హక్కులను కాపాడటానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. స్పీకర్ స్థానం అత్యంత గౌరవనీయమైనది ప్రతి సభ్యుడు స్వీకరిని సంభోదించేటప్పుడు అధ్యక్ష మహోదయ్ అనే సంబోధించాలి. సహజంగా సభలో అధికారపక్షం బలం అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిపక్షం హక్కులను కాపాడాల్సిన బాధ్యత కూడా స్పీకర్‌పైనే ఉంటుంది. 2018 లో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో నాటి ప్రతిపక్ష సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంపత్ కుమార్‌లు స్పీకర్ పై దాడి చేశారనే ఆరోపణలతో వారి శాసనసభా సభ్యత్వాలను రద్దు చేయడం జరిగింది. ఒక సభ్యుడు ఉద్దేశపూర్వకంగాకాకుండా అన్యాపదేశంగా స్పీకర్‌ని ప్రశ్నిస్తే అతని సభ్యత్వాన్ని రద్దు చేయాలనే ప్రతిపాదన తోటి అధికారపక్ష సభ్యుల నుండి రావటం సభ సంప్రదాయాలకు మంచిది కాదు. అధికారపక్ష సభ్యుల డిమాండ్ మేరకు స్పీకర్ సభ్యుడిపై అనర్హత వేటు వేసి ఉంటే ఆ చర్య స్పీకర్ హోదా గౌరవానికి భంగం కలిగేది. అలాగే ప్రజల నుండి సభ్యుడికి సానుభూతి పెరిగే నేపథ్యంలో అనర్హత ఫలితంగా ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరిగితే ఆ నియోజకవర్గంలో అధికార పక్షానికి ప్రతికూల ఫలితంవస్తే రాజకీయ పరిణామాలు ఒక్కసారిగామారిపోతాయనే విషయాన్ని కూడా గమనించాలి. సభలో ఒక సభ్యుడు స్పీకర్‌నీ ప్రశ్నించాడనే కారణంతో అతని సభ్యత్వాన్ని రద్దుచేస్తే పార్టీ మారిన ఎమ్మెల్యేలు సభలో స్పీకర్ కళ్ల ముందే ఉంటే వారిపై చర్యలు చేపట్టకుండా ఉన్న స్పీకర్ వ్యవహార శైలిపై కూడా ప్రజలలో చర్చజరిగే అవకాశం లేకపోలేదు. స్పీకర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనే అపోహ కూడా ప్రజలలో కలిగే ప్రమాదం ఉంది. సభలో వివిధ అంశాలపై చర్చ సందర్భంగా సభ్యులు వాడుతున్న భాష పట్ల కూడా అభ్యంతరాలు వ్యక్తవుతున్నాయి. సభ గౌరవాన్ని కూడా తగ్గిస్తున్నాయి. సభా నాయకుడితో సహా అందరూ అదేభాషను ప్రయోగించటం చట్టసభల ఔనత్యాన్ని హుందాతనాన్ని దెబ్బతీస్తున్నాయి. సభలో చర్చలో పాల్గొంటున్న గౌరవ సభ్యుడు ఇతర సభ్యులను ఉద్దేశించి మూసుకొని కూర్చో అనే పదాలు వాడటం ఎంతవరకు సబబు. మరొక సభ్యుడు గవర్నర్‌ని ఉద్దేశించి పార్టీ కార్యకర్త ప్రసంగంలాగా ఉందనే విమర్శలు ఆహ్వానించదగినవి కావు. సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు ఇతర సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయటం అవహేళనగా మాట్లాడటం మంచిది కాదు. కాబట్టి సభలో ప్రజా సమస్యల పైన ప్రభుత్వ విధాన నిర్ణయాల పైన అర్థవంతమైన చర్చ జరగాలి లేకపోతే కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవటమేకాదు దేశానికి రాష్ట్రానికి మేలు జరగదనే విషయాన్ని పార్టీలు ప్రభుత్వాలు సభ్యులు గుర్తిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది. సభలో భవిష్యత్తులో అర్థవంతమైన చర్చజరగాలని ఆశిద్దాం. ●

# ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణకు చర్యలేవి?

అప్పన్న గొనప

ఇటీవలి సంవత్సరాలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థలు అధిక ఫీజు వసూలు చేస్తున్న విషయం ఆందోళనకరంగా మారింది. ఇటువంటి దుష్ప్రవర్తనను అరికట్టే లక్ష్యంతో నిర్మాణాత్మక ఫీజు వ్యవస్థను అమలు చేయడానికి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, పాఠశాలలు నిర్దేశించిన పరిమితుల కంటే ఎక్కువ ఫీజులు వసూలుచేస్తున్నాయన్నది బహిరంగసత్యం. ఈ సమస్య తల్లిదండ్రులపై, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికభారంగా మారింది. విద్యాహక్కు చట్టంలో పొందుపరచబడినట్లుగా విద్య అనేది ప్రాథమిక హక్కు. అయినప్పటికీ ఉన్నతమైన నాణ్యతగల విద్యను అందిస్తున్నట్లు భావించే ప్రైవేట్ పాఠశాలలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పరిమితులను మించి అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఈ రుసుములలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా అదనపు ఖర్చులు, అంటే పాఠ్యేతర కార్యకలాపాలు, వార్షిక ఛార్జీలు, అభివృద్ధి రుసుములు, ట్యూషన్‌లో చేర్చవలసిన సౌకర్యాల కోసం దాచిన ఖర్చులు కూడా ఉంటాయి. విశాఖపట్నం, విజయవాడ ఇతర పట్టణ ప్రాంతాలలో, జీవన వ్యయం పెరుగుతూనే ఉంది. కుటుంబాలుతమ పిల్లల విద్య, ఆర్థిక డిమాండ్లను తీర్చడానికి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ ఆర్థిక ఒత్తిడి విద్యార్థులను మాత్రమే కాకుండా కుటుంబం మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేసే విధంగా తయారైంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించినరుసుము నిర్మాణాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పాఠశాల రుసుములను నియంత్రించడానికి ప్రయత్నించినప్పటికీ, కఠినమైన పర్యవేక్షణ అమలు లేకపోవడం వల్ల అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను పక్కన పెట్టేశాయి. సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం వలన, ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్దేశించిన పరిమితుల కంటే ఎక్కువగా వసూలు చేస్తూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనలను అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం చాలాముఖ్యం. ప్రైవేట్ సంస్థల ఫీజు వసూలు పద్ధతులను క్రమం తప్పకుండా తనిఖీ చేయడానికి ఒక బలమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన ఫీజు నిర్మాణాన్ని ఉల్లంఘించిన పాఠశాలలకు భారీ జరిమానాలు లేదా వాటి నిర్వహణ లైసెన్స్‌లను రద్దుచేయడం లాంటి చర్యలు తీసుకోవాలి. ఈ విధానం ద్వారా అనైతిక ఫీజు వసూళ్లకు పాల్పడే పాఠశాలల సంఖ్య తగ్గే అవకాశంఉంటుంది. ఫీజునియంత్రణ చర్యలు తప్పనిసరి అయినప్పటికీ, అవి మాత్రమే దీర్ఘకాలికంగా ఈ సమస్యను పరిష్కరించడంలో సరిపోవు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ పాఠశాలలు విద్యా సంస్థల ఫీజు నిర్మాణాలను నియంత్రించే అధికారిక చట్టాన్ని ప్రవేశపెట్టడం అత్యవసరం. అటువంటి చట్టం ఫీజువసూలు పద్ధతుల్లో పారదర్శకత, జవాబుదారీ తనం ఉండేలా చేస్తుంది. అదనంగా, అన్యాయమైన ఫీజు పెంపుదల లేదా ఫీజు సంబంధిత వివాదాలు ఏవైనా తల్లిదండ్రులు ప్రభుత్వానికి నివేదించేలా ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. పాఠశాలలు తమ ఫీజు నిర్మాణాలను తల్లిదండ్రులకు స్పష్టంగా సులభంగా అర్థ మయ్యే విధంగా బహిర్గతం చేయమని కోరడం ద్వారా పారదర్శకత మరింత మెరుగుపడుతుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయడం చాలా ముఖ్యం. చట్టం 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఉచిత విద్యను తప్పనిసరి చేస్తుంది. అనేక రాష్ట్రాల్లో ఈ చట్టం అమలు చేయబడినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో దాని పూర్తి అమలుకు తగినంత పర్యవేక్షణ లేకపోవడం ఆటంకం కలిగిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన పిల్లలకు ఉచిత విద్యను అందిం చడం ద్వారా ప్రైవేట్ పాఠశాలలు చట్టంలోని నిబంధనలను పాటించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. చట్టం పూర్తి అమలుతో పాటు, పాఠశాల ఫీజులను నియంత్రించే చట్టాన్ని ప్రవేశపెట్టడం, అధిక పాఠశాల ఫీజుల ఆర్థిక భారంతో పోరాడుతున్న కుటుంబాలకు తక్షణ ఉపశమనం కలిగించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ అంతటా మరింత సమానమైన పారదర్శకమైన విద్యావ్యవస్థనుసృష్టించడానికి కూడా దోహదపడుతుంది. ఇది విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరిస్తుంది. ప్రైవేట్ పాఠశాలలు వారి ఫీజు పద్ధతులకు జవాబుదారీగా ఉండేలా చేస్తుంది. పాఠశాల ఫీజులను నియంత్రించడం గురించి చర్చలు రాష్ట్ర అసెంబ్లీలో ప్రాధాన్యంగా తీసుకోవాలి. శీఘ్రంగా ఈ అంశంపై చర్చించి, పాఠశాల ఫీజు నిర్మాణాల ను నియంత్రించే చట్టాన్ని రూపొందించి, అనుసరించాల్సిన చర్యలను తీసుకోవాలి. ప్రైవేట్ పాఠశాలలు నిర్దేశించిన ఫీజు నిర్మాణాన్ని పాటించేలా చేయడం ఫీజుల వసూలు పద్ధతులను నియంత్రించడానికి చట్టాన్ని ప్రవేశపెట్టి, పిల్లలు, వారి తల్లిదండ్రుల హక్కులను రక్షించడం ప్రభుత్వ బాధ్యత. ●






# ఎండిన పంటలతో సతమతమవుతున్న రైతన్న!

డాక్టర్ మోటె చిరంజీవి

వేసవి ప్రారంభంలోనే భూగర్భ జలాలు అడుగంటి జలాల శాతం పడిపోతుంది. మార్చిలోనే ఎండలు మండుతుండడంతో బావులు అడుగంటి పొట్ట దశకు చేరుకునే సమయంలో చుక్క నీరులేక, పొలం నెర్రలు వారి, నీరు లేక యాసంగి పంటలు ఎండిపోతున్నాయి. వ్యవసాయాన్నే నమ్ముకుని జీవిస్తున్న రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో పడిన కష్టం నష్టంగా మారేలా ఉంది. పచ్చని పొలాల్లో భూమికి పచ్చని పందిరి వేసినట్లు ఉండే వరి పంటలు భూగర్భజలాలు అడుగంటుతుండటం ఎండిపోయిన పైర్లన్నీ ఎర్రగా, పసుపుపచ్చగా మారుతున్నాయి. వ్యవసాయానికి మూలాధారమైన నీరు లేక, సాగు చేసిన రైతులకు కన్నీరు మిగులుతోంది. చేసిన కష్టంతో పాటు పెట్టిన పెట్టుబడి కూడా వృథాగా మారుతోంది. కొన్ని చోట్ల సాగు నీరు అందక ఎండుతున్న పొలాలను కాపాడుకునేందుకు కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. అలా చేసినా పూర్తి స్థాయిలో నీరందక పొలాలు ఎండిపోతున్నాయి. పంట చేతికందకపోవడంతో రైతులు వరి కంకులను కోసి గేదెలకు వేస్తున్నారు. పలుచోట్ల పంటలపై ఆశలు వదులుకొని గేదేలకు మేపుతున్నారు. నాటు వేసి వరిపైర్లు పెరిగే కొద్దీ రోజురోజుకు నీటిని అందించే మోటార్ల ద్వారా నీటి ధార తగ్గుతూ వస్తుండటంతో రైతుల్లో ఆందోళన మొదలైనది. వరి కంకులు దాదాపుగాధాన్యం గింజలుగా మారే సమయంలో నీరందక పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. నీరందకపోవడంతో ఎండిన పంటను చూసి పలువురు కన్నీరు పెడుతున్నారు. పంటను వదులుకోలేక పలు గ్రామాలకు చెందిన రైతులు పంటలకు నీటిని కొనుగోలు చేసి ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు. కానీ అది సరిపోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు నీరందించలేక ఆశలు వదులుకున్నారు. మరి కొందరు రైతులు సాగుచేసిన పంటలో కనీసం 60శాతం పంటనైనా కాపాడుకోవాలని తాపత్రయపడుతున్నారు. దీంతో పచ్చని పొలాలకు నీరందక వరి కంకులు ఎర్రగా మారి ఎండిపోతున్నాయి. యాసంగి పంటలను రక్షించుకోవడానికి కొంత మంది రైతులు ఎక్కువ లోతులో బోరు బావులు తవ్విస్తూ నీరు పడక అప్పుల పాలవుతున్నారు. కోత దశకు వచ్చే సమయంలో పంట ఎండిపోతుండడంతో తమ శ్రమతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు యాసంగిలో సాగు చేసిన పంటలు పచ్చని పైర్లతో కళకళలాడేవి. పచ్చని పంట పొలాలతో కలకలలాడాల్సిన పల్లెలు నేడు వెలవెలబోతున్నాయి. వానాకాలంతో సమానంగా యాసంగిలోను పంటలు సాగు చేస్తుంటే రైతన్న భూమిని నమ్ముకొని కోటి ఆశలతో అప్పులు చేసి సాగుచేసిన పంటలు చూసి కన్నీటి పర్యంతమవుతున్నాడు. కొన్నిచోట్ల ఒక్కోరైతు రెండు బోర్లు వేసిన పడక నీళ్ల లేక బోరున ఏడుస్తున్నాడు. అంతకుముందు వేసవిలో వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు నీటిని అందించే ఉద్దేశంగా కాలువల ద్వారా రిజర్వాయర్ల ద్వారా చెరువుల



ద్వారా నీటిని అందించే విధంగా కాళేశ్వరం నుంచి నీటిని పంపు చేసేవారు. అప్పుడు ఇంత మీద కష్టం లేదు. కౌలు పట్టినటువంటి రైతన్న కౌలు డబ్బులు ఎలా చెల్లించాలో తెలియడం లేదంటున్నారు. గింజ పాలుతాగుతున్నది ఇప్పుడు నీరు మంచిగా ఉంటే గింజ గట్టిపడుతుంది. గింజ గట్టిపడే సమయంలో నీళ్లలేకుండా పోయి రైతులు నష్టపోతున్నారు. ఏమి చేయలేని నిస్సహాయతతో అక్కడక్కడ నిరసనలు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నీరు అందించాలని కోరుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం ఏ విధంగానైతే పంట సాగుబడి చేస్తున్నారో, యాసంగిలో కూడా అదే విధంగా పంటలను సాగు బడి చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నిరంతరం అందిస్తున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లు తరచు సాంకేతిక లోపాలు ఏర్పడి పంటలు ఎండిపోయి రైతన్నలకు కన్నీళ్లే మిగులుతున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు, ఎండిన పంటలు, అందని కరెంటు, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరతపై అసెంబ్లీ, మండలిలో పోరాడాలని ప్రతిపక్షాలు గట్టిగానే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 10లక్షల ఎకరాల మేరకు పంట ఎండిపోయినట్లు తెలుస్తోందని, ముఖ్యంగా ఆయకట్టు చివరి పంటలకు నీళ్లందక పూర్తిగా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రాజెక్టులోకి పెద్దఎత్తున నీరు రావడంతో ప్రభుత్వం ఆదరబాదరాగా నీటిని వదిలిపెట్టింది. ఈ క్రమంలో 100 టీఎంసీల నీరు వృథాగా వెళ్లిపోయింది. గోదావరిలోకి వదిలిన నీటిని జాగ్రత్తగా పంపిణీచేసి, ప్రాజెక్టు పరిధిలో ఉన్న 2,000కు పైగా చెరువులను నింపుకునేందుకు అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రభుత్వం పనిచేయకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. రాష్ట్రంలోని సర్కార్, ప్రస్తుత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ 285 టీఎంసీల నీరు వస్తే, 104 టీఎంసీల నీటిని గోదావరిలోకి వదిలేశారు. నిరుడు జూన్, జూలైలో ప్రాజెక్టు నుంచి నీటిని బయటకు వదిలిపెట్టనే లేదు. ఈఏడాది వర్షాలు బాగాకురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండాయి. ఫలితంగా వానాకాలంలో రికార్డుస్థాయిలో 160 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం దిగుబడి వచ్చింది. యాసంగిలోనూ 56 లక్షల ఎకరాల్లో వరి, మరో 7లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలనే దానిపై ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా వ్యవసాయశాఖ అమలు చేయలేదు. రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 340 టీఎంసీలకు పైగా నీటి నిల్వలున్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. కానీ వాటిలో 150 టీఎంసీలు డెడ్‌స్టోరేజీ పోగా, మరో 190 టీఎంసీలకుపైగా నీరు అందుబాటులో ఉందన్నారు. తాగునీటి అవసరాలను మినహాయించి మిగిలిన నీటిని సకాలంలో విడుదల చేసి చెరువులు నింపినట్లయితే పంటలు ఎండిపోయే దుస్థితి తలెత్తేది కాదని రైతులు భావిస్తున్నారు. నెల రోజుల్లో పంటలు కోతకు వస్తున్న తరుణంలో పొలాలకు నీరందక ఎండుతున్నాయి. ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే' అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నీటిని అందించి, పంట దిగుబడి పెంచి, రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా ముందడుగు వేయాలని రైతులు ఆశిస్తున్నారు. ●



## లోయలో పడిన ఐఐటి విద్యార్థుల బస్సు

**గ్యాంగ్‌టక్, మార్చి 16:** ఐఐటి విద్యార్థులతో వెళుతున్న బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి లోయలోకి పడిపోయింది. ఘాట్‌రోడ్డులో వెళుతున్న బస్సు డ్రైవర్ అదుపు తప్పడంతో లోయలోకి దూసుకునిపోయిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో పదిమంది గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సిక్కింలోని మంగన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి 9.30 గంటలసమయంలోఐఐటి ధన్‌బాద్ విద్యార్థులతో వెళుతున్న బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దారా అటవీ ప్రాంతంలోని పక్షేవ్ సమీపంలో ఆ బస్సు ప్రమాదానికి గురైంది. వంద అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. బస్సు ప్రమాదం వెతలిసిన వెంటనే పోలీసులు,భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలుచేపట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌సహా పదిమంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన విద్యార్థుల్లో నలుగురు మహిళలు ఉన్నారు. మరోముగ్గురి పరిస్థితి విషమంగా మారడంతో గ్యాంగ్‌టక్‌లోని ఆసుపత్రికి తరలించామని చెప్పారు. మిగిలిన విద్యార్థులకు మంగన్‌లోని ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## బికెయు నేతకు తృటిలో తప్పిన ప్రాణాపాయం

**ముజఫరానగర్, మార్చి 16:** భారతీయ కిసాన్‌యూనియన్ (బికెయు) జాతీయ ప్రతినిధి రాకేష్ తికాయత్‌కు తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో ప్రయాణిస్తున్న సమయంలో ఆయన కారును అడవిజంతువు (నీల్‌గాయ్) ఢీకొట్టింది. మీర్‌పుర్‌బైపాస్‌లో వెళుతున్న సమయంలో అకస్మాత్తుగా వచ్చిన అడవిజంతువు తన వాహనాన్ని ఢీకొట్టిందని తికాయిత్ చెప్పారు. సీటు బెల్టు ధరించి ఉండటంతో ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. తన భద్రతా సిబ్బందిలో ఒకరు గాయపడ్డారనిచెప్పారు. వీరు ప్రయాణిస్తున్న కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసం అయింది.ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే యూపి మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్, ముజఫర్‌నగర్ ఎంపి హరీంద్రసింగ్ మాలిక్‌లు తికాయత్ నివాసానికివెళ్లి ఆయన్ను పరామర్శించారు.



## భారత్‌లో న్యూజిలాండ్ పిఎం

### 5 రోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 16:** ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా న్యూజిలాండ్‌ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ భారత్‌లో పర్యటనకు విచ్చేసారు. ఐదు రోజులపర్యటనలో ఆయన కీలక సమావేశాలు, ద్వైపాక్షిక భేటీలు నిర్వహించనున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. రెండుదేశాలమధ్య కొనసాగుతున్న సుదీర్ఘ సంబంధాలను మరింతగా బలోపేతం చేసుకునేదిశగా లక్సన్ సమావేశాలు ఉంటాయని విదేశాంగశాఖ వెల్లడించింది. ప్రధాని లక్సన్‌తో పాటు ఉన్నతస్థాయి బృందం సీనియర్ అధికారులు, మంత్రులు, బిజినెస్ లీడర్లు, మీడియా ప్రతినిధులు, న్యూజిలాండ్‌లోని భారత సంతతి ప్రతినిధులు కూడా ఉన్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. 17వ తేదీ న్యూజిలాండ్ ప్రధాని రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తారు. ఆ తర్వాత ప్రధాని మోడీ ఆధ్వర్యంలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి గౌరవార్థం విందు ఏర్పాటుచేసారు. 17వ తేదీ న్యూఢిల్లీలోజరిగే పదో రైజినా డైలాగ్ సదసుసకు ముఖ్య అతిథిగా లక్సన్ హాజరయి కీలక ప్రసంగంచేస్తారు. కేవలం భారత్‌కే పరిమితం కాకుండా ఇండోపసిఫిక్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, సవాళ్లపైనా కూడా వీరిద్దరిమధ్య చర్చకు వస్తాయని విదేశాంగశాఖ వివరించింది. ఇక 19, 20 తేదీల్లో న్యూజిలాండ్‌ప్రధాని ముంబయికి వెళతారు. అక్కడ భారతీయ బిజినెస్ లీడర్లు, ప్రతినిధులతో సమావేశం అవుతారు. రెండుదేశాలమధ్య పటిష్టంగా కొనసాగుతున్న ఆర్థిక సహకారం మరింత పెంచుకునేదిశగా ఆయన చర్చలు ఉంటాయి. న్యూజిలాండ్‌లో పెట్టుబడుల అవకాశాలన కూడా ఈ సందర్భంగా భారత పారిశ్రామికవేత్తలకు వివరిస్తారు.

# సునీతా విలియమ్స్ 19న భూమిపైకి రాక



**న్యూయార్క్, మార్చి 16:** అంతర్జాతీయ అంతరిక్షకేంద్రం ఐఎస్ఎస్‌లోనే తొమ్మిది నెలలుగా చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్‌విల్మోర్‌లు త్వరలోనే భూమ్మీదకు వచ్చేందుకు మార్గం ఏర్పడింది. వారిని తిరిగి తీసుకొచ్చేందుకు నాసా స్పేస్ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ-10 మిషన్ ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానం అయింది. ఆదివారం ఉదయం 9.37 గంటలకు ఈప్రక్రియ జరిగిందని నాసా వెల్లడించింది. ఇందుకు సంబంధించిన విడియోను కూడా స్పేస్ఎక్స్ విడుదలచేసింది. సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ స్థానంలో తాజాగా అక్కడికి వెళ్లిన నలుగురు వ్యోమగాములు పనిచేయనున్నారు. క్రూడ్రాగన్ వ్యోమనౌక శనివారం తెల్లవారుజామున 4.33 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రంనుంచి ప్రయాణం మొదలుపెట్టింది. క్రూ-10 మిషన్‌లోభాగంగా స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ దీన్ని నింగిలోకి మోసుకెళ్లింది.

ఇందులో అమెరికాకు చెందిన ఆన్ మెక్ క్లెయిన్, నికోల్ ఆయర్స్, జపాన్ వ్యోమగామి టకకుయాఒనిషి, రష్యాకు చెందిన కిరిల్‌పెస్కోవ్‌లు ఐఎస్ఎస్‌కు చేరారు. వీరికి సునీత విల్మోర్‌లు స్వాగతం పలికారు. టెస్ట్‌మిషన్‌కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్‌లు 2024 జూన్5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిదిరోజుల తర్వాత వారుభూమికి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ థ్రస్టర్స్ మూసుకు పోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈనౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరునాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీనితో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబరు 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది అప్పటినుంచి సునీత్, విల్‌మోర్‌లు అంతరిక్షంలోనే ఉండిపోయారు. తిరిగి ఇపుడు ఈనెల 19,20 తేదీలనాటికి వారు క్రూ-10 క్యాప్సూల్‌లోనే తిరిగి భూమికి రానున్నారు.

## వందేమాతరం పాడిన చిన్నారికి కేంద్రమంత్రి గిటార్ బహూకరణ!



**న్యూఢిల్లీ, మార్చి 16:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో మిజోరాంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ సమయంలో ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్డుహోమి హ్నామ్తే వందేమాతరాన్ని పాడింది. ఆ చిన్నారిని అభినందిస్తూ గిటాను బహుమతిగా ఇచ్చారు. భారతదేశంపై ప్రేమ మనల్ని ఏకం చేసింది. నేను అద్భుతమైన చిన్నారి ఎస్తేర్ వందేమాతరాన్ని పాడి నా హృదయాన్ని కదిలించింది.

ఏడేళ్ల చిన్నారికి భారతమాతపై ఉన్న ప్రేమ తన పాటలో కనిపించింది అని షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ పాట వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. ఎస్తేర్ 2020లో మా తుజే సలామ్ పాట వీడియోతో అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమె అనేక అవార్డులను అందుకుంది. ఈ సందర్భంగా మిజోరాం ప్రజలనుద్దేశించి షా మాట్లాడారు. అస్సాం రైఫిల్స్ ప్రధాని కార్యాలయాన్ని సెంట్రల్ ఐజ్వాల్ నుంచి జోఖావ్‌సాంగ్‌కు మార్చడం రాష్ట్ర అభివృద్ధిపై కేంద్ర నిబద్ధతను చాటుతుందన్నారు. ఈ చర్య కేవలం పరిపాలనాపరమైన నిర్ణయం మాత్రమే కాదని, మిజో ప్రజలపై ప్రభుత్వం చూపిస్తున్న బాధ్యతలకు ప్రతీకగా పేర్కొన్నారు. పర్యాటకం, సాంకేతికత, వ్యవసాయం, వ్యవస్థాపకతతో సహా వివిధ రంగాలలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## యెమెన్‌లో హౌతీలపై అమెరికా దాడులు

### 34 మంది మృతి



**సనా, మార్చి 16:** యెమెన్‌లోని హౌతీలపై అమెరికాలోని ట్రంప్ సర్కారు సైనిక చర్యను మొదలుపెట్టింది. ఎర్ర సముద్రంలో వాణిజ్యనౌకలే లక్ష్యంగా దాడులుచేస్తున్న యెమెన్ తిరుగుబాటుదళాలకు ఇక అమెరికా చుక్కలు చూపిస్తోంది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్‌బైదా, రాడాలే లక్ష్యంగా దాడులు కొనసాగించింది. ఇప్పటివరకూ 34 మంది మృతిచెందారని, 101 మంది గాయపడినట్లు హౌతీ ఆరోపించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువ ఉన్నట్లు హౌతీ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా నౌకలు, విమానాలపై హౌతీలు దాడులుచేయడాన్ని సహించేదిలేదని యుఎస్ సెంట్రల్‌కమాండ్ వెల్లడించింది. అగ్రరాజ్యం దాడులను హౌతీ పొలిటికల్ బ్యూరో యుద్ధనేరంగా పేర్కొంది. యెమెన్ దళాలు ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది. తిరుగుబాటుదారులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ధ్వజమెత్తారు. హౌతీలు మీకు మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులు వెంటనే ఆపేయాలి ఊహించని పరిణామాలు ఎదుర్కొంటారు అని ఆయన ట్రూత్‌సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య,యుద్ధనౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఆపేశక్తి ఏ ఉగ్రశక్తికీ లేదన్నారు. హౌతీలకు మద్దతివ్వడాన్ని నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు. వారి చర్యలకు ఇకపై దాడులు జరిగితే అందుకు ఇరాన్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేసారు. కాగా అమెరికా దాడులతో సనా పరిసర ప్రాంతాల్లోభూమి కంపించింది. దీనితో అందరూ భూకంపం వచ్చిందని భయాందోళన చెందారు.

## మోస్ట్‌వాంటెడ్ లష్కరేచీఫ్ సన్నిహితుడు హతం

**జీలం(పాకిస్థాన్), మార్చి 16:** పాకిస్థాన్ కేంద్రంగా జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రకార్యకలాపాలు కొనసాగిస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాది అబూఖతల్ హతయ్యాడు. శనివారంరాత్రి పాకిస్థాన్‌లోని జీలంలో ఆతడు తన భద్రతా సిబ్బందితో కలిసి వెళుతుండగా గుర్తుతెలీని వ్యక్తులు ఒక్కసారిగా కాల్పులుజరిపారు. 15-20 రౌండ్లు ఫైరింగ్‌చేయడంతో ఖతాల్ సహా సిబ్బందిలో ఒకరు మృతిచెందారు.

మరొకరికి తీవ్రస్థాయి బుల్లెట్ గాయాలయ్యాయి. జీలం ప్రాంతంలోని దీనా పంజాబ్ యూనివర్సిటీ సమీపంలో ఈ దాడిజరిగింది. 26/11 ముంబయి దాడులకు సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్‌కు ఖతాల్ సన్నిహితుడు జమ్ముకాశ్మీర్‌లోని రియాసీలో యాత్రీకుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిలో ఖతల్ కీలకపాత్రపోషించాడు. అంతేకాకుండా 2023 రాజౌరిలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి ఎన్ఐఎ ఛార్జిషీట్‌లో ఆతడిపేరుకూడా ఉంది. వీరంతా సాధారణ పౌరులు,భద్రతా సిబ్బందే లక్ష్యంగా పలుదాడులుచేసారు.ఈ దాడుల్లో ఇద్దరుచిన్నారులతోసహా ఏడుగురుచనిపోయారు. అనేకమంది గాయాలపాలయ్యారు. జమ్ముకాశ్మీర్‌లోనిరియాసీ జిల్లాలో శివఖోరి ఆలయంనుంచి భక్తులతో వస్తున్న బస్సుపై జరిపిన దాడిలో అబుఖతల్ కీలకపాత్రపోషించాడు. ఆతడి నేతృత్వంలో ఈ దాడికి పథకరచనజరిగిందనిఎన్ఐఎ కూడా దర్యాప్తులో వెల్లడించింది.

## అమెరికాను వణికిస్తున్న భీకర తుపానులు



**వాషింగ్టన్, మార్చి 16:** అగ్రరాజ్యం అమెరికాను భీకర తుపానులు వణికిస్తున్నాయి. పెద్ద ఎత్తున టోర్నెడోలు విరుచుకుపడుతున్నాయి. బలమైన గాలుల కారణంగా అనేక ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఈ తుపాను ధాటికి అమెరికా వ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. మిస్సోరిలోని బేకర్స్ ఫీల్డ్‌లో టోర్నెడో కారణంగా 12 మంది మృతిచెందారు. ఆర్కన్సాస్ రాష్ట్రంలోని ఇండిపెండెన్స్ కౌంటీలో ముగ్గురు చనిపోయారు. ఎనిమిది కౌంటీల్లో 50 మందికిపైగా గాయపడినట్లు ఆర్కాన్సాస్ అధికారులు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 కౌంటీల్లో భారీగా ఆస్తినష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. అనేక ఇళ్లు ధ్వంసం అయినట్లు చెప్పారు. విద్యుత్ లైన్లు, చెట్లు కూలిపోయాయయని పబ్లిక్‌సేఫ్టీ విభాగం వెల్లడించింది. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తానుమాట్లాడానని ప్రజల రక్షణకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు చెప్పారు. టెక్సాస్ పాన్ హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో దుమ్ముతుపాను కారణంగా జరిగిన కారుప్రమాదాల్లో ఏడుగురు చనిపోయారు. మరొకరు మిసిసిపీలో చనిపోయారు. అమెరికా మొత్తంగా బలమైన గాలులు ప్రభావంవల్ల అనేక ప్రాంతాల్లో చనిపోయిన వారి సంఘటనలు ఎక్కువ ఉన్నాయి. 100కిపైగా అడవుల్లో మంటలు చెలరేగినట్లు తేలింది. ముందురోజు సంభవించిన టోర్నెడోల కారణంగా తూర్పు లూసియానా, మిసిసిపీ, అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా, పాన్‌హ్యాండిల్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని అందులోకొన్ని ప్రమాదకరస్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలుచేసింది. టెక్సాస్, కన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు.



## పాక్ మిలిటరీకాన్వాయ్‌పై బిఎల్ఎ ఆత్మాహుతి దాడి

### 90 మందిని హతమార్చామన్న బిఎల్ఎ


### ఏడుగురుసైనికులు చనిపోయినట్లు అధికారిక ప్రకటన

**క్వెట్టా, మార్చి 16:** పాకిస్థాన్‌లో మిలిటరీక ఆన్వాయ్‌పై దాడి జరిగింది. క్వెట్టానుంచి టఫ్తాన్ వెళుతున్న మార్గంలో ఈ దాడిజరిగిందని అధికారులు వివరించారు. ఈ దాడిలో ఏడుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 21 మంది గాయపడినట్లు వెల్లడించారు. క్వెట్టానుంచి టఫ్తాన్‌కు వెళుతున్న భద్రతా దళాల కాన్వాయ్‌పై బలూచిస్తాన్‌లోని నోష్కిలో దాడ జరిగింది. ఏడు బస్సులు రెండు వాహనాలతో కూడిన కాన్వాయ్‌ను లక్ష్యంగాచేసుకుని దాడికి పాల్పడ్డారు. ఒక బస్సును ఐఇడిలతో నిండిన వాహనం ఢీకొట్టింది. ఆత్మాహుతి దాడి అవుతుందని పాక్ అధికారి తెలిపారు. ఈ దాడికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించింది. తమ దాడిలో 90 మంది పాక్ సైనికసిబ్బంది మరణించినట్లు ప్రకటించింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీకిచెందిన ఫిదాయీ యూనిట్ మజీద్ బ్రిగేడ్ కొన్ని గంటలక్రితం నోష్కి సమీపంలోని పాక్ మిలిటరీ కాన్వాయ్‌ను లక్ష్యంగాచేసుకుంది. దానిలో ఎనిమిది బస్సులున్నాయి. పేలుడు వల్ల ఒక వాహణం పూర్తిగా ధ్వంసం అయింది దాడి జరిగిన వెంటనే బిఎల్ఏకి చెందిన ఫతే స్క్వాడ్ ముందుకు సాగి మరో బస్సును చుట్టుముట్టింది. అందులోని సైనికులను హతమార్చింది. మొత్తం శతృవుల మరణాల సంఖ్య 90కి చేరిందని బిఎల్ఎల ప్రకటించింది. ఐదురోజులక్రితమే బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్‌చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రైలులో 400 మందికిపైగా ప్రయాణీకులున్నారు. వారందరినీ బందీలుగా మార్చి పలువురిని చంపేశారు. జాఫర్ ఎక్స్‌ప్రెస్ నుంచి బందీలుగా అదుపులోకి తీసుకున్న 214 మంది పాక్ సైనికులను హతమార్చినట్లు బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. ఈ ఘటన జరిగిన రెండురోజులకే మళ్లీ పాకిస్థాన్‌లో మిలిటరీ కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డారు.

## ఈజిప్టులో హౌతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన క్షిపణి

**న్యూఢిల్లీ, మార్చి 16:** హౌతీ తిరుగుబాటుదారులపై అమెరికా ఉక్కుపాదం మోపిన విషయం తెలిసిందే. యెమెన్‌లో చేపట్టిన దాడుల్లో 30 మందికిపైగా మృతి చెందారు. ఇదే సమయంలో హూతీలు ప్రయోగించినట్లు భావిస్తున్న ఓ క్షిపణి ఈజిప్టును తాకినట్లు తెలుస్తోంది. సినాయ్ ద్వీపకల్పంలోని తీరప్రాంత నగరమైన శర్మ్ ఎల్ షేక్‌కు సమీపంలో పడింది. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. అయితే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ క్షిపణిని ప్రయోగించారా? అనేఅంశంపై ఐడిఎఫ్ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌పై తమ దాడులను పునః ప్రారంభిస్తామని ఇటీవల హౌతీలు ప్రకటించిన నేపథ్యంలో టెల్‌అవీవ్ ఇప్పటికే అప్రమత్తమైంది. డ్రోన్, క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. హౌతీలకు సమయం దగ్గరపడిందంటూ వారికి మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఇరాన్‌ను హెచ్చరించారు. వారి చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. హౌతీల దాడుల్లో తమ దేశానికి ఎటువంటి ప్రమేయం లేదని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ చీఫ్ జనరల్ హుస్సేన్ సలామీ స్పష్టం చేశారు. మిలిటెంట్ గ్రూపుల విధానాల రూపకల్పన విషయంలో తమ పాత్రేమీ లేదన్నారు. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రిఅబ్బాస్ అరఘ్చి స్పందిస్తూ హౌతీలపై అమెరికా దాడులను నిలిపివేయాలన్నారు. తమ విదేశాంగ విధానాలను అమెరికా నిర్దేశించలేదన్నారు. ఇక అగ్రరాజ్య దాడులను హౌతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా పేర్కొంది.

## నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం 50 మందికిపైగా సజీవదహనం



**స్కోప్జే, మార్చి 16:** నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. 50 మందికిపైగా సజీవదహనం అయ్యారు. వందమందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది యువతేనని అధికారులు తెలిపారు ఆగ్నేయ ఐరోపా దేశం అయిన నార్త్ మెసిడోనియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజధాని స్కోప్జేకు వంద కిలోమీటర్ల దూరంలో ఉనన కోకానిలోని పల్స్ నైట్‌క్లబ్‌లో ఆదివారం రాత్రిమ్యూజిక్ కన్సర్ట్ జరిగింది. ఆ దేశంలోని ప్రసిద్ధ హిప్‌హాప్ జంట డిఎన్‌కే నిర్వహించిన సంగీత కచేరికి 1500 మందికిపైగా వచ్చారు. అర్ధరాత్రివేళ ఆ నైట్‌క్లబ్‌లోప్రమాదంజరిగింది. ప్రేక్షకుల్లో ఎవరో బాణాసంచాల కాల్చడంతో చెలరేగిన మంటలు బిల్డింగ్ మొత్తం వ్యాపించాయి. దీనితో జనం భయాందోళనతో బయటకు పరుగులుతీసారు. మంటల్లో కాలి కొందరు, తొక్కిసలాటలో మరికొందరు మరణించారు. 51 మంది మరణించగా మరో వందమంది గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఉత్తర మసిడోనియా ప్రధాన మంత్రి హ్రిస్టిజన్ మమికోస్కి ఈసంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు.

కష్టమైన విచారకరమైన రోజని వ్యాఖ్యానించారు. చాలామంది యువకుల ప్రాణనష్టం పూడ్చలేనిదని బాధిత కుటుంబాలుప్రియమైన వారుస్నేహితుల బాధ వెలకట్టలేనిదని ఎక్స్‌లో వెల్లడించారు. కాగా నైట్‌క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన విడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

## గ్వాలియర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

### రోగులను రక్షించిన సిబ్బంది, ఎటువంటి ప్రాణనష్టం లేదన్న అధికారులు

**భోపాల్, మార్చి 16:** ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఇంటెన్సివల్ కేర్ యూనిట్‌లోని ఎసిలో మంటలు చెలరేగాయి. గమనించిన సెక్యూరిటీ గార్డులు, వైద్యసిబ్బంది అప్రమత్తమయ్యారు. ఐసియుతోపాటు అన్ని వార్డుల్లో ఉన్న సుమారు 200 మంది రోగులను రక్షించారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. గజ్రా రాజామెడికల్ కాలేజీలో భాగమైన కమలారాజా హాస్పిటల్‌లో అదివారం తెల్లవాజామున 1 గంట సమయంలో అగ్నిప్రమాదం జరిగింది.

గైనకాలజీ విభాగంలోని ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌లోని ఎయిర్ కండిషనర్‌లో మంటలు చెలరేగాయి. కాగా, మంటలు పొగలు గమనించిన ఆసుపత్రి గార్డులు, సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. కిటీకిలు పగులగొట్టి ఐసియులోని 13 మంది రోగులను బయటకు తెచ్చారు. అలాగే అన్ని వార్డులతో సహా సుమారు 200 మంది రోగులను సురక్షిత ప్రాంతానికి చేర్చారు.

మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వారిని తరలించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న అగ్నిప్రమాదక సిబ్బంది ఆ ఆసుపత్రికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

### బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన
# మరో యూ ట్యూబర్‌పై కేసు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్న యూ ట్యూబర్లపై పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే పలువురు యూ ట్యూబర్లపై కేసులు నమోదు కాగా తాజాగా మరో యూ ట్యూబర్ హర్షసాయిపై సైబరా బాద్‌లో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు కేసు నమో దయ్యింది. ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేసిన ఫిర్యాదు మేరకు హర్షసాయిపై కేసు నమోదయ్యింది. బెట్టింగ్ యాప్స్‌ను హర్షసాయి ప్రమోట్ చేయడంతో పాటు ఇది తప్పు మి కాదని, తన వృత్తిలో భాగమని సదరు యూ ట్యూబర్ చెప్పడంతో సజ్జనార్ ఇదే విషయాన్ని సైబరాబాద్ పోలీసుల దృష్టికి తేవడంతో వారు కేసు నమోదు చేశా రు. హర్షసాయి నార్సింగిలో ఉంటుండడంతో అతనిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇతనిపై ఇప్పటికే అత్యా చారం కేసు ఉండడం గమనార్హం.

# బూతులకు రాయబారి కెసిఆర్
## రైతురుణమాఫీ హరీష్‌రావు కళ్లకు కనపడటంలేదా?
### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త:** బూతులకు అంబాసిడార్ కెసిఆర్, తెలంగాణ ఉద్యమ సమ యంలో కెసిఆర్ ఎలా దూషించారో అందరికి తెలుసు అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సిఎల్పిలో ఆదివారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రిని పట్టుకొని రండ అన్న చరిత్ర కెసిఆర్‌ది అని నెమరేసు కున్నారు. కెసిఆర్ దూషణలు హరీష్‌రావుకు వినిపించట్లేదా ఉన్నాయా అని బీర్ల ఐలయ్య నిలదీశారు. అరడుగులు పెరిగినా హరీష్‌రావుకు దిమాక్ పెరగలేదు. అధికారం కోల్పోయాక బిఆర్ఎస్ నాయకులు పిచ్చెక్కి మాట్లాడుతు న్నారు. మాజీ మంత్రి హరీష్‌రావుకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఉందా అని ప్రశ్నించారు. హరీష్‌రావుకు కండకావరంతో బలుపెక్కి తోలు మందమెక్కి మా సిఎంపై మాట్లాడుతున్నాడు అని ఐలయ్య విమర్శించారు. హరీష్‌రావు నోరును యసిడ్డిక కడుగుతాం జాగ్రత్త అని హెచ్చరించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచెత్తింది కెసిఆర్ కాదా అని నిల దీశారు. బిఆర్ఎస్ చేసిన అప్పులు తప్పులను మా సిఎం సరిదిద్దుతున్నారు అని చెప్పారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్దిని మా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తున్నాం అని వివరించారు. మహిళలు, రైతులు, యువతకు కాంగ్రెస్ పెద్దపీట వేస్తున్న దని అన్నారు. హరీష్‌రావుకు రైతు రుణమాఫీ నీ కళ్లకు కనపడటంలేదా అని ప్రశ్నించారు. రేవం త్‌రెడ్డి పాలనను చూసి ఓర్వలేక మతిభ్రమించి హరీష్‌రావు మాట్లాడుతున్నాడు అని అన్నారు. మా సిఎం పైన మరోసారి మాట్లాడితే సహిం చం అని అన్నారు.

# రుణమాఫి రైతులకు తెలుసు
## బూతు పురాణానికి పేటెంట్ మీ మామ కెసిఆర్‌దే:
### భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త:** రుణమాఫి రైతులకు తెలుసు హరీష్‌రావు మీరు అదే అం శాన్ని పదేపదే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డిని సవాళ్లు విసరడం మానుకో అని భువ నగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు చెప్పారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మేం ఎన్ని వేల ఉద్యోగాలు ఇచ్చా మో యువతకు తెలుసు 24లక్షల మంది రైతు లకు రుణమాఫి చేశామని ఆయన ప్రకటించారు. మీ మామ కెసిఆర్ మాట్లాడితే నీతులు ఎదుటి వాళ్ళు మాట్లాడితే బూతులా, హరీశరావుగా బూతు పురాణానికి పేటెంట్ హక్కు అంటూ ఉంటే అది మీ మామ కెసిఆర్‌కు మాత్రమే ఉం టుంది అని హరీష్‌రావు నుద్దేశించి కిరణ్‌కు మార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పది సం వత్సరాలు ముఖ్యమంత్రి హోదాలో ఉండి మీ మామ కెసిఆర్ మాట్లాడిన బూతులు ఒక పుస్త కమే రాసి ఉండొచ్చు అని అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజాపాలనను అందిస్తు న్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై గాలి మాటలు మాట్లాడటం తగదని అన్నారు. తెలంగాణ ప్రజ లు రానున్న రోజుల్లో మీపైన ఉండరని అగ్గి పెట్టరావు గుర్తుంచుకోవాలని అన్నారు. ఇకనైనా హరీష్‌రావు చిల్లరమల్లర రాజకీయాలు మాటలు బంద్ చేసుకో అని హితవుచెప్పారు. మాప్రభు త్వం ఇచ్చే ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై ప్రజ లకు తప్పుడు లెక్కలు చెప్పి మోసం చేయవద్దని అన్నారు.

# ఢిల్లీ టూర్ నన్ను పూర్తిగా మార్చేసింది..
## సంగారెడ్డి అభివృద్ధి, సినిమాపై దృష్టిపెడతా
### కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త:** ఢిల్లీ టూర్ నన్ను పూర్తిగా మార్చేసింది, దీని పరిణామాలు ఎటు పోతాయో నాకు తెలియదు,సంగారెడ్డి అభివృద్ధి సినిమాపై దృష్టిపెడతా అని కాంగ్రెస్ వర్కింగ్‌ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఎక్కువ నిధులు సంగారెడ్డికి తీసుకురావడంపైనే దృష్టి ప్రయత్నం చేస్తా ప్రస్తుతం రాష్ట్రపార్టీలో నా అవసరంలేదు అని ఆయన ఖరాఖండిగా చెప్పారు. ఉగాదికి నా సినిమా షూటింగ్ ప్రారంభమవు తోంది. సంగారెడ్డికి మెగిలయ్య 18 ఏళ్లక్రితం రాసిన పాటను విడుదలచేస్తాం అని జగ్గారెడ్డి వెల్లడించారు."ఏ వార్ ఆఫ్ లవ్ " సినిమాలో మున్సిపల్ చైర్మన్‌గా ఎలా అయ్యానోనదే చూపి స్తాం అంతేకాదు విద్యార్థినేతగా కౌన్సిలర్‌గా నా రోల్ వెండితెరపై ప్రజలకు పరిచయం చేసేలా ఉంటుందని ఆయన వివరించారు. లవ్ ఫ్యాక్షన్, ఎమోషన్, పొలిటికల్ సినిమాగా ఉండబోతుంది. 'ఏవార్ ఆఫ్ లవ్' క్యాప్షన్ డైరెక్టర్ ముందే నిర్ణ యించుకొన్నారు. నాకథకు,లవ్‌కు సంబంధం లేదు. కథచెప్పే క్రమంలో స్టార్టింగ్ అంతా డైరెక్టర్ చెప్పారు. మిగతా అంతా నా లైఫ్‌లో జరిగిన కొన్ని విషయాలు చెప్పా కొన్ని విషయాల్లో డైరెక్టర్ కన్విన్స్ అయ్యారు. నేను సినిమాల్లో వెళ్తున్నానని ఢిల్లీలో టూర్ పరిశీలించారు. నా రాజకీ యానికి సంబంధంలేదని నేను రాజకీయాల్లో ఉన్నా సినిమా చేస్తా కొత్తగా రాజకీయాల్లో అడాప్షన్ తీసుకొనేదేమి లేదు అని జగ్గారెడ్డి వివరించారు. గత మూడునెల క్రితమే డైరెక్టర్ రామానుజం తనకు చూపిన ఫోటో చూసి కనెక్ట్ అయ్యానని ఆయన చెప్పుకొచ్చారు. 2013 నుంచి తనలాంటి వ్యక్తి కోసం చూస్తున్నానని టైం ఇస్తారా అని డైరెక్టర్ అడుగుతానే టైం ఇచ్చినేదే మోసుకున్నాను అని అన్నారు. కానీ ఆ తరువాత డైరెక్టర్ చూపెట్టిన ఫోటో చూసి ఇది ఖచ్చితంగా చేయాలని డిసైడ్ అయ్యా అని జగ్గారెడ్డి చెప్పారు.



ఆదివారం పెద్దాపూర్ గ్రామంలో జరిగిన మల్లన్న స్వామి బోనాల జాతర ఉత్సవం

## ఘనంగా మల్లన్న బోనాలు
# అరవై వేల బోనాలతో మొక్కులు చెల్లింపు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర ఉత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు ఉపవాస దీక్షలుబూని నియమనిష్టలతో వండిన బోనాలను స్వామి వారికి సమర్పించి,మొక్కులు చెల్లిం చుకున్నారు. సాయంత్రం ఒకే సారి సుమారు 60 వేలకు పైగా భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. అనంతరం మల్లన్నకు బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. గొర్రెపిల్లలను, బెల్లంను మల్లన్న స్వామికి కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతురా జులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు ఆక ట్టుకున్నాయి. బోనాల అనంతరం రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. జాతర ఉత్స వంలో భాగంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, తదితర ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా.. మెటుపల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో కోరుట్ల సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సాగు, తాగు నీరు,విద్యుత్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు
## అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మార్చి 16:** జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ నీటిపారుదల విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదునుండే ఏర్పాట్లు చేసుకోవాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కాగా వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు ,ఏఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకు రాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి స్పందించారు. నెలలోపు ఈ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సహించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు ,తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు , అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. అదే సమయంలో విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, గ్రామాలలో ఎలాంటి కోతలు ఉండవద్దని, ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, 15 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన,మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపన, అలాగే ఇతర ముఖ్యమైన కార్య క్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డిఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ ,ఎస్ఎల్బీసీ హై లెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యు త్తు, తదితర అంశాలపై వివరాలను మంత్రికి తెలియజేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్, మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలి: జస్టిస్ సుదర్శన్ రెడ్డి
## ప్రభుత్వం ప్రత్యేక మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి:
### ఎమ్మెల్సీ కోదండరాం, సిపిఐ నేత చాడ వెంకట్‌రెడ్డి




ఆదివారం జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలని, భావ ప్రకటనకు మాత్రమే స్వేచ్ఛ ఉంది తప్ప బూతుకు స్వేచ్ఛ లేదని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రజాక్షేత్రంలో లేని ముఖ్యమంత్రి కుటుంబంలోని మహిళలను బండబూతులు తిట్టడం స్వేచ్ఛ కిందికి రాదన్నారు. ఈమేరకు ఆదివారం తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా..? అనే అంశంపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టీయూజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎం రహమాన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సోషల్ మీడియాలో జరుగుతున్న అభ్యంతరకర అంశాలపై విస్తృతంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భిన్నంగా ఆలోచించేవారికి స్వేచ్ఛ అవసరమని అభిప్రాయపడ్డారు. అయితే అసభ్యంగా మాట్లా డటం ఏ సంస్కృతిలోనూ లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పరిస్థితి చూడలేదని కాబట్టి స్వేచ్ఛను ప్రభుత్వాల చేతిలో పెట్టకుండా స్వీయ నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. బూతు భాషా ప్రయోగం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సమాజానికి ఉపయుక్తమయ్యే అంశాలు కూడా ఉన్నాయని, అయితే కొందరి వల్ల అది పక్కదారి పట్టి మీడియా విలువలను దిగజారుస్తోందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు సూచించారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ సోషల్ మీడియాను సరిగ్గా వాడకుంటే చివరకు మనకే ఇబ్బందులొస్తాయని హెచ్చరించారు. సీపీఐ మాజీ శాసన సభా పక్షనేత చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కువగా ఫేక్ న్యూస్ వేగంగా వ్యాపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, పీఓడబ్ల్యూ సంధ్య, మహిళా జర్నలిస్టు తులసీచంద్, కరుణాకర్ దేశాయ్, సొగరాబేగం, సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్, జస్ట్ యూనియన్ కన్వీనర్ రమణ, టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపు న్నయ్య, రఫీ, ప్రకాశ్, టీయూజేఎస్ ఉపాధ్య క్షులు పసునూరి రవీందర్, టి రమేష్‌బాబు సహా వివిధ సంస్థలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడుగా గుండు లక్ష్మణ్
## ఏకగ్రీవంగా ఎన్నుకున్న 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా గుండు లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొన్నటి వరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న పింగిలి శ్రీపాల్ రెడ్డి, గత నెల 27న జరిగిన నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గుండు లక్ష్మణ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి తెలిపారు. 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శుల సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో గుండు లక్ష్మణ్‌ని రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుండు లక్ష్మణ్ గతంలో సంఘ ప్రధాన కార్యదర్శిగా, సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

రాష్ట్ర సంఘ అధ్యక్షు నిగా ఎన్నికైన గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సేవలందించే అవకాశం తనకు కల్పించినందుకు రాష్ట్ర సంఘానికి.. తనను ఎన్నుకున్న 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.

# గ్రూప్1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి
## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో గ్రూప్ అభ్యర్థుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి16:** గ్రూప్1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనె త్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్1,2,3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యం లో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతిని ధులు ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అం శాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేక పోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నా రని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్ కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావిం చారు. అదే విధంగా, ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్ వ్యాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ సత్య, విద్యార్థి సంఘాల జేఏసీ నాయ కులు డా.ఎల్చాల దత్తాత్రేయ, కేయూ నుండి శరత్ గౌడ్, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కలిసిన గ్రూప్-1 అభ్యర్థులు



# ఇఫ్తార్ విందులో టిపిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్
## హాజరైన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్

**హైదరాబాద్,మార్చి 16,ప్రభాతవార్త:** రంజాన్ పవిత్రమాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాసదీక్ష విరమణ తరువాత జరిగే ఇఫ్తార్ విందులో ఆదివారం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. టిపిసిసి జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగిన ఈ విందుకు ప్రభు త్వ సలహాదారు షబ్బీర్ అలీ కూడా హాజరైనారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేషన్ చైర్మన్‌లు, డిసిసి అధ్యక్షులు ఇతర పార్టీ నాయకులు కూడ ఖాజామెన్షన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన విందుకు హాజరైనారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ మతం మనిషిలో మానవీయ విలువలు పెంపొందించే ఒక మార్గం అని అన్నారు. ప్రభుత్వం రంజాన్ పండుగ సం దర్భంగా ముస్లిం మతస్తులకు ఆచార సాంప్ర దాయాలు పాటించడానికి సరళీకృత కాలనిర్ణయ పట్టిక ఈ నెల రోజులు ప్రత్యేకంగా అమలు చేస్తున్నదని వివరించారు.

# కొత్తపల్లి శివారులో మహిళ దారుణ హత్య

**కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:** కొత్తపల్లి మండల కేంద్రం శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపం లో మహిళ దారుణ హత్యకు గురైంది. కాల్వ పక్కన రహదారిపై రక్తం మడుగు ఉండడంతో అటుగా వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం వద్ద ఆనవాళ్ళ కోసం దర్యాప్తు ప్రారంభించారు. మెడపై బలమైన గాయం ఉండడంతో గొంతు కోసి హత్య చేసి ఉంటారని భావించిన పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. మృతు రాలు ఎవరై ఉంటారా అని కోణంలో స్థానికులను విచారించగా ఎలాంటి ఆనవాళ్లు లభ్యం కాకపో వడంతో కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించారు. అదే సమ యంలో మృతురాలు నుస్తులాపూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంకట మ్మకు సంబంధించిన ఆస్తి పంపకాల్లో కుటుంబ సభ్యుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు విచారణలో గుర్తించారు. నిందితులు కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఉం టారనే కోణంలోనూ విచారణ జరుపుతున్నారు. ఘటన స్థలాన్ని ప్రొబేషనరీ ఐపిఎస్ వసుంధర ,రూరల్ ఏసిపి శుభంప్రకాష్,సీఐ ప్రదీప్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం బృందం పరిశీలించి ఆధారాలు సేకరించారు. అనంతరం ఘటన స్థలంలో పంచనామా నిర్వహించి మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. వెంకటమ్మ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఇన్ స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

# బిఆర్ఎస్ రాచరికపాలనకు బిజెపి మద్దతు
## అభివృద్ధిని అడ్డుకొంటున్న బిజెపి: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాచరిక పాలనకు గత పది సంవత్సరాలు బిజెపి మద్దతు ఇచ్చిందని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన అసెం బ్లీలో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిరిసిల్లల మాట్లాడిన మాటలు చూస్తే బిజెపి బిఆర్ఎస్ బంధం గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తిలాగా ఉందని ఎద్దేవా చేశారు. ఇడి, ఐటి, సిబిఐ అడ్డం పెట్టుకొని బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుండగా గతంలో బిఆర్ఎస్ పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం నడిపేదని విమర్శించారు. 15 నెలల క్రితం తెలంగాణాలో రాచరిక పాలన అంతం చేసి ప్రజాపాలనకు ప్రజలు అవకాశంఇచ్చారని బండి సంజయ్ గుర్తుంచుకోవాలని ఆదిశ్రీనివాస్ సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ నుంచి కేంద్రం ఎక్కువ వాటాలో పన్నులు వసూలు చేసి తక్కువ మొత్తం తిరిగిఇస్తున్నదని ఆయన విమర్శించారు. బీహార్ కేంద్రంకు ఇచ్చేపన్ను తక్కువ పొందేంది మాత్రం ఎక్కువ అని ఆయన ఆరోపించారు. ఏడు రూపాయలు బిహార్‌కు ఉత్తరప్రదేశ్‌కు మూడు రూపాయలు తెలంగాణకు 45పైసలు మాత్రమే ఇస్తున్నదని ఆది వివరించారు. కేంద్రం సబర్మతి, గంగా నదు లను శుద్ధిచేయడానికి నిధులు సమకూర్చుతోంది కానీ దక్షిణ భారతదేశంలో అత్యంత కాలుష్య నదిమూసి ప్రక్షాళనకు నిధులు ఇవ్వకుండా మొం డిచెయ్యి చూపుతోందని అన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పోవడానికి కారణం బిజెపి అని నిందించారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకొని ఆపే ప్రయత్నం బిజెపి చేస్తుందని ఆయన ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లలో కాంగ్రెస్ గెలుపును ఎవ్వరు ఆపలేరని మొత్తం కాంగ్రెస్ అభ్యర్థులు గెలు స్తారని జోస్యం చెప్పారు. ఎంపిటిసిలు, జడ్పీ టిసిలు, ఎంపి పిలు, జడ్పీచైర్మన్‌లు, సర్పంచ్‌లు అందరు కాంగ్రెస్‌పార్టీకి చెందినవారు ఉంటారని ఆయన తెలిపారు.

# ఒబిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలి: ఆర్.కృష్ణయ్య




ఆదివారం జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న రాజ్యాసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో దానకర్ణచారి, కరుణానిధి, విహెచ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 16 ప్రభాతవార్త:** ప్రత్యేక రాజ్యాంగ సవరణ చేసి ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, రాజ్యాసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐ ఓబిసి)ఫెడరేషన్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ సమా వేశం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దానకర్ణ చారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులే బిసి ఉద్యమానికి నాయకత్వం వహించినప్పుడే ఉద్య మం పతాక స్థాయికి చేరుకుంటుందని తెలిపారు. బీసీలకు విద్యా ఉద్యోగాలలో జనాభా ప్రకారం 52శాతం రిజర్వేషన్‌అమలు చేయాలని అన్నారు. ఓబిసి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలకు వారి జనాభా ఆధా రంగా విద్య, ఉపాధి, ఆర్థిక మరియు రాజకీ యాలలో దామాషా ప్రాతినిధ్యం అవసరమని కృష్ణయ్య నొక్కి చెప్పారు. ఈ అసమానతలను పరిష్కరించడంలో విఫలమైతే అశాంతికి దారి తీయవచ్చని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, బీసీ సమాజాన్ని మోసం చేసే ఎలాంటి చర్యలైనా తప్పవని హెచ్చరించారు.

ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి.కరుణానిధి మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన ఓబీసీ లపై విధించిన క్రీమీ లేయర్‌ను రద్దు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ హనుమంతరావు, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండు,వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్ ముదిరాజ్, నాయకులు రామ్ రాజ్, వంశీకృష్ణ, రామ్మూర్తి, రమేష్, పోలీసులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం

## మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి



ఆదివారం కోదాడలో విశ్రాంత ఉద్యోగుల క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ, మార్చి 16, ప్రభాతవార్త :** కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంస నీయమని రాష్ట్ర నీటిపారుదల , పౌర సరఫరాల శాఖామాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు అన్నారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా, సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలో ముఖ్య అతిదులుగా నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్లు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతంలో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు. కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు.సమాజానికి విద్య వైద్యం తో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభి ప్రాయమన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఉద్యోగుల విశ్రాంతి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని అన్నారు.విశ్రాంత ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులే నన్నారు తాను ఒక విశ్రాంతి ఉద్యోగినేనని తనకు కూడా సంఘంలో సభ్యత్వం ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం పట్ల ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని విశ్రాంత ఉద్యోగులకు రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లన్నీ న్యాయమైనవేనని, పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 55 వేల పోస్టులు భర్తీ చేశామని 11 టీచర్ పోస్టులు నింపామన్నారు. గత పది ఏళ్లలో టీచర్ల ప్రమోషన్లు బదిలీలు జరగలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీనియారిటీ ఆధారంగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా పదోన్నతులు బదిలీలు చేశామన్నారు అన్ని శాఖల్లో పదోన్నతులు బదిలీలు పారదర్శంగా చేసిన ఘనత మా ప్రభుత్వనిదేనని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు.నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారని , విశ్రాంత ఉద్యోగుల సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం తన నిధుల నుండి గరిడే పల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి 5 లక్షల నిధులు కేటాయించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డా. సుధాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారానికి రాష్ట్ర సంఘంతో చర్చలు జరిపి పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు క్యాష్ లెస్ హెల్త్ కార్డుల సమస్య పరిష్కరించాలని, హెల్త్ కార్డుల కోసం వన్ పర్సెంట్ చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ప్రారంభ సమావేశ ఉత్సవాల్లో రిషి డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శనలతో పాటు విశ్రాంత ఉద్యోగుల కళాకారుల పాటలు పౌరాణిక ఏకపాత్రాభినయాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనే పల్లి శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లా ల అధ్య క్ష కార్య ధర్శులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# భయం వేస్తోంది.. భద్రత పెంచండి

## సిఎం రేవంత్ రెడ్డి ఉండే లేన్ లోనే ఉంటాను

### జాతీయ నాయకురాలు ఇంట్లోనే దొంగలు పడితే ఇంక భద్రత ఎక్కడ..

### మహబూబ్‌నగర్‌లో మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 16 ప్రభాతవార్త:** గత రాత్రి హైదరాబాద్‌లోని తన ఇంట్లో జరిగిన ఆగంతకుడి చొరబాటు ఘటనపై ఎంపీ డికె అరుణ భయాందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. తన భద్రతపై అనుమానాలు కలుగుతున్నాయని, తాను సీఎం ఉండే ఏరియాలోనే ఉంటానని, అయినా దుండగులు చొరబడడం తనకు మరింత ఆందోళన కలిగిస్తుంది అన్నారు. గత రాత్రి ఓ దుండగుడు ఇంట్లోకి వెనక కిచన్‌లోకి ప్రవేశించి గంటన్నరపాటు కలియదిరిగి వెళ్లిపోయాడని, ఇది ముమ్మాటికీ అనుమానాలకు తావిస్తోందన్నారు. గత 2 రోజులుగా తాను మహబూబ్ నగర్‌లోనే ఉన్నానని, గత అర్ధరాత్రి 3 గం.లకు కిచెన్ కిటికీ తీసి ఇంట్లోకి వచ్చారని, ఇల్లంతా ఒక గంటన్నర పాటు ఇంట్లో కలియతిరిగారని చెప్పారు. ఈ విషయం ఇవాళ మార్నింగ్ 6 గం.లకు తెలిసిందన్నారు. కిచెన్‌లో కెమెరా కట్‌చేసి, కింద గ్లాస్ తీసేసి ఇంట్లోకి వచ్చాడని, ముఖానికి మాస్క్, గ్లౌస్, బ్యాగ్ ,షూ ధరించాడన్నారు. డైనింగ్ హాల్‌లో కెమెరా తిప్పేసి డ్రాలు తెరిచి, అన్ని చిందర వందరగా పడేశాడని, ఫస్ట్, సెకెండ్ ఫ్లోర్లలోని అన్నిరూములు తిరిగినట్లు రికార్డ్ అయిందన్నారు. తెల్లవారు జామున 4:30 నిమిషాలకు ఇంట్లోంచి వెళ్లిపోయాడని, గంటన్నర పాటు ఇంట్లో ఏం రెక్కీ చేశాడో అర్థం కావడం లేదని తెలిపారు. దొంగతనానికే వచ్చి ఉంటే ఏదోటి తీసుకెళ్లాలి కదా కానీ, ఇంట్లో నుంచి ఎలాంటి వస్తువులు పోలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఉండే లేన్‌లోనే తాను ఉంటాననీ, అయినా ఇలా దుండగులు చొరబడటం భయాందోళనకు గురి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా దృష్టి సారించాలని భద్రత పెంచాలని కోరారు. జాతీయ రాజకీయాల్లోనూ కీలక నేతగా ఉన్న నా ఇంట్లోనే ఈ పరిస్థితి ఉంటే భద్రత ఎక్కడుందంటూ ప్రశ్నించారు. ఈ విషయంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

# అరుణకు పూర్తి స్థాయి రక్షణ

## పోలీసు ఉన్నతాధికారులకు సూచించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

### ఎంపికి ఫోన్ చేసిన బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** బిజెపి ఎంపి డికె అరుణకు అరుణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ చేశారు. సిసి కెమెరాలు ఆఫ్ చేసి డికె అరుణ ఇంట్లోకి ఆగంతకుడు చొరబడిన ఘటన పై అరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులకు సైతం బండి సంజయ్ ఫోన్ చేశారు. డికె అరుణకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరిన బండి సంజయ్. ఆగంతకుడి చొరబాటు ఘటనపై లోతైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించిన కేంద్ర మంత్రి పోలీసుకు సూచించారు.

# త్వరలో పెరగనున్న మద్యం ధరలు

## బడ్జెట్ సమావేశాల అనంతరం నిర్ణయం తీసుకునే యోచనలో ప్రభుత్వం

## ఇప్పటికే బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 16 ,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మందుబాబులకు ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. త్వరలోనే మద్యం ధరలు భారీగా పెంచనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే మందుబాబులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రభుత్వం సుమారు 10 నుంచి 15 శాతం వరకు అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. చిప్ లిక్కర్ నుంచి వీడియం బ్రాండ్లు విదేశి దిగుమతి మద్యం వరకు ఈ పెంపు వర్తించే అవకాశం ఉన్నట్లు సమాచారం. తాజాగా రాష్ట్రప్రభుత్వం అన్ని బీర్ల ధరలను కూడా భారీగా పెంచింది. ఇప్పుడు మద్యం ధరలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నప్పటికి. బడ్జెట్ సమావేశాలు పూర్తయిన వెంటనే దీనికి అధికారికి ఆమోదం వచ్చే అవకాశం ఉందని తెలిసింది. మద్యం విక్రయాల ద్వారా ప్రస్తుతం ప్రభుత్వానికి రూ. 3000 నుంచి 3500 కోట్లు ఆదాయం వస్తోంది. ధరల పెరుగుదలతో మరో ఖాజనాకు రూ.1500 కోట్లు వచ్చే ఆదాయం ఉందని దీంతో ప్రభుత్వ ఖాజనాకు రూ.5000 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోన అధికారుల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై ప్రభుత్వం త్వరలో తుది నిర్ణయం తీసుకోనుంది. పొరుగు రాష్ట్రమైన ఏపీలో తక్కువ ధరకు మద్యం అందుబాటులోకి తేవడం.అంటే సుమారు రూ.99 లిక్కర్ అమ్మకాలు ప్రారంబించడం,ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. కర్ణాటక, మహారాష్ట్రలలో కూడా చీప్ లిక్కర్ ధర రూ.99 కే అందుబాటులో ఉంది.ఈ విధానంతో గుడుంబా(అక్రమ మద్యం) ఉత్పత్తిని తగ్గించ వచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు భావిస్తున్నారు.కానీ తక్కువ ధరల లిక్కర్ ప్రవేశ పెట్టినా, ఇతర మద్యం బ్రాండ్ల ధరలను కూడా పెంచే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.తక్కువ ధరలో లిక్కర్ అందుబాటులో ఉంటే అక్రమ మద్యం తయారీ ,విక్రయాలు, తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. మద్యం వల్ల ప్రభుత్వం భారీ ఆదాయం పొందడం ఖాయమైనప్పటికి, అరోగ్యపరమైన సమస్యలు వచ్చే అవకాశంఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మద్యం ధరల పెంపుపై ఇప్పటికే ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ప్రకారంరూ. 15 నుంచి 20 వరకు మద్యం ధరలు పెంచడం సాధ్యమని అంచనా వేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ధరలు తెలంగాణ కంటే ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల ఏపీ ప్రజలు పెద్ద ఎత్తున తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లోని మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. తెలంగాణలో రాయల్ చాలెంజ్ (క్వార్టర్) ధర రూ.210, ఫుల్ బాటిల్ రూ.840 ఏపీలో అదే బ్రాండ్ క్వార్టర్ రూ..230 ఫుల్ బాటిల్ రూ.920, క్వార్టర్‌పై రూ.20 ఫుల్ బాటిల్‌పై రూ. 80 తేడా ఉంది.ఈ తేడా వల్ల ఏపీ ప్రజలు పెద్ద ఎత్తున తెలంగాణ మద్యం దుకాణాల్లో లిక్కర్ కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల సరిహద్దు ప్రాంతాల్లోని మద్యం దుకాణాల ఆదాయం పెరిగింది. అయితే, ఏపీలో లిక్కర్ పాలసీలో మార్పులు వచ్చిన తర్వాత అక్కడ మద్యం విక్రయాలు తగ్గాయి. తెలంగాణ సరిహద్దు మద్యం దుకాణాల్లో గతంలో రోజుకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు అమ్మకాలు జరిగేవి. అయితే, ఏపీలో తక్కువ ధరల మద్యం అందుబాటులోకి రావడంతో ఈ ఆదాయం తగ్గింది. దీనివల్ల తెలంగాణ ప్రభుత్వం ఆదాయాన్ని పెంచేందుకు మద్యం ధరలను సవరించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మద్యం ధరలను క్వార్టర్‌పై రూ.20, బీరుపై రూ.10 పెంచే యోచనలో ఉన్నట్లు సమాచారం.

పెంపుకు సంబంధించిన తుది నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్ర ఖజానాకు రూ.1000 కోట్ల మేర ఆదాయం తగ్గినట్లు అంచనా. మద్యం ధరల పెంపు వినియోగదారులకు ఎంత వరకు భారం అవుతుందో, అక్రమ మద్యం అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. త్వరలోనే ప్రభుత్వం దీనిపై స్పష్టమైన ప్రకటన చేయనున్నట్లు సమాచారం. సాధారంగా వేసవిలో బీర్ల విక్రయాలు అధికంగా ఉంటాయి. కాని గత కొద్ది రోజుల క్రితమే బీర్ల ధరలను రూ.30 పెంచడంతో ప్రస్తుత వేసవిలో ఆదాయం కొంత మేరకు తగ్గినట్లు తెలిసింది. అయితే మద్యం ధరలను కూడా పెంచాలనే యోచనలో ఉన్న ప్రభుత్వానికి పెరగ నున్న ధరలతో ఆదాయంపై ఏ మాత్రం పడుతుందో అనేది తెలియాల్సి ఉంది.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గిరిజన వర్సిటీ విసి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి16:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదివారంనాడు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ములుగు సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.యడవల్లి లక్ష్మీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి శాలువాతో సన్మానించి సత్కరించారు. నూతన వీసిగా నియామకమైన శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమక్రమంగా నెరవేర్చాలని సూచించారు.

# రోదసిలో ఉన్నందుకు అదనపుభత్యాలు అతితక్కువే..

## సునీతా విలియమ్స్, బుచ్‌విల్మోర్లకు ఫెడరల్ ఉద్యోగుల జీతాలే!



**న్యూయార్క్, మార్చి 16:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎనిమిదిరోజులపర్యటనకువెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్‌విల్మోర్‌లు సుమారు తొమ్మిదినెలలు అక్కడే గడిపిన సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలం అంతరిక్షంలోనే ఉండిపోయినందుకు నాసా వీరికి అదనపు చెల్లింపులుచేస్తుందా అన్న అంశం ఆసక్తికరంగా ఉంది. అంతరిక్షంలో నిర్దేశిత సమయం కంటే ఎక్కువకాలం పనిచేసిన ఈ వ్యోమగాములకు అదనంగా ఎలాంటి చెల్లింపులు ఉండవని నాసా విశ్రాంత వ్యోమగామి క్యాడీకోల్‌మాన్ అన్నారు. ఫెడరల్ ఉద్యోగులు కావడంతో అంతరిక్షంలో ఉన్నా భూమ్మీద పర్యటనచేసినట్లుగానే పరిగణిస్తామన్నారు. సాధారణజీతంతోపాటు ఐఎస్ఎస్‌లో ఆహారం, బస ఖర్చులు నాసా భర్తిస్తుంది. అదనంగా రోజుకు నాలుగు డాలర్లు మాత్రమే ఇస్తారు.2010-11 మిషన్‌లోభాగంగా 159 రోజులుఐఎస్ఎస్‌లో ఉన్న తనకు మొత్తంగా 636 డాలర్లు అదనంగా వచ్చిందన్నారు. ఇదే లెక్కన సునీతా విలియమ్స్, బుచ్‌విల్మోర్‌లకు తొమ్మిదినెలలకుగాను 1100 డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో సుమారు లక్షమాత్రమే అదనంగా పొందే అవకాశం ఉంది. నాసా ఉద్యోగులకు అమెరికా ప్రభుత్వ ఉద్యోగూల జీతాలే ఉంటాయి. వ్యోమగాములకు జనరల్‌షెడ్యూల్ జిఎస్13, జిఎస్15 కింద చెల్లింపులు ఉంటాయి. వీరిద్దరికి అత్యధిక గ్రేడ్ జిఎస్15 గ్రేడ్‌పే జీతం అందుకుంటున్నారు. వార్షిక వేతనం 1,24,133 డాలర్లనుంచి 1,62,672 డాలర్లుగా ఉంది. అంటే రూ.1.08 కోట్లనుంచి రూ.1.41 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. సుదీర్ఘకాలం రోదసిలో గడిపిన వీరిద్దరూ ఎట్టకేలకు ఈనెల 20వ తేదీకల్లా భూమిమీదకు తిరిగివచ్చేందుకు స్పేస్‌ఎక్స్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపించిన సంగతి తెలిసిందే.

# విదేశీ సైబర్ నేరగాళ్ల భరతం పడుతున్న పోలీసు శాఖ

## ఆరు నెలల వ్యవధిలో 20 మంది విదేశీ నేరగాళ్లు, వంద మంది లోకల్ క్రిమినల్స్ అరెస్టు, రూ.500 కోట్ల జప్తు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** విదేశాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని తెలంగాణ పోలీసు శాఖ వరుసగా అరెస్టు చేయడంతో పాటు ఇక్కడ వారి ఆస్తులను చేసేందుకు చట్టపరంగా ముందుకు సాగుతోంది. ఈ విషయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) తో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల సైబర్ పోలీసు విభాగాలు ముందంజలో వున్నాయి. గడచిన ఆరు నెలల వ్యవధిలో విదేశాల్లో వుంటున్న 20 మంది సైబర్ నేరగాళ్లను తెలంగాణ పోలీసులు అరెస్టు చేయగా ఇదే సమయంలో భారత్‌లో వారికి మ్యూల్ బ్యాంకు ఖాతాలు ఇస్తున్న వంద మందికి పైగా నేర గాళ్లు కూడా పట్టుబడ్డారు. వీరికి సంబంధించి బ్యాంకుల్లో వున్న 500 కోట్ల రూపాయల నగదును జప్తు చేశారు. తెలంగాణ పోలీసుల సహకారంతో ఎపితో పాటు ఇ తర రాష్ట్రాల పోలీసులు కూడా ఇదే పంథాను అను సరిస్తూ విదేశీ నేరగాళ్లకు సహకరిస్తున్న లోకల్ నేరస్తులను కటకటాల్లో నెడుతున్నారు.


విదేశీ సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఎంచుకున్న వ్యూహం ఫలితాలను ఇస్తోంది. గడచిన ఆరు నెలల వ్యవధిలో తెలంగాణ, ఎపిలో దుబాయ్, కాంబోడియాలో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని, వారికి సహకరిస్తున్న లోకల్ నేరగాళ్లను వరుసగా పట్టుకోవడం సంచలనం రేపుతోంది. ఇ టీవల కాలంలో కాంబోడియా, మియన్మార్, వియత్నాం దేశాలలో అడ్డాలు ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడే చైనీయులకు దుబాయ్‌లో వుంటూ చక్రం తిప్పు తున్న ఇంకొందరు తోడవడం పెరిగింది. వీరందరి భరతం పట్టేందుకు టిజిసిఎస్‌బితో పాటు ఆయా జిల్లాల పోలీసు విభాగాలు సమిష్టిగా చేస్తున్న కృషి కారణంగా వ రుసగా నేరగాళ్లు పట్టుబడుతున్నారు. శనివారం నాడు దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వాంటెడ్ సైబర్ నేరగాడు పాతబస్తీలోని బహదూర్‌పురా వాసి జుబేర్ ఈ క్రమంలోనే పట్టుబడ్డాడు. ఇలా ఇప్పటి వరకు 20 మంది విదేశీ నేరగాళ్లు దొరికిపోయారు. అంతకు ముందు సిరిసిల్లా, ఎపిలో వైజాగ్‌లో లోకల్ నేరగాళ్లను పట్టుకున్నారు. ఈ నేరగాళ్లు ఆయా ప్రాంతాలలో వుంటూ స్థానికుల చేత బ్యాంకు ఖాతాలను తెరిపించి, వారి పాస్ బుక్కులు, ఎటిఎం కార్డులు, దీని ద్వారా తీసుకుంటున్న సిం కార్డులను దుబాయ్, కాంబోడియాతో పాటు మరికొన్ని దేశాలలో వుంటూ భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడే నేరగాళ్లకు కమీషన్ పద్దతిన సమకూరుస్తున్నారు. ఈ నే రగాళ్లు తాముండే ప్రాంతాలలో చిన్నాచితక వ్యాపారాలు చేసుకుంటూ ఎవరికి అనుమానం రాకుండా విదేశీ సైబర్ నేరస్తులతో మిలాఖత్ అవుతున్నారు. అక్కడి నేర గాళ్ల ధాటికి భారత్‌లోని అనేక నగరాలలో వేల సంఖ్యలో బాధితులు కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్నారు. దీనిపై దేశ వ్యాప్తంగా అందుబాటులో వున్న సైబర్ నేరాల నివారణ ఫోన్ నంబర్ 1930 వుండడం కొంత వరకు మేలు చేస్తున్నా చాలావరకు కేసుల్లో బాధితులు నిమిషాల వ్యవధిలోనే లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. విదేశాల్లో వుంటూ నేరాలకు పాల్పడే వారు భారత్ నుంచి అందిన భోగస్ బ్యాంకు ఖాతాలను వాడుతూ, అనంతరం ఆయా బ్యాంకుల ఎటిఎం కార్డుల ద్వారా నగదను విత్‌డ్రా చేసుకుంటున్నారు. ఓవైపు స్వదేశీ నేరగాళ్ల భరతం పడుతున్న టి. పోలీసులు మరోవైపు విదేశీ నేరస్తులపైనా కొరడా ఝుళిపించసాగింది. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ పోలీసు దిక్సూచిగానూ నిలుస్తుంది. ఇప్పటికే లక్షల రూపాయలను మోసగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న వారికి సిఎస్‌బి న్యా యం చేయడం గమనార్హం. గడచిన ఆరు నెలల వ్యవధిలో సైబర్ నేరగాళ్లు లూటీ చేసిన 500 కోట్ల రూపాయలను పోలీసులు జప్తు చేసి, వీటిని బాధితులకు అందజేశారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్ల బాధితుల్లో చాలా మందికి పోగొట్టుకున్న నగదులో 70 నుంచి 90 శాతం వరకు తిరిగి ఇపిస్తున్నారు. విదేశాల్లో వుంటూ భా రత్‌లో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లకు భారత్‌లో వందల సంఖ్యలో నేరగాళ్లు సహకరిస్తున్న విషయాన్ని టిజిసిఎస్‌బి గుర్తించి వారి భరతం పడుతోంది. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల పోలీసులను అప్రమత్తం చేస్తుండడంతో కొందరు లోకల్ నేరస్తులు పట్టుబడుతున్నారు. వీరివద్ద పెద్ద సంఖ్యలో భోగస్ బ్యాంకు పాస్ బుక్కులు, సిం కార్డులు, ఎటిఎం కార్డులు లభ్యమయ్యాయి. వైజాగ్‌లోనూ ఇటువంటి నేరగాళ్లు దొరికిపోయారు. దుబాయ్ సహా విదేశాల్లో వుంటూ భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని వరుసగా పట్టుకోవడం ద్వారా బడా సైబర్ నేరగాళ్లకు పోలీసులు షాక్ ఇవ్వసాగారు.

# ఎన్టీఆర్, కోట్ల, నీలం, కాసు పేర్లను తొలగించగలరా?

## గొప్పదేశభక్తుడైన శ్రీరాములు పేరెందుకు తొలగించాలి?

### తెలంగాణను కాంగ్రెస్ శ్రీలంకలా మార్చుతోంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శ




**సిరిసిల్ల బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త :** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడని దేశ స్వాతంత్రం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడని హారిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించినోడన్నారు. శ్రీరాములు లాంటోళ్లు 10 మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్రం తెచ్చేటోడినని గాంధీ అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలన్నారు. అలాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా? అని మండి పడ్డారు. ఈ సందర్భంగా సీఎంకు సవాల్ విసిరారు. ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేరిట అనేకం ఉన్నాయని వారి పేర్లను కూడా తొలగిస్తారా అని సవాల్ విసిరారు. బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డబోయిన గోపీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమా వేశంలో బండి సంజయ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. పొట్టి శ్రీరాములు జయంతి ఈరోజు. ఆంధ్ర రాష్ట్రం కోసమే కాదు దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని అనేకసార్లు జైలుకు పోయిన నాయకుడు అన్నారు. మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రను వేరు చేయాలని ఉద్యమించారే తప్ప ఏనాడూ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. అట్లాంటి మహనీయుడి పేరును తొలగించి తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలనుకోవడం దుర్మార్గమని సురవరం పట్ల మాకు అభ్యంతరం లేదు. గొప్ప వ్యక్తేనని మంచి రచయిత. తెలుగు భాష ఉద్ధరణ కోసం పాటుపడ్డారని పెర్కోన్నారు. అవకాశవాద రాజకీయాలు చేస్తూ మహనీయులను అవమానించడం ఏమాత్రం సరికాదని బండి సంజయ్ విమర్శించారు.

# వైకుంఠం క్యూలైన్లలో భక్తులకు సాఫీగా అనుమతి

## ఆలయం లోపల క్యూలైన్ల నిర్వహణ బావుంది

### తిరుమలలో జస్టిస్ సత్యనారాయణ మూర్తి పరిశీలన



**తిరుమల,మార్చి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వైకుంఠమ్ క్యూలైన్ల ద్వారా ఆలయంలోనికి భక్తులను అనుమతిస్తున్న విధానం బావుందని, ఆలయంలోపల తోపులాట లేకుండా చూస్తుండటం సిబ్బంది పనితీరు పట్ల హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, తొక్కిసలాటఘటన న్యాయ విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టీస్ సత్యనారాయణమూర్తి సదభిప్రాయం వ్యక్తమైంది. మహా ద్వారం గేట్ వద్ద భక్తులను నియంత్రించి,రద్దీని కట్టడిచేస్తూ ఆలయంలోపలకు సామాన్యభక్తులను అనుమతించే విధానం ఆదివారం ఆయన పరిశీలించారు. కొంతసమయం మహద్వారం వద్ద, అనంతరం ధ్వజస్తంభం, వెండివాకిలివద్ద నిరీక్షించి భక్తుల క్యూలైన్ నిర్వహణ ప్రత్యేకంగా పరిశీలించారు. ఏమాత్రం తోపులాటకు తావు లేకుండా సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భక్తులను లోనికి అనుమతించడం గమనించారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంకోసం వస్తున్న వేలాదిమందిభక్తులను ఆలయంలోనికి అనుమతించి, క్యూలైన్లలో పంపుతున్న విధానం, దర్శనమ్ చేయిస్తున్న తీరు బావుందని జస్టీస్ సత్యనారాయణమూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమలలో భక్తుల క్యూలైన్ల నిర్వహణ, వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షణ, నిరంతరాయంగా సిసికెమెరాల ద్వారా పర్యవేక్షణ ,సాఫీగా దర్శనమ్ చేసుకుంటున్నారా అనే అంశాలపై రెండురోజుల పరిశీలనలో భాగంగా ఆదివారం ఉదయం కూడా ఆలయంలోపల క్యూలైన్లను ఆయన తనిఖీ చేశారు. లక్షమందికిపైగా భక్తులు తిరుమలకు చేరుకున్నా టిటిడి అనుసరిస్తున్న విధానం, సౌకర్యాల కల్పనపై నివేదికలను ప్రభు త్వానికి అందజే యనున్నారు. ఇక సోమవారం (నేడు)తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ప్రత్యేక ఛాంబర్‌లో జనవరి 8వతేదీ రాత్రి చోటుచేసుకున్న తొక్కిసలాట, తోపులాట ఘటనకు కారణాలపై, బందోబస్తు సిబ్బంది నిర్లక్ష్యం, భక్తులకు సౌకర్యాలు తదితర అంశాలపై టిటిడి ఇఒ,తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు, కొందరు ప్రత్యక్ష సాక్షులైన బాధిత భక్తులను తుదివిచారణ చేయనున్నారు. ఈ విచారణలో ఆయన గత రెండు రోజులు గమనించిన విషయాలపై సమాధానాలు రాబట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు జనవరి 8వతేదీ రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి తొక్కిసలాట ఘటనకు కారణాలపై న్యాయవిచారణ సాగుతున్న విషయం తెలిసిందే. ఈ విచారణలో రెండు విడతలుగా అనేక కోణాల్లో పలు అంశాలపై సమాధానాలు రాబట్టారు. ఇప్పుడు తిరుపతిలో ఘటనకు మరింతమంది బాధ్యులె వరనేది ఆయన నివేదికలో ప్రభుత్వానికి అందజేస్తే తదుపరి పోలీసుశాఖ, రెవెన్యూ, విజిలెన్స్,టిటిడి ఉద్యోగులపై వేటు పడే సూచనలు ఉన్నాయి. తిరుపతి టిటిడి జెఇఒ , జిల్లా కలెక్టర్, తిరుపతిలో అదనపు ఎస్పీలపై వేటు పడే సూచనలు లేకపోలేదనేది సమాచారం. జనవరిలో వైకుంఠ ద్వార దర్శనాలకు 24గంటలు ముందుగానే తిరు పతికి చేరుకున్న తెలుగురాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రాంతాల భక్తులకు అవసరమైన మేరకు కొన్ని కేంద్రాల్లో సరైన ఏర్పాట్లుపై, సౌకర్యాల కల్పనలో టిటిడి, పోలీసు,జిల్లాయంత్రాంగం ఘోరవైఫల్యం చెంది ఆరుగురు ప్రాణాలు బలికి బాధ్యులనేది నిర్ధారణకు వచ్చారు. తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాశీల్దార్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. జనవరి 9వతేదీనే టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఈస్ట్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు వేయగా తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డిని సస్పెన్షన్ చేసిన సంగతి తెలిసిందే. ఇంకా ఈ ఘటనలో కొందరు సిఐలు, ఎస్ఐలు, పోలీసులపై ఇప్పుడు తాజాగా వేటుపడే సూచనలు ఉన్నాయి. ఈ కేసులపై సమగ్ర విచారణలో భాగంగా నేడు తుదిదశ విచారణ జరగనుంది.

# 'కోర్ట్ సినిమా నన్ను గెలిపిచింది -నాని




**నేచురల్ స్టార్ నాని** వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ప్రిమియర్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ అఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్ నిర్వహించింది. సెలబ్రేషన్ అఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నేను ఈ రోజుదాక స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీంని గెలిచింది. తెలుగు ప్రేక్షకులు సినిమాని గెలిపించారు. కోర్ట్ సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో, టీం విషయంలో చాలా ప్రౌడ్‌గా ఫీలౌతున్నాను. సినిమాని ముందుకు తీసుకెలుతున్న అందరికీ పేరుపేరునా థాంక్ యూ. ఇప్పటి నుంచే అసలు జర్నీ వుంటుంది. దినేష్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చాడు. విజయ్ మ్యూజిక్ ఈ సినిమాకి సూపర్ స్టార్. తన మ్యూజిక్‌తో ఎమోషన్ తీసుకొచ్చాడు. ప్రశాంతితో కలసి ఇలాంటి మంచి సినిమాలు చేయడం చాలా ఆనందంగా వుంది. టీంకి ఒక అక్కలా అయిపొయింది. హర్ష వెర్సటైల్ యాక్టర్. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. రఘు ఈ సినిమాకి బలం. పూర్ణ చారి అమెజింగ్ లిరిక్స్ రాశారు. ప్రేమ పాట సగం ప్రమోషన్స్ చేసింది. రోషన్ శ్రీదేవి బ్యూటీఫుల్ గా పెర్ఫార్మ్ చేశారు. ప్రభావతికి, సుధాకర్‌కి నేను ఫ్యాన్‌ని. రోహిణి మా అమ్మ. ఆమెను చూస్తేనే బోలెడు పాజిటివిటీ వస్తుంది. శివాజీ విజ్రుంభించి చేసిన సినిమాలో నేను పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. దర్శి తెలుగు సినిమా నసీరుద్దిన్ షా. తనకంటూ ఒక స్టయిల్ వుంది. తనలో గొప్ప సెటిల్ నెస్ వుంటుంది. కంగ్రాట్స్ దర్శి. కోర్ట్ అనే బ్యూటీఫుల్ జర్నీ ఇప్పుడే స్టార్ట్ అయ్యింది థాంక్ యూ అన్నారు.

హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, బలగం హిట్ తర్వాత ఎలాంటి సినిమా చేయాలని ఆలోచిస్తున్నపుడు రామ్ జగదీశ్ ఈ కథ చెప్పారు. ఈ సినిమా, మంగపతి పాత్ర గురించి అందరూ చాలా గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమాలో నాతో పాటు నటించిన అందరికీ థాంక్ యూ. రోహిణీ, శుభలేఖ సుధాకంతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ అన్నారు. యాక్టర్ శివాజీ మాట్లాడుతూ, 25 ఏళ్ళుగా మంగపతి లాంటి క్యారెక్టర్ కోసం ఎదురుచూశాను. ప్రతి ఆర్టిస్ట్‌కి ఒక కల వుంటుంది. ఒక రోజు మొత్తం ఒక ఆర్టిస్ట్ గురించి మాట్లాడుకోవాలని. అది ఈ సినిమాతో తీరింది. నాని ఇండస్ట్రీకి మరో సూపర్ స్టార్ కృష్ణ. ఇకపై సినిమాలు చేస్తాను. ఈ సినిమా గొప్ప ఎక్స్ పీరియన్స్. ఈ సినిమాలో పని చేసిన అందరూ అద్భుతంగా చేశారు. మంగపతి లాంటి పాత్ర లైఫ్‌లో ఒకేసారి వస్తుంది. ఆ కిక్‌ని ఇప్పుడు ఎంజాయ్ చేస్తున్నాను. ఈ సినిమా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. సినిమా జిందా బాద్.. ప్రొడ్యూసర్ జిందాబాద్‌అన్నారు.

డైరెక్టర్ రామ్ జగదీశ్ మాట్లాడుతూ, సినిమా విషయంలో చాలా ప్రౌడ్‌గా ఫీలౌతున్నాను. నాని ప్రోడక్ట్ అని చెప్పడం ప్రౌడ్‌గా వుంది. ప్రియదర్శి అన్న థాంక్ యూ. మంగపతి క్యారెక్టర్‌లో శివాజీని తప్పితే మరొకరిని ఊహించలేదు. నటీనటులు, టెక్నికల్ టీం, మీడియా, ఇంత సక్సెస్ ఇచ్చిన తెలుగు ఆడియన్స్ అందరి విషయంలో చాలా ప్రౌడ్ గా ఫీలౌతున్నాను అన్నారు. యాక్టర్ రోహిణి మాట్లాడుతూ, సినిమా అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. . వసినిమా చూస్తున్నప్పుడు చాలా చోట్ల చప్పట్లు కొట్టారు. నాని ట్రూ ట్యాలెంట్ ని ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు. మంచి సినిమా ఇస్తే ఆడియన్స్ గొప్పగా సెలబ్రేట్ చేస్తారని చెప్పడానికి ఈ సినిమా మరో నిదర్శనంగా నిలిచిందిఅన్నారు.


**హీరో నితిన్** హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు.

గ్రాండ్‌గా జరిగిన ఈవెంట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ, హాయ్ ఎస్ఆర్‌కెఆర్, మార్చి 28న అందరికీ హాలీడే ఇవ్వాలని కాలేజ్ ప్రిన్సిపాల్‌ని కోరుతున్నాను(నవ్వుతూ). లేదంటే అందరూ మాస్ బంక్ కొట్టండి. మీ ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఇది మా రవి చదువుకున్న కాలేజ్. ఇక్కడికి రావడం చాలా హ్యాపీగా వుంది. అందరూ రాబిన్ వుడ్ సినిమా చూడండి. మిమ్మల్ని డిస్సాపాయింట్ చేయదు. అందరికీ ఆల్ ది బెస్ట్అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ, మార్చి 28న సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. చదువుకునే సమయంలో మంచి బ్రేక్ కోసం చూసే సినిమా ఇది. అందరికీ థాంక్ యూ అన్నారు.

డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, మా సినిమా నుంచి వేర్ ఎవర్ యు గో, వన్ మోర్ టైం, అది దా సర్ ప్రైజ్ మూడు పాటలు రిలీజ్ అయ్యాయి. ఈ మూడు పాటల్లానే ప్రతి కాలేజ్‌లో మూడు రకాల స్టూడెంట్స్ వుంటారు. ఒకళ్లు బాగా చదివి క్యాంపస్ ప్లేస్ మెంట్స్‌లో వేర్ ఎవర్ యు గో ఐ ఫాలో అన్నట్లుగా జాబ్స్ కొట్టేశారు. రెండో క్యాటగిరీ వన్ మోర్ టైం అంటూ బ్యాక్ లాగ్స్ రాస్తుంటారు. రవిలాగా మూడో క్యాటగిరీ. ఆయన ఇంజనీరింగ్ చదివి ఇండియాస్ బిగ్గెస్ట్ ప్రొడ్యూసర్ అయ్యారు.

# 28న రానున్న 'రాబిన్‌హుడ్'

ఏది చేసిన హార్ట్ ఫుల్‌గా చేయండి. డెఫినెట్‌గా సక్సెస్ అవుతారు. రాబిన్‌హుడ్ కూడా హార్ట్ ఫుల్ గా చేశాం. సినిమా చూసి మమ్మల్ని బ్లెస్ చేయండి. థాంక్ యు అన్నారు. ప్రొడ్యూసర్ వై రవిశంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నేను ఈ కాలేజ్ ప్రోడక్ట్‌ని అని చెప్పుకోవడం చాలా ఆనందంగా వుంటుంది. నా క్లాస్ మేట్స్, టీచర్స్ అందరికీ థాంక్ యు . రాబిన్‌హుడ్




సినిమా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం వుంది. నితిన్‌కి, శ్రీలీలకి, డైరెక్టర్ వెంకీకి థాంక్ యూఅన్నారు.

**ప్రముఖ నటి సమంత** ప్రస్తుతం నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. సమంత సొంత నిర్మాణ సంస్థ త్రలాలా మూవింగ్ పిక్చర్స్ ఆధ్వర్యంలో తొలి ప్రాజెక్ట్ 'శుభమ్ చిత్రీకరణ విజయవంతంగా పూర్తయిది. ఇక త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్టైన్మెంట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉండనుందని సమాచారం. వసంత్ మరిగంటి రాసిన ఈ కథను సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్నారు. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి వారిని సినిమా బండి చిత్రంతో ప్రవీణ్ కండ్రేగుల పరిశ్రమకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

త్రాలాల బ్యానర్ మీద ఈ సినిమాను మొదటి ప్రాజెక్ట్‌గా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుందని సమంత అన్నారు. ఈ చిత్రంలో సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు.

శుభం చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్ సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్

# 'శుభమ్ విడుదలకు సిద్ధం



చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్ వంటి వారు పని చేస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్లు త్వరలోనే రానున్నాయి. సాంకేతిక సిబ్బంది: బ్యానర్ : త్రలాలా మూవింగ్ పిక్చర్స్ రచయిత : వసంత్ మరిగంటి దర్శకుడు : ప్రవీణ్ కాండ్రేగుల, కెమెరామెన్ : మృదుల్ సుజిత్ సేన్, ఎడిటర్ : ధర్మేంద్ర కాకర్ల, ప్రొడక్షన్ డిజైన్ : రామ్ చరణ్ తేజ్, ప్రొడక్షన్ టీం : రాకేష్ గడ్డం, ఆర్యన్ దగ్గుపాటి .

# 'పెళ్లి కాని ప్రసాద్' ఫన్ బ్లాస్ట్ లాంటి సినిమా



**సప్తగిరివోల్సమ్ ఎంటర్ టైనర్** పెళ్లి కాని ప్రసాద్. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శ కత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్‌తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్‌గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్‌విసి) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో సప్తగిరి మాట్లాడుతూ, 'పెళ్లి కాని ప్రసాద్' సినిమా చాలా బావొచ్చింది. మార్చి 21న మీరంతా సినిమా చూసి జెన్యూన్‌గా రివ్యూ ఇస్తారని కోరుకుంటున్నాను. ఈ సినిమా మంచి ఫన్ బ్లాస్ట్ గా ఉంటుంది. నిర్మాతలు ఎక్కడ కూడారాజీ పడ కుండా సిని మాని చాలా గ్రాండ్‌గా నిర్మిం చారు. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి ఆడి యన్స్ అందరు కూడా గొప్పగా మాట్లాడే సినిమా తీశారు. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరిని మెప్పిస్తుందని నమ్ముతున్నానుఅన్నారు. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ, అందరూ మార్చి 21 థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాను అన్నారు. ప్రొడ్యూసర్ కేవై బాబు మాట్లాడుతూ, ఈ సినిమా కథ, కామెడీ చాలా బాగుంటుంది. ఫ్యామిలీ ఓరియెంటెడ్ మూవీ. మార్చి 21న సినిమా రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా వచ్చి చూడాలి అని కోరారు. హీరోయిన్ ప్రియాంక శర్మ మాట్లా డుతూ, ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఆడియన్స్‌కి ఒక ఐడియావచ్చే ఉంటుంది. హీరోకి ,ప్రొడ్యూ సర్, డైరెక్టర్‌కి థాంక్యూ అన్నారు.

**30 రోజుల్లో** ప్రేమించడం ఎలా సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' తో వస్తున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ఏప్రిల్ 11న వరల్డ్ వైడ్ రిలీజ్



మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈ సినిమా వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలో సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ప్రదీప్, దీపిక పిల్లిని ఒక రౌడీ గ్యాంగ్ వెంబడిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తే పులాల ప్రొడక్షన్ డిజైనర్. విడుదల తేదీని అనౌన్స్ చేయడంతో, ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరు పెంచను న్నారు మేకర్స్.

# 'కాలమేగా కరిగింద్ది' ట్రైలర్ రిలీజ్



**వినయ్ కువార్,** శ్రావణి మజ్జరి, అర విందే ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'కాలమేగా కరిగింద్ది'. ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన 'కాలమేగా కరిగింద్ది సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. 'కాలమేగా కరిగింద్ది సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్‌లు అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్‌లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.

# కన్నప్ప స్వగ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హీరో మంచు విష్ణు

**డైనమిక్ హీరో** విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నారు. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన రెండు టీజర్‌లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించు కుంటానని విష్ణు మంచు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా విష్ణు మంచు భక్త కన్నప్ప సొంతూరికి వెళ్లారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామానికి వెళ్లారు. గ్రామస్థులు, ఆలయ సిబ్బంది విష్ణు మంచుకి, కన్నప్ప టీంకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ కన్నప్ప స్వగృహాన్ని సందర్శించారు.



అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని కూడా విష్ణు మంచు హామీ ఇచ్చారు. కన్నప్ప చిత్రంలో మోహన్ బాబు, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్, ప్రీతిముకుందన్ వంటి వారు నటించారు. ఈ చిత్రానికి స్టీఫెన్ దేవస్సీ అందించిన పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# 'వీర ధీర శూర' టీజర్ రిలీజ్

సినిమాలతో పాపులరైన దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్‌తో కలిసి హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన వీర ధీర శూర అనే రెండు భాగాల యాక్షన్, ఫ్యామిలీ డ్రామా కోసం చేతులు కలిపారు. ఇంట్రెస్టింగ్‌గా ఈ చిత్రం యొక్క రెండవ భాగం మొదట మార్చి 27న విడుదల కానుంది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్ ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది.

విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్ ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగెన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్‌కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్‌ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో ఎస్‌జె సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు. విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఫ్యామిలీ మ్యాన్‌గా, రివెంజ్ తీర్చుకునే ఇంటెన్స్ పర్సన్‌గా రెండు కోణాల్లో ఆదరగొట్టారు. ఎస్‌జె సూర్య, సూరజ్ వెంజరమూడు పెర్ఫార్మెన్స్ కట్టుకున్నాయి. ఎస్‌యు అరుణ్ కుమార్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు, థ్రిల్లింగ్ యాక్షన్, ఇంటెన్స్ డ్రామా బ్లెండ్ చేశారు. తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రతి ఫ్రేమ్ ఎక్స్‌యిటింగ్ గా వుంది. బి.జు. ప్రకాష్ కుమార్ మ్యూజిక్ విజువల్స్ ని మరింత ఎలివేట్ చేసింది. టీజర్ నిస్సందేహంగా 'వీర ధీర సూర్ణ కోసం భారీ అంచనాలను రేకెత్తించింది.

నటీనటులు : **చియాన్ విక్రమ్**,. ఎస్‌జె సూర్య, సూరజ్ వెంజరమూడు, దుషార విజయన్ సేతుపతి, చిత్తా

దర్శకత్వం: ఎస్‌యు అరుణ్‌కుమార్: మ్యూజిక్ : జి.వి. ప్రకాష్ కుమార్, డిఓపి : తేని ఈశ్వర్ . ఎడిటర్, ప్రసన్న జికె : ఆర్ట్ డైరెక్టర్ : సి.ఎస్.బాలచందర్, పీఆర్వో : వంశీశేఖర్





# మగువకు కావాల్సింది ఏమిటి ?



అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిపోయింది. మహిళా దినోత్సవం రోజే ఎక్కడా లేని ఎవరు ఎరుగని ఎనలేని ప్రేమలు గుర్తుకు వస్తాయి. ఎక్కడ చూసినా ఫోటోలు , వీడియోలు , కేక్ కటింగ్‌లు, ఉపన్యాసలలో హడావిడి చేసే జనం ఇప్పుడు ఈ రోజు నుండి ఏ ఒక్కరూ పట్టించుకోరు వాళ్ళ కన్నీటి బాధలు ఎవరూ అడగరు. మామూలే అంతా మాములే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే కదా. మరి ఈ రోజు నుండి స్త్రీ పరిస్థితి ఏంటి! వారు ఎందుకు ఎదగలేక పోతున్నారు! మనదేశం లో 30. స్త్రీలు ఎదగారని అందరూ వారి గురించే మాట్లాడుకంటే మిగతా వారి గురించి , వాళ్ళ పరిస్థితి ఎంటి ? ఆలోచిద్దామా. అసల సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, హక్కులు మరియు గౌరవం ఉండాలి. కానీ నేటి సమాజంలో స్త్రీలు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి.

**అత్యాచారం మరియు అశీలత:** స్త్రీలు అనేక రకాల శారీరకంగా, మానసికంగా, లైంగిక వేధింపులు, అత్యా చారాలు, గ్యాంగ్ రేప్‌లు, దాడులు వలన స్త్రీలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇది మన దేశంలో మహిళల భద్రతపై నమ్మకం తగ్గించేందుకు దారితీస్తుంది. జాతీయ దృశ్యములో అసమానతలు, విద్య, ఉద్యోగ, నాయకత్వం వంటి రంగాలలో మహిళలను తక్కువ చూపు చూడడం సమాజంలోని మహిళలు తరచుగా తక్కువ జీతాలు, తక్కువ అవకాశాలు. ఎందుకో మరి ఎన్నో అడ్డంకులు: సమాజంలో ఇంకా పాత పద్ధతులు, మరియు ప్రతి దానికి పురుషుల అంగీకారాలు, ఇవే మహిళలకు తీవ్ర అభ్యంతరంగా మారుతున్నాయి. అమ్మాయిలు ఇంటిలో కూర్చొనే పని చేయాలని అనడం , రకరకాల భయాల వల్ల మరియు అభ్యంతరాల వల్ల సమాజంలో మహిళల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి.మానసిక ఆరోగ్య సమస్యలు రకరకాల అనారోగ్యం సమస్యలు, డిప్రెషన్ వల్ల మహిళలు సామాజిక మరియు భౌతిక ఒత్తిడులకు గురవుతుంటారు. ఈ ఒత్తిళ్ల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. బాధ, దుఃఖం, ఒత్తిళ్ల వల్ల మహిళల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

**పరిష్కార మార్గాలు:** చట్టాల పెంపు మరియు అమలు, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడం కోసం కఠినమైన చట్టాలు అమలు చేయడం అవసరం. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా సంబంధిత చట్టాలు మరింత బలపరచాలి.

**సామాజిక మార్పు:** సమాజంలో మహిళల గురించి అవగాహన పెంచడం, వారి అభ్యంతరాలు, సమస్యలను పరిష్కరించడానికి స్ఫూర్తి ఇవ్వడం ముఖ్యమే.

**వైద్య మరియు మానసిక ఆరోగ్యం:** స్త్రీల మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, సపోర్ట్ వ్యవస్థలు ఏర్పాటు చేయడం అవసరం.

**అవకాశాలు సమానంగా:** మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందేలా చేయడం, మహిళా ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం సమాజంలోని పురోగతికి మార్గం చూపుతుంది... దేశంలో ప్రతి స్త్రీ ఎదగాలంటే ప్రభుత్వాలు, మరియు వెల్ఫేర్ అసోసియేషన్స్, సామాజికంగా ఆర్థికంగా, సహాయ సహకారాలను అందిస్తే బాగుంటుంది. వాళ్ళకి కావాల్సిన నైపుణ్యాలపై దృష్టి పెట్టి వాళ్ళ కాళ్ళ పై వాళ్ళు నిలబడేట్టు చేయగలిగితే ప్రతి మహిళ ఎదుగుతుంది.

- కె సింధూ

# శత్రువును గుర్తిస్తే ఎదుగుతాం ..

‘ నీ శత్రువు ఎవరో తెలిస్తే నీ కెపాసిటీ ఏంటో తెలుస్తుంది..’ అంటాడు ధృవ సినిమాలో రామ్‌చరణ్. అలాగే వ్యాపారంలో రాణించాలన్నా మన శత్రువు ఎవరో తెలుసుకోవడం ముఖ్యమంటోంది ప్రముఖ వ్యాపారవేత్త గజల్ అలఘ్. తొమ్మిదేళ్ల క్రితం ‘మామా ఎర్త్’ బేబీ స్కిన్కేర్ పేరుతో ఉత్పత్తుల వ్యాపారం ప్రారంభించిన ఆమె.. క్రమంగా వ్యక్తిగత చర్మ సౌందర్యానికి దాన్ని విస్తరించింది. లక్షలతో అంకురార్పణ చేసి తన వ్యాపారాన్ని కోట్లకు పడగెత్తేలా చేసింది. అయితే దీనంతటికీ కారణం తన వ్యాపార శత్రువు ఎవరో గుర్తించి.. అధిగమించడం వల్లే అని చెబుతోందీ లేడీ. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం గజల్ సొంతం. అంతేకాదు.. రంగంలో పరిస్థితులను అంచనా వేసి.. వ్యాపార వాటికి తగిన నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఆమెకు ఆమె సాటి. ఈ వ్యాపార దక్షతతోనే ప్రస్తుతం వ్యాపార రంగంలో దూసుకు పోతోందామె. అంతేకాదు.. తాను పాటించే వ్యాపార మెలకువలను, ఇతర బిజినెస్ చిట్కాలను తరచూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఔసాహిక వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపే గజల్.. ఇటీవలే పెట్టిన మరో పోస్ట్ అందరిలో ఆలోచనను రేకెత్తిస్తోంది.




**అదే మా బ్రాండ్ రహస్యం!...** రంగంలోనైనా ఎదగాలంటే నైపుణ్యాలొక్కటే సరిపోవు.. మన ఎదుగుదలకు సవాలుగా మారిన అంశాల్నీ జయించాలంటోంది గజల్. ఈ పోస్ట్ నేపథ్యంలోనే ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పెట్టిందామె. “ఈ ప్రపంచంలో విజయపథంలో దూసుకుపోతున్న వ్యాపారలెన్నో ఉన్నాయి. మరి, వాటి విజయం సాధించిన ఉమ్మడి అంశమేంటో మీరు గ్రహించారా? అదే శత్రువు. అయితే శత్రువంటే పోటీదారే కానక్కర్లేదు. వ్యవస్థ, మన స్తత్వం, మనకున్న సమస్యలు.. వీటిలో ఉండవచ్చు. ఇలాంటి శత్రువును జయించినప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలుగుతాం. అగ్రగామిగా క్రీడా దుస్తుల పేరొందిన స్వీయ చేస్తూ బ్రాండ్గా చెందిన సంప్రదాయ దీటుగా వసతి కల్పనతో. ఓవైపు తన సక్సెస్ సీక్రెట్‌ను పంచుకుంటూనే.. మరోవైపు ‘మీ శత్రువును మీరెలా నిర్వర్తిస్తారంటూ.. నెటిజన్లను సూటిగా ప్రశ్నించింది బిజినెస్ ఉమన్.

**వంట... నా ఒత్తిడి!** ఈ కార్పొరేట్ ప్రపంచంలో మనం ఎవరితో పోటీ పడుతున్నాం? మనం వాటిని ఎలా అధిగమించగలం? ఈ విషయాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యం.. ”పనిలో ఒత్తిడి, పనిజీవితంలో సమతుల్యత మొదలైన వాటి గురించి ఆమె తన చిట్కాలను సోషల్ మీడియాలో పోస్ట్‌ల రూపంలో పంచుకుంటుంది. ఇంటిపనులతో పాటు ఆఫీసు బాధ్యతలు కూడా తోడవడంతో ఎవరైనా ఒత్తిడికి గురికావడం సహజం. దాన్నుంచి బయటపడేందుకు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని వెతుకుతున్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు వంట చేస్తాను. మీకు ఇష్టమైన వంటకాలను సిద్ధం చేయండి మరియు విశ్రాంతి తీసుకోండి. ఒకరోజుఆఫీస్‌లో చాలా పని ఉండడంతో బాగా అలసిపోయాను. కాబట్టి నేను విశ్రాంతి తీసుకోవడానికి ఆ చాక్లెట్ కేక్ తినాలనుకున్నాను. వెంటనే సిద్ధం చేసి లాగాడు. మూడ్ బాగోలేనప్పుడు నచ్చినవి చేయడం, నచ్చినవి తినడం వంటివి ఉత్సాహంగా ఉంటాయి. ఇది కేవలం ఒత్తిడిని అధిగమించడమే కాదు. అనవసర విషయాల గురించి ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తాను” అంటూ ఒత్తిడిని ఎదుర్కొనే విధానాన్ని గజల్ వివరించింది.



**కొడుకు సమస్యలతో...** ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గజల్ పంజాబ్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిగ్రీ చేసింది. ఆ తర్వాత ‘అప్లైడ్ ఆర్ట్స్’లో ఇంటర్న్‌షిప్ కోర్స్ చేసి ‘ఫిగర్టివ్ స్కల్ప్చర్’లో ఈ ఇంటెన్సివ్ కోర్స్ చేసింది. వరుణ్ అలఘ్ ఆయపా అక్కడ గజల్‌ను కలిశాడు. తొలి చూపులోనే ప్రేమలో పడిన ఈ జంట 2011లో పెళ్లి చేసుకున్నారు. మొదటి కొడుకు పుట్టిన తర్వాత పూర్తిగా ఇంటికే పరిమితమైన గజల్.. బేబీ కేర్ ప్రొడక్ట్స్ లోని కెమికల్స్ వల్లే కొడుకు చర్మ సమస్యలు వస్తున్నాయని గ్రహించింది. అందుకే రసాయనాలు లేని బేబీ కేర్ ఉత్పత్తులను తానే తయారు చేయాలని నిర్ణయించుకుంది. 2008లో ట్రూడే ఈ ఆలోచనతో ‘మామా ఎర్త్’ అనే సంస్థను స్థాపించింది. తన వ్యాపార దృక్పథంతో అంచెలంచెలుగా ఈ బ్రాండ్‌ను డెవలప్ చేసిన ఆమె.. ఈ దశలో పిల్లలకే కాకుండా పెద్దలకు కూడా పర్సనల్ కేర్ ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వ్యాపారానికి నమ్మకమే పునాది అనే సూత్రాన్ని నమ్మిన ఆమె తన బ్రాండ్‌ను మార్కెట్‌లో అగ్రగామిగా నిలబెట్టింది. లక్షల రూపాయల పెట్టుబడితో మొదలైన గజల్ వ్యాపార ప్రయాణం ఎందరో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందనడంలో సందేహం లేదు.

# ఉడకని చేపలో ఐరన్



మన దేశంలో పునరుత్పత్తి దశలో ఉన్న మహిళల్లో 50 శాతానికి పైగా రక్త హీనతతో బాధపడుతు న్నారని చెప్పారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే. ఇది ప్రధానంగా ఇనుము లోపం వల్ల వస్తుంది. ఈ పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తు న్నారు. ఒకప్పుడు కంబోడియాలో రక్తహీనత అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్య. రక్తహీనతతో మహిళలు, చిన్నారులు మరణించిన ఘటనలపై కెనడాకు చెందిన ఎపిడెమియాలజిస్ట్ క్రిస్టోఫర్ చార్లెస్ చలించిపోయారు. పరిష్కారం కోసం హ్యాపీ ఫిష్ అనే ఐరన్ ఫిష్‌ను తయారు చేశారు. ఆ దేశపు జానపద కథల్లో జాతకం చెప్పే టైకాంత్రోప్ చేపను పోలి ఉండేలా వారు దీన్ని రూపొందించారు. దీన్ని వంట పాత్రలో వేసి పది నిమిషాలు ఉంచాలి. అందులోని ఐరన్ ఆ పదార్థాలను కలుపుతుంది. తద్వారా శరీరానికి సరిపడా ఐరన్ అందుతుంది. ఈ చేపను చాలాసార్లు కడిగి ఉపయోగించవచ్చు. ఇది ఫుడ్ గ్రేడ్ ఎలక్ట్రోలైటిక్ ఐరన్ పౌడర్‌తో తయారు చేయబడింది. ఈ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్డీఏ) సర్టిఫికేషన్ ఇవ్వడంతో... చాలా దేశాలు ఈ చేపలను విక్రయించేందుకు అనుమతించాయి. బాగుంది కదూ!

# చర్మం మృదువుగా ఉండాలంటే..



ముదురు గులాబీ రంగులో ఉండే డ్రాగన్ ఫ్రూట్ లోపల వెన్నలా ఉంటుంది. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సి మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీన్ని తరచుగా తినడం వల్ల జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇందులోని పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే పీచు మన పొట్టలో మంచి బ్యాక్టీ రియా వృద్ధికి, ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఈ బాక్టీరియా మనల్ని రకరకాల వ్యాధుల నుంచి కాపాడుతుంది. శరీంానికి అవసరమైన ఐరన్, డ్రాగన్‌లో పుష్కలంగా ఉంటుంది. ఈ పండులో ఎక్కువగా ఉండే మెగ్నీషియం, క్యాల్షియం ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. మెగ్నీషియం టైప్2 మధుమేహం మరియు చర్మ ఆరోగ్యం ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండాలంటే ఈ పండును తరచుగా తినాలి.

# కేకులో జంతువులు







పిల్లలకు జంతువులంటే ఎంతిష్టమో చెప్పలేం. వాటితో ఆడీపాడటంతోపాటు కమ్మని కబుర్లెన్నో చెబుతారు. ఆఖరికి నిద్రపోతున్నారసరే ప్రియనేస్తం పక్కనే ఉండాలంటారు. పుట్టినరోజునాడు జంతువుల రూపాలతోనే కేక్‌లనూ ఇస్తే ఇంకెంత సంతోషపడతారో కదూ.. అందుకేనేమో ఇలా తయారుచేసి వారి ఆనందాన్ని రెట్టింపు చేస్తున్నారు.


















# బలవంతుడు?

ఆధ్యాత్మికం



ఈ లోకంలో ఎవరికీ వారు తామే బలవంతులు అనుకుంటూ ఉంటారు. రావణాసురుడు తానే బలవంతుడినని విర్రవీగాడు. చివరకు శ్రీ రాముని చేతిలో హతమయ్యాడు. అలా చేసే వాలి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. గదా యుద్ధంలో నా అంతటి వీరుడు లేడని సుయోధనుడు మీసం మేలేశాడు. చివరకు భీముని దెబ్బకు కుప్పకులాడు. భారీ కాయులైన కుంభకర్ణుడు, ఘటోత్కజులు ఒక్కశరానికే ప్రాణాలు వదిలారు. బస్తీలు తీసే వారు, గ్రామాలలో వివిధ సందర్భాలలో ‘ఇరుసు ’లు ఎత్తే వాళ్ళు కొకొల్లలు. వారేమి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయరు. అదో ప్రత్యేకతగా భావిస్తారు. బలవంతులు ఎప్పుడూ గర్వం ప్రదర్శించరాదు.ఏనుగు మహా బలమైన జంతువు అని అనుకుంటాం. అది కూడా మొసలి బారినపడి ఆవేదనతో దైవాన్ని ప్రార్థించింది. నేను బలం అనే గర్వం దానికి అప్పుడు తెలిసి వచ్చింది. గజేంద్ర మోక్షంలో శ్రీ హరి దాన్ని కాపాడి రక్షించాడు. ఆ కోవలోకే అడవికి రాజుననే భావంతో మృగరాజు అందరిని హడలగొడుతూ ఉంటే చిన్న ప్రాణి కుందేలు దానికి ఎలా బుద్ధి చెప్పిందో మనకు అవగతమే. కనుక ఎవరూ కూడా బల వంతులు అని మిడిసిపోకూడదు. మనం అనుకుంటాం కండలు పెంచిన వారు బలవంతులు అని అది అపోహ. వారి కన్నా ఎముక పుష్టిగా ఉన్న వాళ్ళే మహా బలవంతులు దృఢకాయుడి కన్నా బక్క పల్చని వాళ్ళు బలవంతులు. ఏదీ ఏమైనా ఆధ్యాత్మిక చింతనలో ప్రతి ఒక్కరూ కొండొకచో దైవ బలం కలిగి ఉండాల్సిందే. దైవ బలం ఉన్న వాళ్ళే అసలు సిసలు బలవంతులు.

.కనుమ ఎల్లారెడ్డి

# వేగన్ ఎగ్

మనలో కొందరు పూర్తి శాఖాహారులం. వారు పశువుల నుండి చేపలు, మాంసం, పాలు లేదా గుడ్లు తినరు. అలాంటి వారి కోసం వేగన్ చికెన్, మటన్ అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ‘వేగన్ ఎగ్’ వచ్చింది. ఈ రకమైన గుడ్లు పప్పులు, పనీర్, మసాలాలతో తయారు చేయబడతాయి మరియు కోడి గుడ్లను పోలి ఉంటాయి. నిజమైన గుడ్లు, మీరు వాటిని కలిపి ఉంచినట్లయితే, మీరు నిజంగా తేడాను చెప్పలేరు.

కాబట్టి మీరు ఈ కృత్రిమ గుడ్డును ఎలా తయారు చేస్తారు? మలై కోవాలో మొక్కజొన్న పిండి మరియు రాక్ సాల్ట్ వేసి బాగా కలపండి మరియు మధ్యలో వేరుశెనగతో చేసిన మిశ్రమాన్ని ఉంచండి. ఈ కృత్రిమ గుడ్డును ఉడకబెట్టడానికి, మీరు రాక్ ఉప్పు నీటిని ఉపయోగించాలి. ఇది సరిగ్గా ఐదు నిమిషాల్లో ఉడికిపోతుంది. సాధారణ కోడిగుడ్ల మాదిరిగానే రుచి, పోషకాలు ఉంటాయని చెబుతున్నారు. బాగుంది కదూ! రుచికరమైన శాఖాహారం తినాలనుకుంటే చికెన్‌కి సంబంధం లేని ఈ గుడ్డును ప్రయత్నించండి!




# ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట !



నిద్రలేమి మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాదు.. మన అందాన్ని పాడు చేస్తుంది. ముఖ్యంగా చర్మంలో సెబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలను కలిగిస్తుంది. అయితే అతను సరిగ్గా నిద్రపోక పోవడం వల్ల కాదు. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల మొటిమలు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. తెలుసుకుందాం.

**మీరు వాటిని మారుస్తున్నారా?..** దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చుకునే విషయంలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. అయితే ఈ అజాగ్రత్తే మొటిమలకు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. మన చర్మం ద్వారా విడుదలయ్యే నూనెలు, చెమట, బ్యాక్టీరియా మరియు చనిపోయిన కణాలు సహజంగా ఉపరితలంపై పేరుకుపోతాయి. ఈ ప్రక్రియ ప్రతిరోజూ జరుగుతుంది. రోజుల తరబడి ఒకే దిండును ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాలలోకి చేరి మూసుకుపోతాయి. ఫలితంగా, వారికి మొటిమలు వస్తాయి. అలా జరగకుండా ఉండాలంటే వారానికోసారి దిండు కవర్లను మార్చడం, వాక్యూమ్ క్లీనర్‌లో దిండ్లను శుభ్రం చేయడం, సిల్క్, బెడ్ షీట్లు ఉపయోగించడం, రెండు కవర్లు ఉపయోగించడం వంటివి చేయాలి.

**మేకప్ తీయకపోయినా..!** నిద్రలో, శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. అందువలన, చర్మంలో కొల్లాజెన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితం అందం. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే నిద్రకు ఉపక్రమించే ముందు ఎలాంటి మేకప్ ఉత్పత్తులు, క్రీములు వాడకపోవడమే మంచిది. కొంతమంది అసహనానికి గురవుతారు లేదా మేకప్ తీయకుండా నిద్రపోతారని నిపుణులు అంటున్నారు. ఫలితంగా, మేకప్ చర్మ రంధ్రాలలో ఉండిపోయి మూసుకుపోతుంది. కాబట్టి వారికి మొటిమలు వస్తాయి. కాబట్టి ఈ సమస్యను నివారించడానికి. మేకప్ పూర్తిగా తొలగించిన తర్వాతే నిద్రపోవాలని నిపుణులు అంటున్నారు. చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగుపడి చర్మం కాంతివంతంగా మారుతుందని అంటున్నారు.



**నియమం ప్రకారం జుట్టుకు నూనె!** కొంతమంది ఉదయం తలస్నానం చేయడానికి రాత్రి పడుకునే ముందు జుట్టుకు నూనె రాస్తారు. కానీ ఈ అలవాటు క్రమంగా మొటిమలకు దారి తీస్తుంది. చర్మం జిడ్డుగా ఉండటం వల్ల ముఖ చర్మంపై సెబమ్ ఉత్పత్తిని పరోక్షంగా పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. అవసరమైన దానికంటే ఎక్కువ నూనెలు ఉత్పత్తి కావడం వల్ల ముఖంపై మొటిమలు వస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటు మానుకోవాలని నిపుణులు చెబుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా... తలస్నానానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె రాసుకుని తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపోతో తలస్నానం చేయడం మంచిది. ఫలితంగా మొటిమల ముప్పు తప్పుతుంది.



**వాతావరణం కూడా ముఖ్యం!** కొంతమందికి, బెడ్‌రూమ్‌లో వాతావరణం వెచ్చగా ఉంటే, మరికొందరు ఏ సమయంలోనైనా ఎయిర్ కండీషనర్‌తో నిద్ర పోతారు. నిజానికి, నిద్రలో పడకగది వాతావరణం కూడా మొటిమలకు కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. గాలిలో అధిక తేమ మరియు గది ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా, చర్మం ఎక్కువ సెబమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా, వాపు పెరుగుతుంది మరియు మొటిమలు ఏర్పడతాయి. వాతావరణం చల్లగా ఉంటే చర్మం పొడిబారుతుంది. ఫలితంగా, చర్మాన్ని తేమగా మార్చడానికి మీరు ఎక్కువ క్రీమ్‌లు మరియు మాయిశ్చరైజర్‌లను అప్లై చేయాలి. దీనివల్ల చర్మం జిడ్డుగా మారడంతోపాటు మొటిమల సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి బెడ్‌రూమ్‌లోని వాతావరణం మరీ వేడిగా లేదా చల్లగా ఉండేలా చూసుకోవాలి. ఎయిర్ కండీషనర్లు, హ్యూమిడిఫైయర్లను ఎంత తక్కువ వాడితే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు రాత్రి పడుకునే ముందు కాఫీ/టీలు తాగకపోవడం షుగర్ ఎక్కువగా ఉండే పదార్థాలు, నిపుణుల సలహా మేరకు కొన్ని రకాల వైట్ క్రీమ్స్ తీసుకోకపోవడం. ఉపయోగించి.. ఈ అలవాట్ల వల్ల మొటిమలకు దూరంగా ఉండవచ్చు.

### వరల్డ్ టెన్నిస్‌లో టైటిల్ విజేతగా

# రష్మిక, వైదేహి జోడీ



**న్యూఢిల్లీ:** భారత యువ టెన్నిస్ ప్లేయర్ల జంట ఇంటర్నేషనల్ టెన్నిస్ సమాఖ్య టైటిల్‌ను సాధించింది. భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, వైదేహీచౌదరి ద్వయం ఈ విజయాన్ని అందుకుని డబ్ల్యూ 35 డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. దీంతో భారత్‌కే చెందిన వైదేహిచౌదరీతో కలిసి రష్మిక కెరీర్‌లో ఆరో అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) టైటిల్ ఖాతాలో వేసుకున్నట్లయింది. ఐటీఎఫ్ వరల్డ్ టెన్నిస్ టూర్లో భాగంగా థాయ్లాండ్ వేదికగా జరిగిన డబ్ల్యూ 35 టోర్నీ మహిళల డబుల్స్ ఫైనల్లో రష్మిక-వైదేహి జంట 6-4, 6-3తో పునిన్ కొవాపిటుక్‌టెడ్ (థాయ్లాండ్)-యుకీ నైటో (జపాన్) ద్వయంపై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి చక్కటి ఆట తీరు కనబర్చిన భారత జోడీ, వరుస సెట్లలో విజృంభించి టైటిల్‌ను చేజిక్కించుకుంది. 1 గంట 18 నిమిషాల పాటు సాగిన ఈ టైటిల్ పోరులో రష్మిక-వైదేహి ద్వయం 2 ఏస్‌లు సంధించి ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. 9 బ్రేక్ పాయింట్లు కాచుకున్న భారత ప్లేయర్లు ఓవరాల్గా 61 పాయింట్లు సాధించి సునాయాసంగా గెలుపొందారు. హైదరాబాద్‌కు చెందిన రష్మికకు ఇది రెండో డబ్ల్యూ 35 డబుల్స్ టైటిల్ కాగా, ఓవరాల్‌గా ఆరోది. 2024లో డబ్ల్యూ 35 ఇండోర్, 2023లో డబ్ల్యూ 15 అహ్మదాబాద్, డబ్ల్యూ 15 థాయ్లాండ్, డబ్ల్యూ 25 థాయ్లాండ్, 2022లో డబ్ల్యూ 15 గురుగ్రామ్ టోర్నమెంట్లలో రష్మిక ద్వయం డబుల్స్ చాంపియన్గా నిలిచింది. ఈ ఆరింట్లో నాలుగుసార్లు వైదేహిచౌదరీతో కలిసే రష్మిక విజయాలు సాధించింది.

# టి20లో పాక్‌కు పరాభవం

### 91 పరుగులకే కుప్ప కూలిన జట్టు

### న్యూజిలాండ్ 9 వికెట్లతో గెలుపు




**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో అత్యంత ఘోర ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఇప్పుడు న్యూజిలాండ్ పర్యటనలో కూడా అదే తీరును కనబరుస్తోంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను పాక్ ఘోర ఓటమితో ప్రారంభించింది. క్రైస్ట్ చర్చ్ వేదికగా ఆదివారం జరిగిన తొలి టీ20లో 9 వికెట్ల తేడాతో పాక్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బ్యాటర్లు తీవ్ర నిరాశపరిచారు. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 18.4 ఓవర్లలో కేవలం 91 పరుగులకే కుప్పకూలింది. కివీస్ ఫాస్ట్ బౌలర్లు నిప్పులు చెరిగారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ నుంచే పాకిస్తాన్ వికెట్ల పతనం మొదలైంది. కివీస్ బౌలర్లలో జాకబ్ డఫీ 4వికెట్లతో పాకిస్తాన్ పతనాన్ని శాసించగా, కైల్ జేమిసన్ 3, ఇష్ సోదీ 2 వికెట్లు పడగొట్టారు. పాకిస్తాన్ బ్యాటర్లలో కుష్దిల్ షా (32) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం 92 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఒక్క వికెట్ కోల్పోయి కేవలం 10.1 ఓవర్లలో ఊదిపడేసింది. కివీస్ ఓపెనర్ టిమ్ సీఫర్ట్ 29 బంతుల్లో 44 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు, ఫిన్ అలెన్ (29),రాబిన్సన్ (18) అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. పాక్ బౌలర్లలో అర్బర్ అహ్మద్ ఒక్క వికెట్ పడగొట్టాడు. ఇక కివీస్‌తో టీ20 సిరీస్‌కు దాదాపుగా కొత్త టీమును పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సెలక్టర్లు ఎంపిక చేశారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజం, సౌద్ షకీల్ వంటి స్టార్ ఆటగాళ్లపై పీసీబీ వేటు వేసింది. వారి స్థానంలో హసన్ నవాజ్, ఇర్ఫాన్ ఖాన్, అబ్దుల్ సమద్ వంటి యువ ఆటగాళ్లకు సెలక్టర్లు అవకాశమిచ్చారు. కానీ వీరివ్వరూ కూడా తమకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చు కోలేకపోయారు.

### మహిళల టి20లో..

# న్యూజిలాండ్ విక్టరీ

### 7 వికెట్ల తేడాతో శ్రీలంక చిత్తు

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో రెండో మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత న్యూజిలాండ్ బౌలింగ్ చేసింది. శ్రీలంక బ్యాటింగ్‌లో 113 పరుగులకే (20 ఓవర్లలో 7 వికెట్లనష్టానికి) న్యూజిలాండ్ పరిమితం చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు బ్రీ ఇల్లింగ్, జెస్ కెర్ తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫ్లోరా డెవాన్‌షైర్, బ్రూక్ హ్యాలీడే చెరో వికెట్ దక్కించుకున్నారు. కెప్టెన్ సూజీ బేట్స్ (4-1-16-0) వికెట్ తీయకపోయినా అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో మనుడి ననయక్కార (35) టాప్ స్కోరర్‌గా నిలువగా, చమారీ ఆటపట్టు (23), కవిశ దిల్హరి (12), నిలాక్షి డిసిల్వ (20), హర్షిత మాధవి (11) రెండంకెల స్కోర్లు చేయగలిగారు. విష్మి గౌతమ్ డకౌట్ కాగా, సుగంధిక కుమార్ 1 పరుగు చేసి ఔటయ్యారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 18.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. సుజీ బేట్స్ (47), బ్రూక్ హ్యాలీడే (46 నాటౌట్) మ్యాచ్ ఇన్నింగ్స్ ఆడి న్యూజిలాండ్‌ను గెలిపించారు. న్యూజిలాండ్ ప్లేయర్లలో జార్జియా ప్లిమ్మర్ 4, ఎమ్మా మెక్‌లియాడ్ 11 పరుగులకు ఔటయ్యారు. హ్యాలీడే. ఇజ్జీ షార్పతో (8 నాటౌట్) కలిసి న్యూజిలాండ్‌ను విజయతీరాలకు చేర్చింది. ఈ గెలుపుతో న్యూజిలాండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-1తో నిలిచింది. కాగా తొలి టీ20లో శ్రీలంక న్యూజిలాండ్‌పై సంచలన విజయం సాధించింది. నిర్ణయాత్మక మూడో టీ20 ఈ నెల 18న డునెడిన్‌లో జరుగనుంది. కాగా, మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ కోసం శ్రీలంక న్యూజిలాండ్‌లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో తొలుత జరిగిన వన్డే సిరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ 20 పరుగుల తేడాతో గెలుపొందింది.













# ఐపిఎల్: వికెట్ల వీరులు

### జాబితాలో ముగ్గురు ఇండియన్స్

### టాప్ 5లో చాహల్, చావ్లా, భువనేశ్వర్

**న్యూఢిల్లీ:** మిలియన్ డాలర్ల టోర్నమెంట్‌గా పేరొందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ ప్రారంభానికి ముహూర్తం దగ్గర పడుతోంది. క్రికెట్ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ ఐపీఎల్‌కి రంగం సిద్ధమైంది. ఈ నెల 22న ప్రారంభమయ్యే ఈ ఎడిషన్ ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. దానికి ముందు, ఈ మిలియన్ డాలర్ల టోర్నమెంట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్ల జాబితాలో ముగ్గురు ఇండియన్స్ కూడా ఉన్నారు. టీమిండియా స్టార్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్ల లిస్టులో టాప్‌లో ఉన్నాడు. 2013లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన చాహల్ ఇప్పటి వరకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడాడు. మధ్య ఓవర్లలో అద్భుతమైన బౌలింగ్ తో తన జట్లకు అనేక విజయాలు అందించిన చాహల్ ఇప్పటివరకు 160 మ్యాచ్‌ల్లో మొత్తం 205 వికెట్లు తీసుకున్నాడు. ఐపీఎల్ లో డబుల్ సెంచరీ వికెట్లు సాధించిన ఒకేఒక్క బౌలర్ చాహల్. చాహల్ ఈ ఎడిషన్లో పంజాబ్ కింగ్స్ తరఫున ఆడనున్నాడు. అలాగే భారత క్రికెటర్ పీయూష్ చావ్లా ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసుకున్న రెండో బౌలర్‌గా ఉన్నాడు. లెగ్ స్పిన్ తో అదరగొట్టే చావ్లా 2008లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చి ఇప్పటివరకు 192 మ్యాచ్‌ల్లో 192 వికెట్లు తీసుకున్నాడు. పియూష్ చావ్లా ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ టోర్నమెంట్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో చావ్లా ప్రత్యేకత చూపాడు. వెస్టిండీస్ స్టార్ ప్లేయర్ డ్వేన్ బ్రావో 2008లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఈ స్టార్ ఆల్ రౌండర్ అద్భుతమైన బౌలింగ్ తో ఐపీఎల్‌లో మొత్తం 161 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు సాధించిన మూడో ప్లేయర్ గా కొనసాగుతున్నాడు. డ్వేన్ బ్రావో ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్ తరఫున ఆడాడు. భారత స్టార్ స్వింగ్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ 2011లో ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు ఐపీఎల్లో మొత్తం 176 మ్యాచ్‌ల్లో ఆడాడు. తనదైన అద్భుతమైన బౌలింగ్ తో 181 వికెట్లతో ఐపీఎల్ లో అత్యధిక వికెట్లు సాధించిన 4వ బౌలర్ గా కొనసాగుతున్నాడు. భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, పూణే వారియర్స్ తరఫున ఆడాడు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో ఆర్సీబీ తరఫున ఆడనున్నాడు. ఇక వెస్టిండీస్ స్టార్ ఆల్ రౌండర్ సునీల్ నరైన్ 2012లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఐపీఎల్‌లో 177 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మిస్టరీ స్పిన్నర్ కోల్కతా నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్నాడు. ఆ జట్టుకు అత్యంత ముఖ్యమైన ఆల్ రౌండర్ గా ఉన్న సునీల్ నరైన్ 180 వికెట్లతో ఐపీఎల్ లో అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్ గా 5వ స్థానంలో ఉన్నాడు. ఇక తదపరి జాబితాలో 6వ స్థానంలో రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌లో 180 వికెట్లు తీసుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, పూణే, రాజస్థాన్ రాయల్స్ టీమ్‌ల తరఫున ఆడాడు. ఏడో స్థానంలో భారత్ స్పిన్నర్ అమిత్ మిశ్రా ఐపీఎల్‌లో 174 వికెట్లు తీసుకోగా, యార్కర్ల కింగ్, శ్రీలంక లెజెండరీ ఫాస్ట్ బౌలర్ లసిత్ మలింగా ఐపీఎల్‌లో 170 వికెట్లు, ఆధునిక క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకరిగా కొనసాగుతున్న భారత్ స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్నాడు. ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో 165 వికెట్లు తీసుకుని టాప్ 10లో 9వ స్థానంలో ఉన్నాడు. 10వ స్థానంలో భారత్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తన ఐపీఎల్ కెరీర్‌లో ఇంతవరకూ 160 వికెట్లు తీసుకున్నాడు.

# ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా సవిత, హార్మన్

### భారత్ హాకీ మహిళ, పురుషుల జట్లకు అవార్డులు

**న్యూఢిల్లీ:** భారత్ హాకీ మహిళ, పురుషుల జట్లకు సంబంధించి ఇరువురికి ప్రతిష్టాత్మక అవార్డు ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ దక్కింది. అంతర్జాతీయ స్థాయిలో నిలకడైన ప్రదర్శనతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, అలాగే మహిళల జట్టు గోల్‌కీపర్ సవితా పూనియాకు ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు దక్కాయి. హాకీ దిగ్గజం బల్బీర్ సింగ్ పేరిట ప్రతీ ఏడాది ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ప్లేయర్లకు హాకీ ఇండియా (హెచ్ఐ) ఈ పురస్కారాలు అందజేస్తోంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ సారథ్యంలో భారత జట్టు వరుసగా రెండోసారి విశ్వ క్రీడల్లో కాంస్య పతకం సాధించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన జట్టులోనూ హర్మన్ ప్రీత్ సభ్యుడు. ఇక టోక్యో ఒలింపిక్స్‌లో భారత మహిళ హాకీ జట్టు నాలుగో స్థానంలో నిలవడంలో గోల్‌కీపర్ సవిత ప్రధాన పాత్ర పోషించింది. 2024 సంవత్సరానికి గానూ సవిత హాకీ ఇండియా బల్జీత్ సింగ్ గోల్‌కీపర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కూడా దక్కించుకుంది. కాగా ఈ పురస్కారాలకు ఎంపికవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సవిత పునియా వెల్లడించింది. జట్టు సభ్యుల సహకారం లేనిదే ఇది సాధ్యం కాదని తెలిపింది. ఈ అవార్డులు ఆటపై ఏకాగ్రతను మరింత పెంచుతాయని పేర్కొంది. అలాగే ఈ అవార్డు తనకు ప్రేరణ వంటిదని హర్మన్‌ప్రీత్ సింగ్ అన్నాడు. యువ ఆటగాళ్లు మరింత మెరుగైన ప్రదర్శన చేసేలా ఇవి తోడ్పాటునిస్తాయని చెప్పాడు. కాగా భారత పురుషుల హాకీ జట్టు 1975లో ప్రపంచ కప్ నెగ్గి 50 సంవత్సరాలు పూరైన సందర్భంగా హాకీ ఇండియా ప్రతిప్రష్టాత్మకంగా వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే ప్లేయర్లకు పురస్కారాలు అందజేసింది.

## వాణిజ్యం

# గోల్డ్ వర్సెస్ స్టాక్ మార్కెట్..

**ముంబై, మార్చి 16:** స్టాక్ మార్కెట్ ఈ ఒక్క నెల లోనే పాతాళానికి పడిపోయి, మళ్ళీ ఇప్పుడు కాస్త కోలుకుంటుంది. అయితే స్టాక్ మార్కెట్ పడిపోవడానికి చాలా కారణాలు తోడయ్యాయి.




అందులో ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడి ప్రతీకార సుంకాల భయాలు షేర్ మార్కెట్‌ని పట్టి పీడించాయి. కానీ రాబోయే మూడేళ్లలో స్టాక్‌మార్కెట్ బంగారం కంటే మెరుగ్గా ఉండనుంది. ఈ వాదన ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ కొత్త రిపోర్ట్ సూచించింది. ఆర్థిక అనిశ్చితి కాలంలో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తున్నారని కూడా ఈ నివేదికలో పేర్కొంది. కానీ, ఆర్థిక వృద్ధిలో స్టాక్‌మార్కెట్ వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో స్టాక్‌మార్కెట్లో పెట్టుబడిపెట్టడం మరింత ప్రయోజనకరంగా ఉండొచ్చు. ఈ రిపోర్ట్ సెన్సెక్స్ టు గోల్డ్ రేషియోని కూడా ప్రస్తావించింది. దీని అర్థం రాబోయే సంవత్సరాల్లో స్టాక్‌లు బంగారాన్ని అధిగమిస్తాయని. నివేదిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు షేర్లకు అనుకూలంగా ఉన్నాయి. ఆర్థిక వృద్ధి అవకాశాల కారణంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం మరింత లాభదాయకంగా ఉండవచ్చని నివేదిక సూచిస్తుంది. పెట్టుబడిదారులకు ఇదొక ముఖ్యమైన అంశం. కారణం ఏమిటంటే మార్కెట్ ట్రెండ్‌లకు అనుగుణంగా పోర్ట్‌ఫోలియోను క్రియేట్ చేసుకోవాలనుకుంటారు.

గత 25 ఏళ్లలో బంగారం వార్షిక రాబడిని 12.55శాతం ఇచ్చిందని నివేదిక చెబుతోంది. అదేసమయంలో బిఎస్ఇ సెన్సెక్స్ 10.73శాతం లాభపడింది. అయినప్పటికీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు షేర్లకు అనుకూలంగా ఉన్నాయి. గత 10 సంవత్సరాలలో, బంగారం కేవలం 36శాతం కేసులలో మాత్రమే స్టాక్‌లను అధిగమించిందని నివేదిక చూపిస్తుంది. స్వల్పకాలిక హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ స్టాక్ మార్కెట్ దీర్ఘకాలికంగా మెరుగైన రాబడిని ఇచ్చిందని కూడా చూపిస్తుంది. ఎంసిఎక్స్‌లో ఏప్రిల్ గోల్డ్‌ఫ్యూచర్స్ కాంట్రాక్స్ 10 గ్రాములకు రూ.86,875 వద్ద కొత్త రికార్డు గరిష్టస్థాయిని తాకాయి. అంటే 0.21 శాతం, రూ.189 పెరుగుదలను చూపుతుంది. ఒక్కమార్చిలోనే బంగారం ధరలు 10 గ్రాములకు రూ.2,600 పెరిగాయి. సురక్షిత స్వర్గధామడిమాండ్ కారణంగా ప్రపంచ మార్కెట్లలో బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా వాణిజ్య సుంకాలు, ఇతర దేశాల ప్రతీకార చర్యల కారణంగా ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగిస్తుందనే భయాలు విలువైన లోహాలకు, ముఖ్యంగా బంగారానికి డిమాండ్‌ను పెంచాయి. బంగారం, స్టాక్‌మార్కెట్ ఎల్లప్పుడూ రెండు ప్రముఖ పెట్టుబడి అప్షన్స్. ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం స్థిరత్వానికి ప్రసిద్ధి చెందింది. అదే సమయంలో ఆర్థిక సంస్కరణల కాలంలో స్టాక్ మార్కెట్ చారిత్రాత్మకంగా మెరుగైన రాబడిని ఇచ్చింది. ఆర్థికవృద్ధి నుండి ప్రయోజనం పొందేందుకు స్టాక్ మార్కెట్ మంచి స్థితిలో ఉందని ఎడెల్వీస్ నివేదిక నొక్కి చెబుతోంది.

# కార్ల బుకింగ్‌కూ తత్కాల్ స్కీమ్

**న్యూఢిల్లీ, మార్చి 16:** మారుతి సుజుకీ 800 వెర్షన్ కారుకు గతంలో ప్రత్యేకంగా తత్కాల్ వేరియంట్ లాంచ్ చేశారు. 1989-1990లలో మారుతి సుజుకి 800 అధిక డిమాండ్ నేపథ్యంలో ఆ కంపెనీ ఈ ప్రత్యేకమైన వెర్షన్ రిలీజ్ చేసింది. దీర్ఘకాల కస్టమర్ నిరీక్షణ కాలాన్ని తగ్గించడానికి దీనిని భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. మారుతి సుజుకి 800 కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లు కొన్నిసార్లు చాలా నెలలు లేదా సంవత్సరాల వరకు వేచి ఉండాల్సి వచ్చేది. ఆ అవసరం లేకుండా ఫాస్ట్‌ట్రాక్ లేదా ఇన్‌స్టంట్ డెలివరీ ఎంపికగా తత్కాల్ వేరియంట్ ప్రవేశపెట్టారు. మారుతీ సుజుకీ 800 టీకే వేరియంట్ పేరుతో రిలీజ్ చేసిన ఈ కారు పొందాలంటే కస్టమర్లు రూ. 50,000 అధిక ధర చెల్లించాల్సి వచ్చేది. అయితే మారుతీ సుజుకీ టీకే వేరియంట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేది కాదు. ఉత్పత్తి సామర్థం ఆధారంగా కాలానుగుణంగా ప్రవేశపెట్టేరు. మారుతీ సుజుకీ 800 తత్కాల్ వేరియంట్ ప్రామాణిక మారుతి 800కి సమానంగా ఉంటుంది. తత్కాల్ పథకాన్ని మొదట స్టాండర్డ్ (ఎస్‌టీడీ) మోడల్ కోసం అందించారు. తరువాత డీలక్స్ (డీఎక్స్) వేరియంట్‌కు విస్తరించారు.



మారుతీ సుజుకీ టీకే వేరియంట్‌లో ఏసీ ఆప్షన్ కూడా ఉండేది. అయితే డీఎక్స్, ఎస్టీడీ వేరియంట్‌లు ఫ్యాబ్రిక్ సీట్లు, డోర్ ట్రిమ్‌లు, స్ప్లిట్ రియర్ సీట్లు, లామినేటెడ్ విండ్‌షీల్డ్‌తో వచ్చాయి. తత్కాల్ వాహనాలను ప్రత్యేకంగా గుర్తించేలా బూట్ క్యాప్‌పై టీకే స్టిక్కర్ ఉండేది. మారుతీ సుజుకీ 800 కారు 796 సీసీ ఎఫ్8బీ ఇంజిన్‌తో వచ్చేది. అందువల్ల ఈ కారు 5,500 ఆర్‌పీఎం వద్ద 39.5 బీహెచ్‌పీ, 5000 ఆర్‌పీఎం వద్ద 59 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు 4స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆధారంగా పని చేసేది. మారుతి సుజుకి 800 భారతదేశంలో మొట్టమొదటి సరసమైన ధరలో లాంచ్ చేసిన కారుగా ఉండేది. ఈ కారు బాగా ప్రజాదరణ పొందడంతో డిమాండ్ సరఫరాను మించిపోయింది. అందువల్ల కారు కొనుగోలు చేయాలనుకునే వారు ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చింది. మారుతి 800 బుకింగ్‌లకు చాలా కాలంగా వెయిటింగ్ లిస్ట్‌లు ఉండటం వల్ల ప్రజలు తమ బుకింగ్ స్లాట్‌లను అధికధరకు అమ్మేసుకునేవారు. ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తత్కాల్ వేరియంట్ లాంచ్‌చేశారు. కాలక్రమేణ తత్కాల్ వేరియంట్ మారుతీ సుజుకీనిలిపివేసింది. అయితే ఇప్పటికీ కార్ల బుకింగ్‌ల కోసం ఓ ప్రత్యేక తత్కాల్ వేరియంట్‌ను లాంచ్ చేసిన మోడల్‌గా మారుతీ సుజుకీ 800 నిలుస్తుంది.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో మెలకువలు


**ముంబై, మార్చి 16:** ఇ-కామర్స్ దిగ్గజాలు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇతర ఆన్‌లైన్ వెబ్ సైట్లు వినియోగదారుల కోసం రకరకాల ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తుంటాయి. ఇప్పుడు పండగ సీజన్ ఉంది. రాబోయే ఉగాది సందర్భంగా ఎన్నో ఆఫర్లను అందిస్తుంటాయి. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే మోసపోయే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని టిప్స్ పాటిస్తే ఎంతో మంచిది. మీరు ఏవైనా వస్తువులు కొనాలనుకుంటే సేల్ కన్నా ముందే వాటిని సెలెక్ట్ చేసి పెట్టుకోవాలి. సేల్ కన్నా ముందు వాటి ధరలు ఎంత ఉన్నాయో, సేల్ సమయంలో ఎంత ఉన్నాయో ట్రాక్ చేయడం మంచిది. కొన్ని వస్తువుల ధరలు సేల్ సమయంలో కూడా తగ్గవు. అలాంటప్పుడు మీరు సేల్ వరకు ఎదురు చూడటం వృథానే. మీరు నేరుగాసేల్ సమయంలోనే మీకు కావాల్సిన ప్రొడక్ట్ సెర్చ్ చేస్తే అప్పుడు ధర తగ్గిందా లేదా అన్న విషయం తెలియదు. అందుకే ముందు నుంచే ట్రాక్ చేయడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. ఇ-కామర్స్ సైట్‌లో కనిపించే డిస్కౌంట్లను పూర్తిగా నమ్మకూడదు. 50 శాతం, 60 శాతం, ఒక్కోసారి 90 శాతం డిస్కౌంట్ అని యాడ్స్ కనిపిస్తాయి. స్క్రీన్‌లపై కనిపిస్తున్న డిస్కౌంట్స్ చూసి మోసపో కూడదు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో వస్తువుల ధరలను ట్రాక్ చేసేందుకు వెబ్‌సైట్స్, యాప్స్ ఉంటాయి. వాటిని ఉపయోగించుకోవచ్చు. మీరు కొనాలనుకునే వస్తువులను విష్ లిస్ట్‌లో పెట్టుకోవాలి. ఆ ప్రొడక్ట్స్‌కి సంబంధించి ఆఫర్స్ ఉంటే మీకు నోటిఫికేషన్స్ వస్తాయి. మీరు కొనే వస్తువులకు బ్యాంక్ ఆఫర్స్ ఉన్నాయో లేదో చెక్ చేయాలి. అలాగే అమెజాన్, ఫ్లిప్‌కార్టు సేల్స్ సమయంలో క్రెడిట్ కార్డులపైలపై 10 శాతం వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తాయి. బ్రాండ్స్ వేర్వేరు అయినా ఫీచర్స్ ఒకేలా ఉంటాయి. ఆన్‌లైన్ షాపింగ్




ఓ వ్యసనం లాంటిదన్న విషయం గుర్తుంచుకోవాలి. ఒక్కసారి ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటు పడితే చాలు ప్రతి సారి ఏదో ఒకటి కొనేందుకు ప్లాన్ చేస్తుంటారు. ఈ వ్యసనంలో పడి అవసరం లేని వస్తువులు కూడా కొనుగోలు చేయకూడదు. అవసరం లేని వస్తువులు కొంటూపోతే జేబు ఖాళీ అవుతుంటుంది.

# పెరిగిన మొబైల్ సబ్‌స్క్రైబర్లు..

**ముంబై, మార్చి 16:** గత కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన మొబైల్ సబ్‌స్క్రైబర్లు స్వల్పంగా పెరిగారు. డిసెంబర్ నెల చివరినాటికి స్వల్పంగా పెరిగి 118.99 కోట్లకు చేరుకున్నట్లు టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. టెలికం దిగ్గజం జియోకు ఈసారి భారీఊరట లభించింది. గత సంవత్సరం నవంబర్ నెల చివరినాటికి 118.77 కోట్లుగా ఉండగా, వీరిలో పట్టణ ప్రాంతాల్లో ఉన్న మొబైల్ సబ్‌స్క్రైబర్లు 65.98 కోట్లు ఉన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 52.72 కోట్లు ఉన్నారు. అలాగే వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు 114.86 కోట్ల నుంచి 115.06 కోట్లకు పెరిగినట్లు ట్రాయ్ వెల్లడించింది. గత సంవత్సరం చివరి నెలలో జియో నెట్‌వర్క్‌లోకి 39.06 లక్షల మంది చేరగా, ఎయిర్‌టెల్‌లోకి 10.33 లక్షల మంది జతయ్యారు. కానీ వొడాఫోన్ ఐడియా 17.15 లక్షల మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. అలాగే ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ 3.16 లక్షల మంది, ఎంటీఎన్ఎల్ 8.9 లక్షల మందిని కోల్పోయాయి. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ 47.65 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లతో అగ్రస్థానంలో ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 28.93 కోట్ల మంది, వొడాఫోన్ ఐడియా 12.63 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



# బ్యాంకింగ్‌కు జెనరేటివ్ ఎఐ బూస్ట్!

**ముంబై, మార్చి 16:** ఆర్థిక సేవల రంగంలో, ముఖ్యంగా బ్యాంకింగ్‌లో ఉత్పాదకతను జెనరేటివ్ ఎఐ గణనీయంగా పెంచనుంది. ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేయనుందని, కస్టమర్‌తో అనుసంధానత, కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచనున్నట్లు 'ఈవై' ఇండియా నివేదిక తెలిపింది. 2030 నాటికి ఫైనాన్షియల్, సర్వీసెస్ రంగంలో ఉత్పాదకతను 34-38 శాతం మేర, బ్యాంకింగ్‌లో ఉత్పాదకతను 46 శాతం మేర జెనరేటివ్ ఎఐ అధికం చేస్తుందని అంచనా వేసింది. ఈ మేరకు ఒక నివేదికనువిడుదల చేసింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, రిటైల్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, టెక్నాలజీ, ఆటోమోటివ్, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ తదితర రంగాల్లోని 125కుపైగా ఉన్నత స్థాయి ఉద్యోగుల అభిప్రాయాలను ఈవై తన సర్వే కోసం సేకరించింది. 'జెనరేటివ్ ఎఐపై పెట్టుబడులు పెరుగుతున్నాయి. 42 శాతం కంపెనీలు ఎఐ కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయిస్తున్నాయి. వాయిస్ బాట్స్, ఇ-మెయిల్ ఆటోమేషన్, బిజినెస్ ఇంటెలిజెన్స్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్‌లో జెనరేటివ్ ఎఐని వేగంగా అమలు చేస్తున్నాయి' అని ఈవై నివేదిక వివరించింది. కంపెనీలు కస్టమర్ సేవల్లో జెనరేటివ్ ఎఐని అత్యధికంగా వినియోగిస్తున్నాయి. 68 శాతం సంస్థలు కస్టమర్ సేవల్లో జెనరేటివ్ ఎఐకి ప్రాధాన్యం ఇస్తున్నాయి. కార్యకలాపాల్లో 47శాతం, అండర్‌రైటింగ్ కార్యకలాపాల్లో 32శాతం, అమ్మకాల్లో 26శాతం, ఐటిలో 21శాతం చొప్పున జెనరేటివ్ ఎఐ వినియోగానికి సంస్థలు ఇప్పటికే ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ కృత్రిమ మేధ అమలుతో కస్టమర్ల సంతృప్తి స్థాయిలు మెరుగుపడినట్లు 63శాతం కంపెనీలు తెలిపాయి. వ్యయాలను తగ్గించుకున్నామని 58శాతం కంపెనీలు వెల్లడించాయి. కోర్ బ్యాంకింగ్ వ్యవస్థలు, సిఆర్ఎం, రుణాల మంజూరు, కార్డ్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లు ఇతర విభాగాల్లో జెనరేటివ్ ఎఐని సంస్థలు అమలు చేస్తున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.